శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— సుప్రీంకోర్టువారు ఎంట్రెన్సు ఎగ్జామినేషను ప్రకారం చేసినదానిని అన్నప్పుడు లిస్టులు రెడీగానే ఉన్నాయికదా.

re :- Corruption in Social Welfare Department, Krishna District.

శ్రీ కె. రామనాథం :— నిన్న కృష్ణాజిల్లా సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు ఆఫీసర్సు వారు జరిపిన కుంభకోణం గురించి అడిగాము, కొన్ని లక్షల రూపాయలు వారు హోటలులో కూర్చుని పంచుకుంటూవుంటే కలెక్టరుగారువెళ్ళి పట్టుకోవడం జిల్లా సోషల్ వెల్ఫేరు ఆఫీసరుతో సహా సస్పెన్షన్‌లో పెట్టడం జరిగిందని వచ్చింది. నిన్న సోషల్ వెల్ఫేరు మినిష్టరుగారు లేకపోయారు. ఇప్పుడుకూడా వారు కనిపించడంలేదు. ముఖ్యమంత్రిగారు....

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఇప్పుడు సమాచారంలేదు. By tomorrow or day after, I will get it.

re :- Strike in Bharat Heavy Electricals

శ్రీ ఎ. మాధవరావు :— 5 రోజులనుంచి బి. హెచ్. ఇ. ఎల్. లో ఎంప్లాయీస్ స్ట్రయిక్ చేస్తున్నారు. లేబరు మంత్రిగారు ఇంటర్వీన్ అయి ఏమైనా చేయకపోతే యిబ్బంది అవుతుంది.

శ్రీ జి. సంజీవరెడ్డి :— నా దగ్గర వివరాలులేవు, వివరాలు కలెక్టుచేసి రేపు చెబుతాను.

re : Junior Colleges

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :— జూనియరు కాలేజీల విషయంలో నేను ఒక కాల్ ఎటెన్షన్ మోషనిచ్చాను. పిల్లలకు యింతవరకూ బుక్సులేవు. మాష్టర్సులేరు, లేబరేటరీలేదు —ఏమీలేవు. ఆలియాలో జూనియరుకాలేజి పెట్టారు. అందులో స్కూలు కూడా నడుస్తోంది. పిల్లలకు రెండు గంటలనుంచి నాలుగు గంటలవరకూ కాలేజీ నడిపితే రెండు గంటలలో ఏమి చదువుతారు? సైన్సు టీచర్సుకూడాలేరు, యిబ్బందిగా వున్నది.

మిస్టర్ ఛైర్మెన్ :— అది ఆడ్మిట్ అయిందని ఆఫీసువారు చెబుతున్నారు. ఏమైనదో కనుక్కొని చెబుతాను.

re :- Floods in yellareddy,

శ్రీమతి జె. ఈశ్వరీబాయి: — ఎల్లారెడ్డిలో ఫ్లడ్స్ విషయంచెప్పాను. అదికూడా రాలేదు.

श्री बदरी विशाल पित्ती :- १६ तारीख को फलड हेवक इन हैर बाद पर यहाँ डिसकशन होने वाला है। मैं आप के द्वारा मुख्य मंत्री से अर्ज़ करना चाहता हूँ कि यहाँ इस सिलसिले में जो केन्द्र से टीम आई थी उस ने सिफारिशे किस प्रकार से की और क्या काम किया उनकी तफसील यहाँ रखे तो बहेस करने में सहलत होगी।

Sri K. Brahmananda Reddy :— We will try to give, Sir, before that date.

re :- Strike by the workers of Electricity Board.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు:— విజయవాడలో ఎలక్ట్రికల్ సూపరింటెండింగ్ ఇంజనీరు ఆఫీసుముందర ఎలక్ట్రికల్ వర్కర్సు 5 రోజులనుంచి నిరాహారదీక్ష పూనారు. దానిని గురించి లేబరు మంత్రిగారు ఏమిచర్య తీసుకున్నారు?

శ్రీ జి. సంజీవరెడ్డి :— వారివి రెండు మూడు సమస్యలున్నాయి. వేజ్‌బోర్డు రికమెండేషన్సుగురించి ఒకటి జరుగుతోంది. బోర్డువారు వర్కర్సుతో నెగోషియేట్ చేస్తున్నారు. డిపార్టుమెంటుకు సలహా ఇవ్వడానికి ప్రయత్నంచేస్తున్నాము.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు :— అది కాదు. అక్కడ రిట్రెంచిమెంటు చేస్తున్నారు. దానినిగురించి నిరాహారదీక్ష చేస్తున్నారు.

శ్రీ జి. సంజీవరెడ్డి : — నేను తెలుసుకుని చెబుతాను.

re :— Non-payment of salaries to teachers in Municipalities.

శ్రీ పిహెచ్. రాజేశ్వరరావు :— మునిసిపల్ టీచర్సు జీతాలగురించి మనవిచేస్తే ఎడ్యుకేషను మంత్రిగారు- నిన్న చెబుతామన్నారు. విద్యామంత్రిగారు యీవేళ కూడా రాలేదు. సామర్లకోట నుంచి టెలిగ్రాం వచ్చింది. దయచేసి యీ సమస్యగురించి సమాలోచన చేసి త్వరగా తీర్పు యిచ్చే ప్రయత్నం చేయాలి.

శ్రీ టి. వి. రాఘవులు (గోపాలపురం) :— సామర్లకోట మునిసిపాలిటీలో ఎలిమెంటరీ స్కూల్సులో పనిచేసే ఉపాధ్యాయులకు నాలుగు మాసాలుగా జీతాలులేక ఒకరి తరువాత ఒకరు నిరాహారదీక్ష చేస్తున్నట్లు ఆంధ్రపత్రికలో నేను చదివాను. ముఖ్యమంత్రిగారు ఇక్కడవున్నారు కాబట్టి ఆ టీచర్సు హాండ్ టు మౌత్ ఎగ్జిస్టెన్స్‌లో వున్నవారు కాబట్టి యాజ్ ఎ మాటర్ ఆఫ్ రైట్ కాకపోయినా వారికేదైనా సహాయం చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— మునిసిపాలిటీలలో ఉండే టీచర్లకు జీతం ఇవ్వవలసిన బాధ్యత మునిసిపాలిటీది. ఏదైనా మునిసిపాలిటీకి ప్రభుత్వం ఇవ్వవలసిన డబ్బు ఏదైనా ఉంటే దానినిగురించు మాట్లాడుదాం.

ఒక గౌరవ సభ్యుడు :— పెద్దాపురం మునిసిపాలిటీలో మూడు నెలలనుంచి సామర్లకోట మునిసిపాలిటీలో మూడు నెలలనుంచి టీచర్లకు జీతాలులేవు. అక్కడ ఒక లక్ష 59 వేలు ఎడ్యుకేషను గ్రాంటు బకాయి ప్రభుత్వంయివ్వాలి. మునిసిపాలిటీదే బాధ్యత

అని చెప్పడం సభను తప్పుత్రోవను పట్టించేదిగా ఉంది. ప్రభుత్వం బకాయి చెల్లించక పోవడంవల్లనే మునిసిపాలిటీ జీతాలు ఇవ్వలేకపోవడం, టీచర్లు నిరాహారదీక్ష పూనడం జరుగుతోంది. మునిసిపాలిటీలకు ఇవ్వవలసిన ఫండ్సు వెంటనే రిలీజ్ చేస్తారా?

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— బకాయిగురించి ముఖ్యమంత్రిగారు చెప్ప వచ్చును కదా.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— బకాయి ఉందో లేవో తేలవద్దా. ఆయన అక్కడ ఛేర్మెను. ఆయన బకాయి అంటే బకాయేనా? అదేదో చూచి బకాయివుంటే తప్పకుండా--

శ్రీమతి డి. ఇందిర (తెనాలి) :— ముఖ్యమంత్రిగారు బకాయిలు తేలితే ఇస్తాం అంటున్నారు. తెనాలి మునిసిపాలిటీకి ఎడ్యుకేషనల్ గ్రాంట్సు బకాయి ఉన్నాయని ఒప్పుకున్నారు- ఆరు నెలలుగా ఇస్తాం ఇస్తాం అంటున్నారు తప్ప....

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఎవరు ఒప్పుకున్నారు? ఎప్పుడు ఒప్పుకున్నారు?

శ్రీమతి డి. ఇందిర :— ఆడిట్ రిపోర్టు పంపారు కదా.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఈ విషయాలన్నీ ఎడ్యుకేషను మంత్రిగారు వచ్చిన తరువాత కనుక్కొని మేము ఒప్పుకున్నది ఏదైనా అంటే తప్పకుండా చేస్తాము.

శ్రీ ఎమ్. వెంకటనారాయణ :— ఏలూరు మునిసిపాలిటీకి కూడా బకాయి వుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఈ సబ్జెక్టుమీద మునిసిపల్ ఏరియాలనుంచి ఎన్నికై వచ్చినవారు ప్రశ్నలు వేయకూడదు.

శ్రీ వై. వెంకట్రావు :— నేను మునిసిపల్ ఏరియానుంచి రాలేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— నీవు సర్వాంతర్యామివి.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re:- Delay in Starting work of the Steel Plant at Visakhapatnam.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, విశాఖపట్నం స్టీల్ ప్లాంటు గురించి మొన్న ముఖ్యమంత్రి గారిని అడిగితే ఒక ప్రకటన చేసారు. భగత్‌గారు కూడా ప్రకటన చేస్తారు అన్నారు. దగ్గరకు వచ్చి ఆలస్యం జరుగుతున్నట్లు ఉంది. ఇంతవరకు ఎందుకు ప్రకటన రాలేదు? ప్రభుత్వానికి ఏమైనా ఇన్‌ఫర్మేషను వచ్చిందా? కేంద్ర ప్రభుత్వంతో ఏమి మాట్లాడారు? వారు ప్రకటన ఇచ్చారా? ఏ లొకాలిటీ, విస్తీర్ణం, ప్రొడక్షను వివరాలు చెబుతారా?

Sri K. Brahamananda Reddy:— The Prime Minister announced the establishment of a Steel Plant at Visakhapatnam on the 17th April 1970. Since then the Government have taken several steps to hasten the implementation of the decision. Soon after the announcement the Prime Minister was addressed offering assistance of our officers to hasten the phase of the implementation of the decision. Several steps to formulate schemes for providing various

infra-structural facilities for the project has been taken in May. The Prime Minister was requested to depute the Site Selection Committee to discuss all the connected issues. Sri K. C. Pant visited Visakhapatnam on 2nd June 1970 for discussions. Soon after his visit, the first meeting of the site Selection Committe was held on the 17th July 1970 and the Committee requested the Government to furnish information on several technical details about land etc. to enable them to come to a conclusion about the selection of the site for the plant. The data was collected and furnished to the Committee. The Committee again met at New Delhi on the 28th August 1970 and considered the data and requested for some more technical data regarding soil test. These tests were completed and further particulars were furnished by 25th October 1970. Based on these details the Site Selection Committee met again on the 11th November and finalised the site selection. In the meanwhile the Government have presented a scheme for providing water facilities for Visakhapatnam mainly for the project at a cost of Rs. 30 crores for that first phase and requested them to implement the scheme. Simultaneous provision for other facilities like roads, residential accommodation etc. have already been initiated. Necessary staff has also been sanctioned for acquisition of land required for the project. Since the announcement of the Project by the Prime Minister, this Government have been taking expeditious action for the establishment of the Steel Plant at Visakhapatnam and there has been no delay at any stage. Now, Sir, the Government of India have recently approved site at Balacheruvu area as selected by the Site Selection Committee and we got a formal letter. I am happy to state that the Prime Minister has kindly agreed to inaugurate the work on the Steel Plant shortly.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— తారీఖు తెలిసినదా?

Sri K. Brahmananda Reddy :— That will be decided. Not yet decided:

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— భగత్‌గారి స్టేటుమెంటు ఎందుకు రాలేదు?

Sri K. Brahmananda Reddy :— As soon as the date is known, certainly I will intimate to the House and not only that, I would make special arrangement for all Members of the Legislature to go to Visakhapatnam for the ceremony.

We have received a formal letter, Sir, as I told you. I have also telegraphed to Mr. Bhagath that we are eagerly expecting his announcement on the floor of the Parliament and all that.

శ్రీ పి. సుబ్బయ్య :— చాలా సంతోషం. ఎంత అమౌంట్ ఈ ఫైనాన్షియల్ యియర్‌లో అలాట్ చేశారు? కార్యక్రమం అమలు జరపాలంటే అమౌంటు యియర్ మార్కు చేయాలి కదా. అది ఎంత?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఇది చిన్నచెరువు అనుకున్నారా ఏమిటి? Sir, Rs. 110 crores are provided in the National budget for the three new Steel plants during the IV Five-year plan period.

శ్రీ పి. సుబ్బయ్య :— వారు కార్యక్రమం చదివారు. చాలా బాగుంది. సంతోష దాయకంగా ఉంది. దానిని అమలు పరచాలంటే 71-72 కి ఎంత కేటాయించారు?

Sri K. Brahmananda Reddy : - I want notice, Sir.

re :- Non-inclusion of Srikakulam district in the list of Industrially backward districts.

శ్రీ యస్. జగన్నాధం :— అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాను యిండస్ట్రియల్లీ బాక్ వార్డ్ లిస్టులో చేర్చలేదు. ఆంధ్రరాష్ట్రంలో తెలంగాణాలో 6 జిల్లాలను ఆంధ్రలో అనంతపూర్, చిత్తూరు జిల్లాలను యిండస్ట్రియల్లీ బ్యాక్‌వార్డ్ లిస్టులో చేర్చినట్లు పేపరులో చూసినాము. శ్రీకాకుళం జిల్లాను ఎందుకు చేర్చలేదు? నాకు అర్థం కావడంలేదు. మొట్టమొదట ఉమ్మడి మదరాసు రాష్ట్రంలో ఉన్నప్పటినుంచి శ్రీకాకుళంజిల్లా ఎవరు వచ్చినా చాలా బ్యాక్‌వార్డ్ డిస్ట్రిక్టు అని చెప్పడం జరుగుతున్నది. బ్యాక్‌వార్డ్ లిస్టులో చేర్చకుండా ఎందుకు ఎలిమినేటు చేశారో కారణం తెలియలేదు. నేను విన్నది ఏమిటంటే రెయిన్‌ఫాల్ చాలా బాగా ఉంది శ్రీకాకుళం జిల్లాలో అనే కారణంచేత అది బ్యాక్‌వార్డ్ జిల్లాల లిస్టులో చేర్చకూడదని సమాధానం యిచ్చినట్లు తెలిసినది. కాని రెయిన్‌ఫాల్‌కు యిండస్ట్రియల్ బ్యాక్‌వార్డ్‌నెస్‌కూ ఏమి సంబంధంలేదు. ఏమి సంబాధమో అర్థం కావడంలేదు. శ్రీకాకుళంజిల్లా నుంచి ప్రతి సంవత్సరం వేలకొలది లక్షలకొలదీ జనం మైగ్రేటు అవుతున్నారు. ఉత్తరాదిన ఏ రైల్వేస్టేషను దగ్గర చూసినా రిక్షా లాగేవారు కూలివారు శ్రీకాకుళం జిల్లావారే కనిపిస్తారు. ఇప్పటికీ మైగ్రేటు అవుతున్నారు. బర్మా రెఫ్యూజీలు ఆ ప్రాంతంలో ఎక్కువ మంది ఉన్నారు. ఒరిస్సా బార్డరు ఏరియా అడవి ప్రాంతంవారు కూడా ఉన్నారు. ఫిషెర్మెన్ కూడా ఉన్నారు. ఏ కారణంచేతనో ఆ జిల్లాను పెడదారిని పెట్టినారు. అందుచేత దీనికి తగిన శ్రద్ధ తీసుకుని ఇండస్ట్రియల్లీ బ్యాక్‌వార్డ్ జిల్లాల లిస్టులో చేర్చాలని కోరుతున్నాను. అక్కడ నాచ్యురల్ రిసోర్సెస్ చాలా ఉన్నాయి. వాటిని ఉపయోగించడానికి అవకాశం లేకుండా ఉంది. స్వతంత్రం వచ్చిన తరువాత శ్రీకాకుళం జిల్లాలో చెప్పుకోతగిన ఫ్యాక్టరీలు 3 సుగరు ఫ్యాక్టరీలు మాత్రమే ఉన్నాయి. ఒకటి కోఆపరేటివ్ బేసిస్‌మీద ఉంది. రెండు ప్రయివేటు సెక్టారులో ఉన్నాయి. చెప్పతగినది ఫెర్రో మాంగనీసు మాత్రమేఉంది. అంతకు తప్పించి చెప్పతగినవి ఏమీ లేవు. జూట్ మిల్లు పెడతాం అంటున్నారు. ఎప్పుడు పెడతారో తెలియదు. సెంట్రల్ స్పాన్సర్ట్ పరిశ్రమలు రిజర్వుబ్యాంక్ ఫైనాన్స ద్వారా డెవలప్ కావలసిన వాటిలో యిండస్ట్రియల్ బ్యాక్‌వార్డ్ జిల్లాలలో శ్రీకాకుళం జిల్లాను చేర్చవలసిన అవసరమును మరొకసారి ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— సర్. బ్యాక్‌వర్డ్‌నెస్ అంటే మొత్తం కంట్రీ ఎకానమికల్లీ బ్యాక్‌వార్డ్. మనం స్కీమ్సు తీసుకున్నప్పుడు కొంత క్రియిటీరియాను బట్టి కొన్ని స్కీమ్సు తీసుకుంటారు. కంపారిటివ్లీ యిప్పుడు యిటువంటి స్కీమ్సు క్రింద ఏమేమి వస్తాయి అనేటటువంటిది ప్లానింగు కమిషనువారు కొన్ని నిబంధనలు అనండి షరతులు అనండి ఏమయినాసరే అవి పెట్టినారు. ఆ డేటాలోకి ఏవేవి వస్తాయి అనేది కన్‌పిడరేషన్. స్టేటు గవర్నమెంటు రికమెండు చేయడంకాదు. మొత్తం రాష్ట్రాన్ని రికమెండుచేయడానికి సిద్ధముగా ఈ ప్రభుత్వం ఉంది. అది కాదు. వారు పెట్టిన స్టాండర్డుప్రకారం ఏవేవివస్తాయి.

In pursuance of the decision which emerged from the meeting of the National Development Council, the Planning Commission

requested the State Government to identify industrially backward districts in the State for the grant of speeial concessions from the financial institutions and by the Government of India. The Planning Commission suggested the following criteria for identifying industrially backward districts in the State to qualify for special concessions from the financial institutions given by the Government of India :

1. Per capita food-grains or commercial crops production depending on whether the district is permanently a producer of food grains or cash crops;

For inter-district comparisons conversion rates between foodgrains and commercial crops may be determined by the State Government on a pre-determined basis where necessary:

2. Ratio-of population to agricultural workers;

3. Per capita industrial out-put;

4. Number of factory employees per lakh of population or alternatively number of persons engaged in secondary and tertiary activities per lakh of population:

5. Per caapita consumption of electricity;

6. Length of service roads in relation to the population or railway mileage in relation to population. It is also indicated that those districts with indices well below the State average may be selected.

ఇవన్నీ ప్లానింగు కమీషనువారు పెట్టినటువంటి గైడ్‌లైన్స్.

After collecting the various data on the lines suggested by the Planning Commission. the State Government recommended the following districts for declaration of backward areas as the indices in these districts are less than 90% of the State average - Nalgonda, Medak, Mahabubnagar. Karimnagar, Warangal, Khammam, Chittoor, Anantapur and Ongole. Of this, the Planning Commission in consultation with the Ministries of the Government of India have approved of eight districts i. e., all those recommended except Ongole. I am sorry, Sir. According to the statistics the indices for Srikakulam do not fall below 90% of the Stat average. Hence, the district has not been recommended for inclusion in the list of backward districts in the State. The State Government did not over look the case of Srikakulam district. The backward districts were recommended on the basis of statistical data and criteria suggested by the Planning Commission,

Sir, in addition, I may submit to the House that practically out of about Rs. 2½ crores allotted for the coastal districts for special measures to be taken, about Rs. 2 crores roughly including the tribal development- of course- roughly I am sure it is not less than 1·75 crores of rupees is allotted to Srikakulam district. Secondly under the small farmers scheme, a Revenue Division in Srikakulam was taken where in the IV Plan period they get assistance of about Rs. 1·5 crores. This is for the informaiion of the House, Sir.

శ్రీ యస్. జగన్నాధం :— స్మాల్‌ఫార్మర్స్ క్రింద తీసుకుంటే తీసుకోవచ్చు. ఇండస్ట్రియల్లీ బ్యాక్‌వార్డ్ డిస్ట్రిక్ అవునా కాదా. దేటా చదివారనుకోండి. కనీసం వారు ఎనిమిది జిల్లాలనే కోరారా లేక మొత్తం 21 జిల్లాలలో బ్యాక్‌వార్డ్ డిస్ట్రిక్ట్ ఏమయినా ఉంటే యివ్వమన్నారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— వెస్ట్ గోదావరి జిల్లాలో ఏమి ఇండస్ట్రీ వుంది? ఈస్ట్ గోదావరి జిల్లాలో ఏమి ఇండస్ట్రీ వుంది?

శ్రీ యమ్. వీరరాఘవరావు (ప్రత్తిపాడు) :— అధ్యక్షా, ఈస్ట్ గోదావరి జిల్లాలో కూడా మెట్ట తాలూకాలు వున్నవి. వాటిని గురించి కూడ ఆలోచించాలి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— డిక్షనరీలో వుండే బేక్‌వర్డ్ అనే దానికి ఈ బేక్‌వర్డ్ అనే దానికి సంబంధములేదు. దేశము మొత్తము మీద బేక్‌వర్డ్. ఇంకా ముందుకు రావాలని ప్రయత్నము చేస్తున్నాము. కంపేరిటివ్‌గా కొన్ని దేటా ప్రకారము మోర్ బేక్‌వర్డ్‌వుంటే వాటికి ప్రయత్నము చేస్తున్నాము. ఇండస్ట్రీలు పెట్టడములో కొన్ని ఫెసిలిటీస్ అదనముగా యిస్తారు. మిగతా జిల్లాలలో పెట్టరని కాదు. ఇదివరకే యిచ్చే ఫెసిలిటీస్ యిస్తాము. అటువంటి ఏరియాస్‌లో గవర్నమెంటు ఆఫ్ ఇండియా కాని, కొన్ని కమర్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌గాని కొంచెము అదనముగా సహాయము చేసే పద్ధతి వుంది.

శ్రీ యస్. జగన్నాధం :— అధ్యక్షా, ప్రభుత్వమువారు అన్ని జిల్లాల గురించి అడిగారా ? లేక కొన్ని జిల్లాలను గురించి అడిగితే దీనిని కూడ 9 వ జిల్లాగా ఎందుకు చేర్చకూడదు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— 21 జిల్లాలను ఎందుకు చేర్చకూడదు? 21 జిల్లాలను చేరిస్తే 4 జిల్లాలే వచ్చేవి. ఒంగోలు జిల్లాను తీసివేశారు. అదికూడ బేక్‌వర్డ్ ఏరియా అని తమకు తెలిసినదే కదా.

re :- Attachment of property and standing crop by Revenue authorities in collecion of land revenue.

శ్రీ బి. నిరంజనరావు :— అధ్యక్షా, వారమురోజుల క్రితము ఈ విషయము ఒకసారి ప్రస్తావనకు వచ్చినది. ఆరోజున కొంత సమాచారము సేకరించడానికి ప్రయత్నము చేస్తున్నట్లుగా మంత్రిగారు చెప్పారు, నిన్న, యివాళ అక్కడ అనేక టెలిగ్రామ్స్, టెలిఫోన్ కాల్స్ వస్తున్నవి. అసలు విషయము చేప్పేముందు మంత్రిగారికి ఒక విషయము మనవిచేస్తాను. దానిని గుర్తులో పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. స్వాతంత్ర్య పోరాటము రోజులలో బీహారులో ఒక వ్యక్తికి బదులు ఇంకొకరిని ఉరి తీసారు. ఈ విషయము పార్లమెంటులో వచ్చినది. ఒక రాంగ్ పెర్సన్‌ని ఎగ్జిక్యూట్ చేశారని వచ్చినది. సెక్రటరీ ఆఫ్ స్టేటు హెన్రీ వు దేవారు. "మేము 2 వేల మైళ్ళ దూరము నుంచి పరిపాలన చేస్తున్నాము అక్కడ ఏమి జరుగుతున్నదోమాకుతెలియదు"అన్నారు."2వేలమైళ్ల దూరమునుంచి పరిపాలన చేస్తున్నారు. ఇక్కడ ఏమి జరుగుతున్నదో మీకు తెలియదు. ఈ దేశమును పరిపాలించే అధికారమును మీరు పోగొట్టుకొన్నారు" అని సర్దార్ వల్లభాయి పటేలు అన్నారు. ఇప్పుడు దేశములో కమ్యూనికేషన్ సౌకర్యాలు పెరిగినవి. వైర్‌లెస్ సౌకర్యము వచ్చినది. అక్కడ ఏమి జరుగుతున్నదో తెలియని పరిస్థితి అంటే తప్పిదము ఈ ప్రభుత్వముమీద వుందని

మనవిచేస్తున్నాను. ఉద్యోగస్థులకు పెన్షన్ సౌకర్యములు వున్నవి. కోల్‌మైన్స్ వర్కర్లకు అనేక సౌకర్యములను కలుగచేస్తున్నారు. ఏ సౌకర్యము కలుగచేయనివారు రైతాంగ వర్గము. అనేక తుఫాను దెబ్బలు తిని పంట పండించుకొనడానికి అనేకరకాలైన కష్టాలు పడుతున్నారు. పంట ఇంటికి వచ్చేవరకు వస్తుందనే ధైర్యము లేదు. ఆ పంట ఏమిఅవుతుందో తెలియని పరిస్థితులు వుంటాయి. అన్ని జిల్లాలలోను ఈ పరిస్థితి వుంది. నేనే కాకుండా ఇంకా యితర మిత్రులు కూడ ఈ కాల్ అటెన్షన్ మోషన్ యిచ్చి వున్నారు. స్టాండింగ్ క్రాప్ ని అటాచ్ చేశారు. దానిని ఏవిధంగా కట్ చేయాలి. క్రాప్‌ని అమ్మి డబ్బు కట్టాలి కదా అని అధికారులకు తెలియదు అంటారు. లేకపోతే వారికి ఎంత అయితే బాకీ వుంటుందో అంతవరకైనా ధాన్యమును తీసుకోవాలి అంటే దానిని కూడ లెక్కచేయకుండా పంటను అటాచ్ చేస్తున్నారు. కలెక్టరు వద్దకు పోయి అడిగితే అటాచ్ చేయమని చెప్పలేదని అంటారు. మంత్రిగారికి చెబితే చిన్నరైతుల జోలికి పోవద్దని అన్నామని అంటున్నారు. బందరు తాలూకా పెందుర్తి గ్రామములో పెంత్రపాడి నాగేశ్వరరావు తన రెండెడ్ల బండిమీద పొలానికి పోతూవుంటే రెండు ఎద్దులను పోలీసు స్టేషనులో అప్పగించారు. చుక్కా సుబ్బారావు అనే హరిజనుడు 12 సెంట్లు సాగు చేసుకొంటూ, రు. 3/- లు కట్టవలసివస్తే, అతను భోజనము చేసే కంచమును తీసుకువెళ్ళారు. బి. వీరరాఘవరావు అనే వానిని అరెస్టుచేసి పోలీసు స్టేషనులో పెట్టారు. ఇది చాల ప్రధానమైన విషయము. దేశములోని లక్షల రైతాంగానికి సంబంధించిన విషయము. ప్రభుత్వము ఎంత అసమర్థతగా పని చేస్తున్నదో తెలుస్తున్నది. జప్తులు చేసి అయినా వసూలుచేయాలని చెబుతున్నారు ఈ మంత్రులు అని ప్రజలు అనుకొంటున్నారు అది సబ్జెక్టు టు కరెక్షన్ అనుకోండి. కాని నేను అక్కడున్న వాస్తవ పరిస్థితులు చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఒకటి చెబుతూ వుంటే, మంత్రిగారు ఒకటి చెబుతూ వుంటే ప్రజలకు కలిగే కష్టాలకు ఎవరు బాధ్యత వహిస్తారు. వివరాలు అన్నీ తెప్పించి చేయించి యివ్వాలని అన్నీ సేకరించాను. పంటలు పోయినవి. జప్తులు చేయడములో కూడ గ్రామము గ్రామము జప్తుచేశారు అంటున్నారు. ఏ రైతుకు కూడ ఏది జప్తు చేసిన విషయము తెలియదు. తెలియక పంటకోస్తే జైలులో పెడుతున్నారు. 10 ఎకరాలు వున్న రైతుకంటే 150 రూపాయలు సంపాదించుకొనే గుమాస్తా పరిస్థితి బాగుగా వుంది అనే అభిప్రాయము దేశములో వున్నది. రైతులకోసము పుట్టాము. రామరాజ్యము స్థాపిస్తాము అంటే సరిపోతుందా? చెప్పేదానికి చేసేదానికి చాల తేడా వుంటున్నది.

మిష్టర్ చైర్మన్:— నిరంజనరావుగారూ, దీనిపైన చాలమంది సభ్యులువున్నారు. మీరు రాజకీయ ఉపన్యాసము చేస్తే ఎట్లా?

శ్రీ బి. నిరంజనరావు :— ఇది రాజకీయ ఉపన్యాసము కాదు. రాజకీయ ఉపన్యాసము బయట చేస్తాము కాని ఇక్కడ ఏందుకు చేస్తాము. మీరు ఆ మాటను విత్‌డ్రా చేసుకోవాలి. అక్కడ గ్రామ, గ్రామము అటాచ్‌చేస్తే, పంటలుపోయి రైతాంగము బాధపడుతూ వుంటే, ఇంతవరకు ఏమి పని జరగకుండావుంటే రాజకీయ ఉపన్యాసము అంటారు ఏమిటి?

Mr. Chairman :— There are 8 members to speak on the call attention.

Sri B. Niranjana Rao :— What they said have not been implemented in spite of so many requests One Minister says one thing and another Minister says another thing. This is absurd.

శ్రీ కె. రామనాథం (ముదినేపల్లి) :— అధ్యక్షా, రాజకీయ ఉపన్యాసములు అసెంబ్లీలో చేయవలసిన అవసరమును కల్పించడము ప్రభుత్వానికి మొదటి తప్పు. ఈ దేశములో ప్రజాస్వామ్యము వుందా, లేక అధికారుల రాజ్యము వున్నదా తెలియని పరిస్థితులలో ప్రజలు వున్నారు. మేము ఏమంత్రిగారి వద్దకు వెళ్ళి చెప్పినా క్రింది అధికారులకు తాకీదులు యిచ్చాము. దానిప్రకారము పంటలను జప్తు చేయడముకాని, గట్టిగా వసూలు చేయడము కాని జరగదు అని మాకు అనేకసార్లు చెప్పడము జరుగుతున్నది. కాని జరిగే విషయము ఏమంటే అధికారులు వాటిని ముద్దిన తుడిచి, ఖాతరుచేయక, తిరిగి అదే పని చేయడము జరుగుతున్నది. విధిలేక మేము అసెంబ్లీలో మొరపెట్టుకొనడము జరుగుతున్నది. అధికారులుచేసే ఈ అపచారమును నిరోధించకపోతే ప్రభుత్వము రాజీనామా యివ్వడము బాగుంటుందని మనవిచేస్తున్నాను. మేము మంత్రులను కలిసినపుడు క్రింది అధికారులకు తాఖీదులు యిచ్చాము. అధికారులు ఈ పనిచేయరు అని మంత్రులు పదేపదే చెప్పడము జరుగుతున్నది. ఆచరణలో పంటను కోసుకొనే అవకాశము ఇవ్వకుండా చేయడము చాల ఘోరమైన విషయమని చెప్పకతప్పదు. 3 పంటలు నష్టపోయిన రైతు ఈసారి పంట చేతికి వచ్చే తరుణములో జప్తుచేయడము, వారిని జైలుకు పంపించడము జరుగుతున్నది. ఈ విషయము కలెక్టరును అడిగాము. మంత్రులను అడిగాము. అటాచ్ చేయటము తప్పు అనే చెప్పడము జరుగుతున్నది. కాని ఆచరణలో వాటిని నిరోధించడము జరగలేదు. గ్రామాలలోని కక్షలను సాకుగా తీసుకొని ప్రభుత్వ ఆర్డర్ని అనుకూలముగా ఉపయోగించుకొని పంటలను జప్తుచేయడము జరుగుతున్నది. దానికి కాపలా దారులను వేయడము, ఆ కాపలా కూలిక్రింద రైతులనుంచి కొంత వసూలుచేయటానికి ప్రయత్నము చేయడము జరుగుతున్నది. అటాచ్ చేయకూడదని ప్రభుత్వము చెప్పివుంటే ఈ రోజున ఎవరైతే ఆ అటాచ్‌మెంటుకు బాధ్యులో ఆ అధికారులపైన తగుచర్య తీసుకోవాలని, కాపలా కూలి వారినుంచి వసూలుచేయాలని, సస్పెంచ్ చేయడానికి వెనుకాడకూడదని మనవిచేస్తున్నాను.

ఈ రోజున పంటలువచ్చి కొనేవారు లేనిపరిస్థితి ఉన్నప్పటికి, మేము పంటలను జప్తుచేస్తున్నామని, F. C I. తీసుకవెళ్ళి డబ్బుతెచ్చి కడుతామంటేకూడా, వీలులేదని చెప్పడం చాలా శోచనీయంగావుంది, అసలు Revenue Collections లోనే అవకతవకలున్నాయి. మన మంత్రిగారికి తెలుసు. జాయింటుపట్టాలను పురస్కరించుకుని, ఏ రైతు ఎంతయివ్వాలో సరైన లెక్కలుకూడాలేని పరిస్థితిలో, రైతుపంటను attach చేసే ధారుణాన్ని యీ ప్రభుత్వం అరికట్టకపోతే—మంత్రిగారు పెద్దపెద్ద ఉపన్యాసాలు చెప్పేదానికంటే, ఆ ఆఫీసర్లమీద తగిన చర్యలు తీసుకుని, దీనిని నిరోధించడం చాలా అవసరమని, యీ కాపలా కూలిలాంటి వ్యవహారానికి ఎవరైతే బాధ్యులో, ఆ ఆఫీసర్ల నుండి వసూలుచేయాలని, తిరిగి అటువంటి attachments చేయమని మంత్రిగారు హామీయివ్వాలని కోరుతున్నామ.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా! వర్షాభావంవల్ల నెల్లూరుజిల్లాలోని ఆత్మకూరు. ఉదయగిరి, కావలి తాలూకాలలోని అనేక గ్రామాలలో పైరులు వేయుటలేదు. పైరులు వేసినగ్రామాలలో నీరులేక ఎండిపోతున్నాయి. రైతులు అప్పోసొప్పోచేసి వ్యవసాయం చేస్తే, యిప్పుడు పంటలు చేతికివస్తాయని ఎదిరిచూచే సమయములో, యీ డిసెంబరు నెలలో Special Drive ద్వారా మంత్రిగారు Revenue అధికారులను శిస్తు వసూలు చేయమనడం చాలా అన్యాయంగావుందని చెప్పకతప్పదు. ఏలాగా యిది ప్రజా

రాజ్యమా అనిపిస్తున్నది. ఇంగ్లీషువారి పరిపాలనే మేలు అనిపిస్తున్నది. డిసంబరు నెలలో వసూలు చేయరాదని మంత్రిగారికి తెలియదా? అసలు యీ మంత్రులు రైతులు ఔనా కాదా అనే అనుమానం వస్తున్నది. ఆత్మకూరు తాలూకాలోని వానలి అనే గ్రామము యొక్క సర్పంచు ఏరప్పనాయుడు Memorandum తీసుకుని వచ్చారు - ఆ ఊరిలో నానాభీభత్సం జరుగుతున్నది. ఇలాంటి పరిస్థితులదృష్ట్యా, రైతుబాంధవుడనబడే తిమ్మారెడ్డి చేసే ఉపన్యాసాలకుచేసే కార్యక్రమాలకు సంబంధంలేదని చెప్పకతప్పదు. రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు. బాధపడుతున్నారు. ఈ Special Drive ద్వారా ఇండ్లలోవుండే వస్తువులను attach చేయడం అన్యాయమని భావిస్తూ. యిప్పుడు శిస్తులు వసూలుచేయడం మాన్పించాలని, ఆ Areas famine areas గా declare చేసి famine Works take up చేయాలని చెబుతూ యీ అవకాశం యిచ్చినందులకు మీకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ బి. పాపిరెడ్డి (అల్లూరు):— అధ్యక్షా! దేశానికంతటికి తిండిపెట్టే రైతు ప్రభుత్వానికి యీ ముష్టి శిస్తు యివ్వడానికి బాధపడడని నాకు తెలుసు. అయితే ప్రభుత్వం ఎప్పుడు అడగాలి. ఎంత తీసుకోవాలి అనే దానిలో బేదాభిప్రాయాలున్నాయి. ఈ Penalties ప్రమాదంవల్ల బకాయీలు పెరిగిపోతున్నాయి. ఈ Penalties సంగతి ఎట్లా వుందంటే, మహాభారతయుద్ధముగెలిచి, పాండవులు రాజ్యం సాధించి సంపాదించిన ఆదాయం కాస్త కౌరవుల తద్దినాలకు సరిపోయిందట. ఆ Penaltiea వసూలుచేసి ప్రభుత్వం ఎక్కడ ఎట్లా ఖర్చుపెడుతుందో నాకు తెలియదు. ప్రభుత్వం ఖర్చులు తగ్గిస్తే మంత్రులు T A. లు తగ్గించుకుంటే, కొంతవలకు Penalties వేయవలసిన అవసరం వుండదు. నిష్కారణంగా Panalties వేయడంవల్ల యీ బకాయిలు పెరిగిపోతున్నాయి. ఈ Penalties వ్యవహారానికి సంబంధించి ఒక కమిటీని వేయాలి. తిమ్మారెడ్డిగారిని ఆర్. బి. అంటారు. అంటే రైతుబాంధవుడని పిలుస్తారు. కాని తీరాచూస్తే ఆఫీసులో గుమాస్తా ఎక్కువనా, Revenue Minister ఎక్కువనా అనే ఆలోచన వస్తున్నది. గుమాస్తా Tenure ఖాయంగా వుంటుంది. మినిష్టరు Tenure కొంచెం అనుమానంగా వుంటుంది. మేము ఏదో యిక్కడ సాధించామని చెప్పుకుంటే, తీరా గుమాస్తాను పట్టుకుంటేగాని కాగితం కదలదు. ఈ శిస్తు విషయములో, Penalties విషయములో ఒక Committee ని వేసి విచారణచేస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

శ్రీ టి. పి. రాజన్ :— అధ్యక్షా! ఈ విషయాన్నిగురించి గత అసెంబ్లీ సమావేశములో మంత్రిగారి దృష్టికి తీసుకవచ్చాను. శిస్తులు వసూలు చేయవద్దని చెప్పడంలేదు. రైతుచేతికి పంటవచ్చినప్పుడు శిస్తు వసూలు చేయాలని చెబుతున్నాము. కాని ప్రభుత్వము సంవత్సరములో 12 మాసాలు శిస్తువసూలు చేస్తున్నది. రైతులు వ్యవసాయపనులు చూచుకోటానికికూడా వీలులేకుండావుంది. దీని గురించి మంత్రిగారి దృష్టికి తెచ్చినప్పుడు ఆయన స్పష్టముగా చెప్పారు. He would see that the revenue officers did not attach the properties of the Ryots అంటూ తరువాత ఏమి చెప్పారంటే In view of the huge arrears of land revenue, as per the instructions of the Revenue Board dated July 16th last year, no coercive measures would be adopted till the next cist season అన్నారు. అయినా, అక్టోబరు, నవంబరు నెలల్లోకూడా నా నియోజకవర్గములో-చింత

మాసూళ్ళు — వేరుసెనగ త్రవ్వే సమయములోకూడా attach చేసి జప్తునోటీసులు యిచ్చారు. మా దగ్గర జప్తునోటీసులు ఉన్నాయి. మంత్రిగారికి నివేదించినప్పుడు, వారు వెంటనే Special Secretary కి చెప్పి Stop చేయిస్తామన్నారు. చెప్పిన తరువాత. వేలం వేయడానికి date fix చేసి రెండవ నోటీసుకూడా యిచ్చారు. వేలంవేయడానికి Ready గా ఉన్నారు, నా అనుమానం ఏమంటే యింతవరకు అందరు చెప్పినట్లు మంత్రిగారు చెప్పింది ఆఫీసర్లు వినడంలేదు. మేము అసెంబ్లీలో చెప్పాము. మంత్రిగారు హామీ యిచ్చినారు అని కలక్టరుతో చెబితే, Paper మీద రానిదే మేము ఉత్తర్వును అంగీకరించము. Written గా రావాలంటారువారు. ఇక్కడినుండి Written గా పోవాలంటే మూడు మాసాలు అవుతుంది. ఈ లోపుగా వారు చేసేపనులు పూర్తిచేస్తారు. శ్రీకాకుళంలో నాతోటి శాసనసభ్యులు చౌదరి సత్యనారాయణగారికి రెండు ఏండ్లక్రింద Political Sufferer అని పది ఎకరాలభూమి యిచ్చారు. Rules ప్రకారంగా మూడు సంవత్సరాలవరకు దానిమీద శిస్తు వసూలుచేయడానికి ప్రభుత్వానికి అధికారంలేదు. కేవలం సెస్సువసూలు చేయాలి. కాని 614 రూపాయలు శిస్తుక్రింద జమవ్రాసి, Paddp crop వుంటే, దానిని attach చేశారు. అనంతపురంలో పీవర్సుకు జీతాలు యివ్వడంలేదు. శిస్తు బకాయలక్రింద వారి జీతాలను జమకడుతున్నారు. మంత్రిగారు యిచ్చిన హామీలు ఒక్కటికూడా అమలు జరగడంలేదు. దీనికి ఎవరు బాధ్యులు? మంత్రిగారు చెప్పింది, మేము శాసనముగా సేకరిస్తున్నాము. అధికారులు మితిమిరిపోతే చర్య తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వముమీద వున్నది. అది లేనప్పుడు శాసనసభ్యులు తమ విద్యుక్తధర్మాన్ని నెరవేర్చడం చాలా కష్టమైపోతుంది. మేము తప్పుమాటలు చెప్పినవారము అయిపోతున్నాము. ఇచ్చిన వాగ్దానాలను చెల్లించవలసిన బాధ్యత ప్రభుత్వముమీద, మంత్రులమీద వుంటుంది. తక్షణమే ఉత్తర్వులు పంపించాలి. మా తహసిల్‌దారు ఒక Circular పంపాడు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలను ఎంత నిర్లక్ష్యముగా చూస్తున్నారో, ఎంత హీనంగా చూస్తున్నారో యీ తాఖీదు చదివి వినిపిస్తాను. అందులో ఏమి వ్రాశారంటే, మొండికేసులు ఉన్నయెడల, పదరు కేసుల విషయములో Revenue Inspector demand పొంది జప్తుచేయవలసిందని వ్రాశారు. మొండిఅంటే ప్రజలు అంతమొండిగా ఉన్నారని ఆయన భావిస్తున్నాడు. ప్రజలను అంతహీనంగా మన ప్రభుత్వ ఉద్యోగులు చూస్తున్నారంటే నిజంగా తిమ్మారెడ్డిగారు సిగ్గుపడుతారని చెబుతున్నాను. దీనిని అరికట్టకపోతే క్షేమం ఎక్కడవుంది? ఇది చాలా Seriousవిషయమని చెబుతున్నాను.

Sri A, Eswara Reddi :— Sir, the other day we have also given notice of privilege against the Minister for Revenue on this issue. This is a serious problem and I doubt whether the bureaucracy is thriving under the cloak of ministerial responsibility. The Minister has assured the House on 5–8–70, i. e. in the month of August that he wou'd not adopt coercive measures and collect the kist and the revenue collections till the next kist season. But his hopes were not honoured by the officers under him. So, this is a serious case or breach of privilege and the Minister has to explain for that. Apart from that, even in the British days coercive measures were not adopted against ryots for collection of kist; now, the revenue officers are attaching tamarind trees. It is a problem confronting several ryots. I request the Minister to give strict orders in this regard and enforce the law.

శ్రీ డి. వెంకటేశం :— అధ్యక్షా, ప్రభుత్వంనుంచి గత "జూన్" మాసములో not to use any coercive methods అనే orders ను collectors కు ఇవ్వడము జరిగింది. అలాంటి orders లోనే upto next fasali, donot use any coercive measures అని Collectors కు ఆదేశములు పంపబడినాయికూడా. ఇప్పుడు చిత్తూరు జిల్లాలో ఈ తహసిల్దార్లకు, కలెక్టర్సుకు ఇచ్చిననోటీసులుచూస్తే use all possible Steps to collect the loans, all arrears అని మళ్ళీ Government నుంచి మరొక copies వచ్చాయి. "don't use any coercive methods upto next fasali" అని ప్రభుత్వమునుంచి ఆర్డర్సువస్తేకూడా మరి యీ మాదిరిగా వాళ్ళు చేస్తారు ఏమిటి? అని అంటే Collectors మాకు ఏమి communicate చేయ లేదని అన్నారు, Collectors ప్రతి Review "మీటింగ్"లో కూడా coercive methods చేయమంటారనే అభిప్రాయముతో వీరు తాసిల్దార్లు, V.O.s. మీద పడుతూ attachment చేస్తున్న విషయాన్ని ప్రభుత్వదృష్టికి ప్రత్యేకముగా తీసుకొని రావలసిన అవసరము ఉన్నది. పైగా పాపిరెడ్డిగారు చెప్పినట్లు ఈ Penalities విషయములో Government G. O. Ms. No 174 Revenue dated 13th February, 1960 లో ఈ Penal interest అనే విషయములో ది 13-6-70 వరకూ, ప్రభుత్వము ఇదివరకు time పెట్టినప్పుడు, ఈ inconvenience వగైరాలపైన, వీరు Penal interest దానికి సక్రమమైన demand ను Fix చేయకుండా ఈ Coercive methods ను use చేయడముతో ప్రభుత్వముపట్ల ప్రజలకు చాలా ఆందోళన కరముగా ఉంది. ఈ విషయమును ప్రభుత్వము orders లో ఉన్నాకూడా వాటిని ఖాతరు చేయనటువంటి అధికారులపైన ప్రభుత్వము వెంటనే చర్యతీసుకోవలెనని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

Sri P. Thimma Reddi:— Representations were received complaining about the colleetion of land revenue long after the harvest and suggesting that it would be desirable to postpone the collections until the next kist season. In view of the difficult Ways and Means position of the State, Government decided not to postpone the collections of land revenue but to continue the collections without recourse to coercive processes till the kist season commences The Board of Revenue has issued instructions to the Collectors in this regard in July 1970. However, there seem to have been some cases of attachments in some districts In several cases these seem to be in respect of habitual defaulters from whom large amounts of land yevenue are due In the case of Chittoor District permission of the Board was taken by the Collector for tackling big defaulters who owed more than Rs. 500/-. In this connection, the Collector took into account the harvest of the groundnut crop. In respect of the specific instances mentioned in the call attention notices, the position is as follows :

In respect of harassment of ryots in Vasili Village in Atmakur taluk of Nellore District, the P. A. to the Collector has stated that no such instance has been brought to notice; the Tahsildars have already been instructed not to resort to coercive processes in the matter of collections.

In the case relating to the attachment of groundnut crops and tamarind trees in Muthukur and Royalpet firkhas in Chittoor District, the Collector has stated that coercive process was resorted

to in the case of the following defaulters who were in default to the extent noted against each.-

| | | | |
|---|---|---|---|
| 1, | Mrs. Sivamma | Rs | 1,143-87 |
| 2. | Mr. Nidimamidi Gowd | | 1,302-52 |
| 3. | Mr. N. Buchiayya Gowd | | 525-00 |
| 4 | Mr. K. K. Basi Gowd | | 516-00 |
| 5. | Mr. K. S. Subbaramaiah | | 722-93 |

In respect of Krishna District, the Collector had indicated that some attachments may have been effected in respect of habitual non-residential defaulters and he has been asked to furnish the particulars and these are awaited.

శ్రీ కె. రామనాథం :— అధ్యక్షా. కృష్ణాజిల్లా Collector దగ్గరనుంచి వచ్చిన రిపోర్టులో చూస్తే, ఎక్కడ attachment జరిగినదికూడా తెలియదు.

Sri P. Thimma Reddy : — That is the note given to me by the department, These details were brought by wireless from the Collectors, because these things are said by friends, and I believe friends. Collectors also cannot be aware of these things, because they have to get in turn from the R. D. Os. and Tahsildars. I promise the House that wherever such things have taken place, I am getting those details. అధ్యక్షా, ఒక్క మనవి. ఇది ఈనాటి జబ్బుకాదు. చాలాకాలమునుంచి ఇలాంటి పరిస్థితులే జరుగుతూ ఉన్నాయి. బహుశా నాతోవున్న చనువుతో శాసనసభ్యులు ఇవన్నీకూడా ఇప్పుడైనా కొంచము ఏవైనా పరిష్కారము ఔతాయనే ఉద్దేశ్యముతో వీటిని బైటికి తీసుకొని వచ్చుటకు నాకు చాలాసంతోషముగా నున్నది. ఈ attachment ఈ రకముగా చేయడము వ్రాతపూర్వకముగా రైతులను మొండి రైతులని పిలవడము ఇది నిజముగా అమానుష్యకరమైన పరిస్థితి అని మనవిచేస్తున్నాను. దీనినిగురించి ఈ వారములో నేను Board Members తో, Secretary తో మాట్లాడినాను,

రెండవది బాగారెడ్డిగారికి మనవిచేసినట్లు ఆ జిల్లాలో ఇవ్వడము జరిగింది. ఇది వరకు మనము ఏ నెలలో. ఏ జిల్లాలో "కిస్తులు" వసూలు చేయడము అనేది ఒక పద్ధతిగా ఉన్నది. That was not based on certain criteria. ఫోన్ తాలూకాలో Groundnut crops చాలా earlyగా వస్తున్నాయి. That is their main-stay. So, I assure the House that here-after standing crops will rot be touched.

Sri D. Venkatesam :— There are clear instructions.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— మనవాళ్ళు టి. పి. రాజన్‌గారు చెప్పినట్లు "మొండి రైతులు" అనే మాట వచ్చి ఉన్నట్లయితే అది క్షంతవ్యముకాదు. కొంచము habitualగా defaulters ను తెలుగులో "మొండి" అని చెప్పి అనుదురేమో చెప్పలేము. వాళ్ళను కూడా తెలుగును సక్రమముగా వాడమని చెప్పడము జరుగుతుందని మనవిచేస్తున్నాను. Penalties గురించి చెప్పారు. కొన్నికోట్ల రూపాయల పర్యంతమువుంది. [illegible] జిల్లాలో యీ Penalties వినడం Penalties గా కాలము గడచివచ్చింది. ఈ మధ్యన

ప్రభుత్వంయిచ్చిన ఉత్తర్వులు కొన్ని సవ్యంగా లేవేమో అనిపిస్తున్నది. ఈ Penalties గురించి First Member Board of Revenue, కొన్ని వివరాలు తీసుకు వచ్చినాడు. He has proposed a basis on which these Penalties are to be levied. వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. సత్తెనపల్లి తాలూకాలో — అక్కడ Localisation కొన్ని పొరపాట్లు ఉన్నాయి. K. C. Canal క్రింద కొన్ని పొరపాట్లు ఉన్నాయి- కృష్ణా, గోదావరి Basins క్రింద కొన్ని పొరపాట్లు ఉన్నాయి.

I do not know how these issues were not settled all these years. Now I have brought them to a position and I have requested the officers to analyse these issues and in the near future we are going to take a decision about these penalties also.

ఎవరెవరైతే ప్రభుత్వము యొక్క ఆదేశాలకు విరుద్ధంగా, రైతులను ప్రత్యేకంగా, కొంతమంది సభ్యులు చెప్పినట్లు, వారిని స్థానికంగా సంఘములో యిబ్బంది పడేటట్లు చేశాము, వారి పరిస్థితిని గమనించకుండా చేశాము, అట్లా చేసినందుకు వారి నుండి తగిన సంజాయిషీ అడగడం జరుగుతుంది. అవసరమైతే తగిన చర్యలు తీసుకొంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రామనాధం :— మంత్రిగారు యీ విషయం తీయగా చెబుతున్నారు- లోగడ Instructions ఉన్నాయని- మేము కావాలని కోరినా మళ్ళీ యిటువంటి మంత్రి గారు వస్తారో లేదో- రైతు అంటే సానుభూతి ఉన్న మంత్రిగారు ఉన్నప్పుడే, యిట్లా వుంటే, రాబోయే తరాలు ఎట్లా ఉంటాయో- అందుకని మంత్రిగారు గట్టి ఆర్డర్స్ యిస్తే బాగుంటుంది.

శ్రీ బి. నిరంజనరావు :— కృష్ణా కలెక్టరు, Non-Residents defaulters అని Attach చేశారని చెప్పారు- మంత్రిగారు- మీరు Next Sunday రాండి. మేము కూడా మీతో ఉంటాము. ఆ Statement, misleaing and incorrect అని prove చేస్తాము. మీరు ఆ కలక్టరు మీద యాక్షన్ తీసుకొంటారా? లేకపోతే మేము అరెస్టు అయిపోతాము.

Sri P. Thimma Reddy :— I have submitted that the Collectors on simple wireless message will not be able to know what all has happened.

Mr. Chairman:— They cannot write as they like without getting the information.

Sri P. Thimma Reddy :— Because we wanted immediately to give a reply to the House giving as much information as possible. Generally, what they follow seems to be- ఏదైనా, ఎక్కడైనా వుండి, సమయానికి మామూలుగా ప్రభుత్వానికి యిస్తాములే అని తాత్సారం చేస్తూ- మామూలుగా ఉన్నట్టువుంది. ఇట్ ఈజ్ నాట్ కలక్టర్ సర్. కలక్టరు నుండి ఆర్. డి. ఓ. కు, ఆర్. డి. ఓ. నుండి తాహసిల్దార్‌కు, తహసిల్దార్ గ్రామానికిపోయి, చూచిరమ్మంటే కాల్చివచ్చే మనుష్యులు కొంతమంది ఉన్నారు.

Sri B. Niranjan Rao:—The whole trouble is they are shifting the responsibility. They must fix a responsible person. The Collector may be made responsible. What is the use of referring to R. D. O.,

R. I. and so on and saying that the Collector is not responsible? What is this sort of defending the Collectors ?

Sri P. Thimma Reddy :— I am telling the House we are going to take all action that is necessary and that such things won't be repeated.

Several members rose—

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— సమావేశం పెడుతామన్నారు. ఎప్పుడు జరుపుతారు?

శ్రీ పి. సుబ్బయ్య :— Standing crops, attach చేస్తున్నారు. ఇదమిద్ధంగా Remedy ఏమంటే యిక్కడ చెప్పాము అంటున్నారు. అక్కడఏమో అమలు జరుపడం లేదు. Drought conditions కొరకు యిచ్చే Relief, Drought conditions అయి పోయిన తరువాత యిస్తున్నారు. దానివల్ల లాభంలేకుండా పోతుంది. మంత్రిగారు ఎక్కడి కక్కడ Prescribed Rules పెట్టి, యిక్కడికి అని చెప్పే వ్యవహారం కాకంపోతే లాభంలేదు.

Mr. Chairman :— We have already taken nearly 45 minutes on this call attention motion. I request all of you not to waste any further time. There are a number of matters to be taken into consideration However, there is one point which Mr. Vavilala Gopalakrishnaiah raised. He wished to know whether the Minister is willing to convene a conference of legislators.

Sri P. Thimma Reddy:—I am inviting all the friends interested to meet me and our officers on the 12th evening. I am announcing and sending a Circular.

Mr. Chairman :— The Board has to modify the rules. I would like to make a comment on this. There are certain rules regarding confiscation in the Board Standing Orders. Unless we call for them and settle on the spot within 4 or 5 days, and you convene a meeting of the legislators, they will say something and record all comments and they will not pass orders.

Sri P. Thimma Reddy :— It is not only this. There are many outdated things which have to be reconsidered and corrected and then made afresh. That is why, I request that not only the things that we are now discussing, but even other things which friends would like to present, should be considered.

Sri B.Niranjan Rao:— We are not bothered about other things. Let the Minister visit one place on Sunday.

Mr. Chairman :— He is not disputing about your argument.

Sri P. Thimma Reddy:— After all, when a call attention notice and a privilege motion have come up and friends want to focus attention on them, every day they are discussing with me and in their presence I am telling the officers that all steps necessary to reduce or to avoid this kind of trouble should be taken; and we have already taken necessary steps.

Sri D. Venkatesham :— Sir, I rise on a point of order. There are clear instructions to the Collectors not to use coercive measures upto next Fasli. Ignoring those instructions, the Collectors have acted, but the Minister wants to shield those people.

Mr. Chairman :— That will not come under point of order. The point of order is a matter which is against the rules of procedure.

Sri D. Venkatesham : The Minister was pleased to inform us that in future nothing will happen. But what is the action that Government proposes to take against these people? When there are clear instructions from the Government not to use coercive measures, they have actually used them, The Minister has ignored the facts.

Mr. Chairman :— వారి Statement ను బట్టిచూస్తే There are people who do not pay land revenue for years; they are habitual defaulters.

Sri D. Venkatesham ;— They must be tackled. But the Government has also asked them to collect, but not to use coercive measures, Take the question of attaching of crop. Supposing the crop is attached, where are you going to get the amount ?

Mr. Chairman ;— If you do not give the amount to the Government for several years, what are they to do? When they are habitual defaulters, they have to take necessary action,

Sri Palavalli (Chodavaram) :— If everybody is allowed to clear his doubt, the discussion will be endless.

Mr. Chairman :— That is not the general practice. But since this is a matter of great concern to the ryots as well as members, I have allowed.

Sri Palavalli :— We have got a number of doubts. It is impossible to go in this way.

Mr. Chairman :— No more discussion please. Let us proceed to the next Call Attention Motion.

Re : – Fire Accident at Dokulapadu Village, Tekkali Taluk,

Srikakulam District on 29-11-1970.

శ్రీ నిచ్చెర్ల రాములు (టెక్కలి) :— అధ్యక్షా! శ్రీకాకుళంజిల్లా టెక్కలి తాలూకాలో దోకులపాడు అనే గ్రామములో 29-11-1970 నాడు అగ్నిప్రమాదం సంభవించింది. ఆ ప్రమాదములో 400 ఇండ్లు పూర్తిగా కాలిపోయినాయి. ఆ గ్రామం చాలా పేద గ్రామం. మత్స్యపారిశ్రామికులు ఉంటారు. మగవారు సముద్రములో చేపలవేటకు వెళ్ళినారు. Crop-cutting season గనుక ఆడవారు కూలినాలికి పోయినారు. ఆ గ్రామమంతా దగ్ధం అయిపోయింది. రెండు లక్షల రూపాయల నష్టం సంభవించింది. వలలు అన్నిపోయినాయి. ఆ గ్రామం అంతకుముందు కరువుకాటకాలకు తుపానుకు గురై చాలా నష్టముపొందింది. 1964 లో ఒకసారి, 68 లో కూడా ఒకసారి కాలిపోయింది. మళ్ళీ 1970 లో కాలిపోవడం, ఆ గ్రామాన్నిచూస్తే, చాలా హృదయ విదారకంగావుంది. అందుచేత ఆ గ్రామానికి ప్రభుత్వము సహాయం చేయాలి. ఎప్పుడుకూడా ఆ గ్రామం అగ్నిప్రమాదానికి గురి అవుతుంది కాబట్టి అక్కడివాళ్ళకు ఇండ్ల సౌకర్యం కలుగజేస్తే

బాగుంటుంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి యీ విధంగా అగ్నిప్రమాదం జరుగుతున్నది. అక్కడి వీధులు చాలా Narrow గా ఉంటున్నాయి. అక్కడ కావలసినంత ప్రభుత్వ భూమివుంది. Naxalite area అని ఇండ్లు కట్టుకోడానికి కేంద్ర ప్రభుత్వం ధన సహాయం చేస్తుందిగదా, అందులోనుంచి ఆ మత్స్య పారిశ్రామికులకు ఇండ్లు కట్టడానికి ప్రయత్నిస్తే బాగుంటుంది. వాళ్ళ వలలు కాలిపోయినాయి గాబట్టి కొత్తవి తయారు చేసుకోడానికి ధనసహాయం చేయాలని కోరుతున్నాను. ఇది ఎండకాలంకాదు, శీతాకాలములోనే అగ్నిప్రమాదం సంభవించింది. ఒక్క ఆ గ్రామములోనేగాదు, టెక్కలిలో జరిగింది. మరికొన్ని గ్రామాలలో ప్రమాదాలు జరుగుతున్నాయి. అందుకని ప్రత్యేకంగా టెక్కలి తాలూకాలో ఒక Fire-Station open చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

Sri P. Thimma Reddy :— This fire accident occurred on 29th November, 1970, at Dokulapadu village, Tekkali taluk, Srikakulam District. 379 houses were gutted. There was no loss of human life nor cattle life. There was no loss of Government property. The Collector of Srikakulam has estimated the total loss due to the fire accident to a tune of about Rs. 1,41,300. There was no foulplay suspected Cash relief worth Rs. 18,950 was sanctioned by the Collector to the victims. 10 bags of rice and clothes locally procured were distributed to the fire victims.

re :- Strike by Workers of Tirupathi Cotton Mills, Renigunta, From 25th November, 1970

Sri A. Easwar Reddy (Tirupathi) :— Sir, the workers of the Tirupathi Cotton Mills are on strike from 25-11-1970. It is a justifiable strike. I am the President of the Chittoor District Cotton Mills Employees Union. We have negotiated with the Management on several issues but they are not coming forward for a compromise, to ameliorate the conditions of the workers and to take them to work. The workers are clamouring for better wages and for bonus benefits which are not given in the regular way. Wages also are not being paid to the workers regularly. Hitherto, The mill was getting profit of Rs 12 lakhs every year because of the unfair labour practices adopted by the Management. Because they have two mills-one the Tirupathi Cotton Mills at Renigunta and another at Nirmal. They are not able to finance or buy cotton and give the workers their wages in due time. They have another private organization, i. e., the Surgical Cotton plant which is adjacent to the Tirupathi Cotton Mills. The management used to send away cotton to the Surgical cotton Mill which is nearby and at times the workers here were faced with not having cotton and they were not given work also. Such things happened there. We have been repeatedly telling the management to adopt fair practices and then boost up production; but they paid a deaf ear and were not caring for the Union's advice. The strike is legal, because we have given notice and exhausted all other modes, such as conciliation, negotiation, etc. We have asked the Labour Department to intervene and do justice for the workers. They have not done so. So finally the workers went on strike on 25-11-1970. About a thousand workers were stranded there for 5 days, till after we have negotiated with the management and once again got them to work. On Deepavali day bonus and other benefits

were not given to the workers and they were very much agitated. I request the Minister to intervene and instruct the management not to take to these unfair practices and run the mill in the best known way.

Sri G. Sivayya :— The Tirupathi Cotton Mills have been placed in a peculiar position. There is a big history behind it into which I am not going now. Our Government also recommended a loan of Rs. 20 lakhs for the mills. For recommending financial assistance, we are also responsible. Sri Eswara Reddy, myself and others—we also requested the Government to help the mill to come up.

The workers there are very patient. They have gone even to the extent of not demanding the management for their back salaries arrears for various months, with the intention to see that the mill should be first well stabilised and once it is stabilised, their condition would improve. With that view, the workers co-operated with the management, even fore going some of their demands such as back-wages etc.

In spite of all these things, the management now developed a sort of hatred for the workers for reasons best known to themselves. When we had given the motion, the workers were on strike that day. Now, the matter has been settled. This looks to be a ding-dong business. The management refuses to concede even the most legitimate concessions to be given to workers for longer periods and the management will be going on postponing settlement. When the workers organise themselves in a rigid way, then they come out. This is how things are going on.

In a matter like this, Government should take serious steps. Particularly the Labour Department should take very good initiative and settle the issues. When the workers had given notice a long time before, if only the Department moved swiftly the matter would have been settled. At least in future, I request the Labour Minister to instruct his department to move swiftly in these matters. It looks that he is very active; but that much activity is not sufficient: he must be more active throughout day and night to solve these problems. Thank you, Sir.

శ్రీ పి. సుబ్బయ్య :— అధ్యక్షా, ఇక్కడ సమ్మె జరిగినప్పుడు వారు కొన్ని కారణాలు చూపిస్తూ నోటీసు ఇచ్చారు. ఇందులో వేజెస్, బోనస్ వగైరా సమస్యలతో నోటీసు యిచ్చారు. అది legal or illegal అనేదానిలోకి పోకుండా కార్మికుల కోర్కెలు ఏమిటి? వాటిని ఎట్లా పరిష్కారం చేయాలి? పారిశ్రామిక శాంతి ఎట్లా నెలకొన్ని ఉత్పత్తి ఎట్లా పెంచాలి? అనే విశాలదృష్టితో చూడాలి. అది legal or illegal, Industrial Dispute Act. క్రిందకి వస్తుందా లేదా అనేది టెక్నికల్‌గా కాకుండా- ఈ మంత్రిగారు ట్రేడ్ యూనియన్స్‌లో ఆపని చేసినవారు కాబట్టి కార్మికక్షేమం,పారిశ్రామికాభివృద్ధి దృష్ట్యా వ్యవహరించడం న్యాయంగా వుంటుంది. కనుక మంత్రిగారు కార్మికుల న్యాయమైన కోర్కెలను తప్పకుండా మన్నించి, పరిష్కారమార్గం చూపించే విధంగా మంత్రిగారు సమాధానం యివ్వాలి. టెక్నికల్‌గా లీగలా, ఇల్లీగలా అనేది కాకుండా [illegible] పారిశ్రామిక శాంతిని నెలకొల్పేటట్లు ప్రధాన ధ్యేయంగా [illegible]

The Minister for Labour (Sri G. Sanjeeva Reddy :—

In view of the strike notice dated 15-10-1970 given by the Chittoor District Cotton MillsEmployees' Union,Renigunta conciliation proceedings were started by the Labour and conciliation Officer Nellore; but they ended in failure. The workers of Tirupati Cotton Limited, Renigunta, went on strike from 25-11-1970 from 7-00 A.M.

The Union representatives demand among other things that the wages due to the workers for October 1970 should be paid immediately without imposing any condition and that the workers would resume work if the management agreed to pay the arrears of bonus for 1968-69 within a period of 15 to 20 days or by two instalments with a reasonable time and also agreed atleast for conceding the demands of 1) regularising the services of N.H.B.R. Workers, and (2) enhancing the salary of the clerical and watch and ward staff immediately. The Management insisted the workers to resume duty first and then receive wages for October 1970 which was kept ready and said that it was not possible to pay the arrears of bonus for the year 1968-69 before the next Ugadi and to concede the demands of enhancement of wages to clercial staff and regularsing the services of N. M. R. workers immediately in view of the criplled financial position of the mangement. However after prolonged discussions, both the parties came to an amicable settlement and signed a Memorandum of settlement under section 18 (1) of the Industrial Act, 1947, on 29-11-1970.

The important terms of the settlement are as follows :—

(1) The salaries and wages for the months from October, 1970 to January 1971 shall be paid as follows :

| | | |
|---|---|---|
| (i) | October 1970 | on 30-11-1970, |
| (ii) | November 1970 | on 26-12-1970, |
| (iii) | December 1970 | on 13-1-1971, |
| (iv) | January 1971 | on 10-2-1971, |

(2) The arrears of bonus for the years 1967-68 and 1968-69 (i.e., two years) shall be paid in three instalments on the following dates :—

(i) Ist instalment before 31-12-1970.

(ii) IInd instalment before 31-1-1971,

(iii) IIIrd instalment before 28-2-1971,

(3) The scales for the clerical staff and watch and ward staff shall be fixed simultaneously and padi along with November 1970 wages and salaries.

(4) All the N. M. R. workers who have joined in 1968 and 1969 and who have completed more than one year of service will be regularised after test before the end of December, 1970.

The demands not covered by the settlement have not been pressed for the present. In pursuance of the settlement, the workers union has called off the strike and all the workers resumed duty from 7-00 A.M. on the 30th November, 1970.

ఈ ప్రభుత్వం మొదట సమ్మె లీగలా, ఇల్లీగలా, అనే సమస్యపైన పోకుండా ఆ సమస్య ముందు పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తున్నది. ఆ సమస్యను పరిష్కారం చేసినతర్వాత, ఆ సమ్మె నిజంగా న్యాయమైనదా, చట్టానికి విరుద్ధంగా ఉన్నదా, అన్న విషయం చూస్తుంది.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :— అధ్యక్షా, ప్రతిఏటా యీ మాదిరి జరుగుతున్నది, అక్కడ వేజెస్ సరిగా ఇవ్వటంలేదు. అందుచేత టెక్స్టయిల్ కార్పొరేషన్ అప్ ఇండియాతో నెగోషియేట్ చేసి యీ సిక్ మిల్స్‌ను వారిచేత నడిపిస్తే బాగుంటుందని సూచిస్తున్నారు. ఆ విషయం కన్‌సిడర్ చేస్తారా?

శ్రీ జి. సంజీవరెడ్డి :— ఆ విషయంపైన టెక్స్టయిల్ కార్పొరేషన్ ఆఫ్ యిండియా చైర్‌మన్‌గారికికూడ వ్రాశాము. వారిని ఒకసారి ఇక్కడకు రమ్మనమని ప్రభుత్వ పక్షంనుండి అడగటం జరిగింది. నేత కోపరేటివ్ స్పిన్నింగ్‌మిల్లు, నటరాజ్ స్పిన్నింగ్‌మిల్లు ఇంకా ఇతర కొన్ని చిన్నచిన్న స్పిన్నింగ్‌మిల్స్ మూతపడివున్నవి. కొన్ని మూతపడే అవకాశం వున్నది. ఈ సిక్ మిల్స్‌ను తీసుకొనే విషయం వారితో మాట్లాడటానికి యీ నెలాఖరులోగా రమ్మని కోరటం జరిగింది. వారినుంచి జవాబు రాలేదు. వారు వచ్చినతర్వాత, వారితో మాట్లాడిన తర్వాత ఏమైనా విషయాలు వుంటే సభ్యులకు చెప్పటం జరుగుతుంది.

re:— Refusal by the Government to allow cultivation in the Vacant Sandy waste land in Pullaripalem, Chirala taluk by the landless poor and other backward classes people on the plea that the sand land belongs to reserve forest.

श्री बदरी विशाल पित्ती :- अध्यक्ष महोदय। ओंगोल जिला चिराला तालुका, गोल्लेरीपलेम ग्राम में १०८ एकड भूमि है। इस के लिए सरकार २१ महीने से भूमिहीन लोगों को सता रही है। वहाँ दो तीन सौ भूमिहीन लोग है। उन को यह जमीन न देकर इस कार्रवाई को लिडती में डाल कर रखे है और कहा जाता है कि इस पर काबु की काश्त की जाएगी। इस के लिए सोशलिस्ट पार्टी के अध्यक्ष वांचा साहब आंन्दोलन कर रहे हैं। उन पर झूठे केसे लगा रहे हैं। उस के आस पास काफी बंजर भूमि है लेकिन चूंकि काम्रैया [illegible] इस के लिए कोशिश कर रहे हैं इस लिए राजकीय उद्देश्य से उन लोगों को

सताया जा रहा हैं। इस बारे में कलेक्टर ने भी २४ अक्टोब को लेटर लिखा है उस की दो तीन बातें में आप के सामने लाना चाहता हूँ।

"This plot is an unsurveyed block as per revenue accounts and appears to have been handed over to the Forest Department by the Revenue Department in 1957 and the Forest Department has taken up reservation procedings,

यह १९५७ से चल रहा है। फारेस्ट वाले कहते हैं- यह जमीन हमारी नहीं है रेवेन्यु वाले कहते है कि हमारी नहीं। इस के नतीजे में भूमिहीन लोग परेशान हो रहे हैं। सेक्शन ४ के अंतर्गत नोटिफिकेशन होता है। वह भी अब तक नहीं छपा है। कलेक्टर की रिपोर्ट में यह लिखा गया है कि

"This plot is sandy and is not worth-while and has no worth-while crop. It is surrounded by private patta lands."

इस में यह भी लिखा गया है कि

"Agricultural labourers residing in the village want the land to be assigned to the......The District Revenue Officer informed the District Forest Officer to give his approval for release of the plot for cultivation.

यह सब होने के बाद कलेक्टर ने अन्त में सिफारिश की है कि:

"I personally feel that cashew growing on such small extent may not make any significant difference to our foreign exchange position............As already discussed in para 2, the plot is fit for cultivation and as there has been demand by the local landless poor for the assignment and as the notification under Section 4 of the lAct for reservation has not been published I recommend that the and may be ordered for withdrawal from the Forest Department and made available for assignment to the local landless poor who will also benefit from the available irrigation facilities."

इस के बावजूद सरकार की तरफ से कोई काम नहीं किया जाता। २१ महीने हो गए हैं। मैं मंत्री महोदय से यह चाहूँगा कि वह इस बात का आश्वासन दे कि तुरंत यह भूमि. भूमिहीन लोगों में बांट दी जाएगी।

శ్రీ సాగి సూర్యనారాయణరాజు (అటవీశాఖ మంత్రి) :— అధ్యక్షా, ప్రస్తుత చట్టప్రకారం అటవీభూములు ఆక్రమణదారులు శిక్షింపబడుదురు. ఆ ప్రకారంగా అటవి

ఆక్రమణ దారులపై చర్య తీసుకో బడుతున్నది. దట్టమైన చెట్లుగల ప్రదేశమేగాక, గతంలో చెట్లు కొట్టివేయబడి ఇప్పుడు ఖాళీగావుండి అటవి పెంపుదలకు అనుకూలంగావున్న ప్రదేశములుకూడ అడవులుగా పరిగణింప బడుతున్నవి. అలా కానిచో నూతన వృక్ష సంపదను పెంపొందించటానికి వీలుకాదు. ప్రస్తుతం మన రాష్ట్రములో అటవి ప్రదేశము చాలా తక్కువగా ఉన్నది. ఉన్నటువంటి వన సంపదను పెంపొందించకపోయినదాని రక్షణకుగాను అటవి ప్రాంతం పట్టాలపై ఇచ్చుటకు ప్రభుత్వం సుముఖంగాలేదు. అయినను ప్రస్తుతమువున్న భూమి కొరతదృష్ట్యా అటవి భూములను రెవిన్యూ అటవీ శాఖాధికారులు సంయుక్తంగా తనిఖీ చేయవలసినదని ప్రభుత్వము ఉత్తరువు ఇచ్చినది. అటవులలోంచి లక్ష 23 వేల ఎకరాలకు మించిన భూమిని తొలగించవలసినదిగా రెవిన్యూ అటవీ శాఖాధికారులు కలిసి సిఫార్సుచేశారు. ప్రభుత్వం యీ సిఫార్సులను సంపూర్ణంగా ఆమోదించి, యీ భూములను అడవులనుండి తొలగించి కలెక్టర్ల ఆధీనం చేయవలసినదని ఉత్తరువు ఇచ్చింది. పట్టాలు ఇచ్చుటకై అడవులనుండి తొలగింపబడి కలెక్టర్ల ఆధీనం చేయబడిన భూమిలో ఒంగోలు జిల్లాలోకూడ 275 ఎకరాలు వున్నవి. దీనివల్ల విశదము అయ్యేది ఏమిటంటే—వస్తున్న కోర్కెలను ప్రభుత్వం ఉదారంగా ఆలోచిస్తున్నది అని. అందుకే ప్రభుత్వం ఈ విషయాన్ని దాటివేస్తున్నదనుట నిజంకాదు. ఈ సమస్యను సంపూర్ణముగా గమనించి యీ ప్రభుత్వము లక్ష 23 వేల ఎకరాలుపైగా భూమిని అడవులనుంచి తొలగించింది. కనుక, అడవుల నాశనము అరికట్టుటకుగాను ఆక్రమణ జరిగినప్పుడల్లా అడవిని రక్షించుటకుగాను ఉద్దేశించబడిన న్యాయచట్టం అమలుజరుపబడింది. ప్రస్తుతం సందర్భంలోని భూమి ఒంగోలుజిల్లాలో చీరాల తాలూకాలోని ఈపూరుపాలెం అటవీబ్లాకులోని భాగం అయిన పుల్లరిపాలెం ఏరియాలోవుంది. దీని విస్తీర్ణము 108 ఎకరాలు. ఇది ఆంధ్రప్రదేశ్ ఫారెస్టుయాక్టు 4 వ సెక్షన్ క్రింద ప్రకటింపబడుతున్నది. అటవి భూములను తనిఖీ చేయటానికి నియోగింపబడిన ఆఫీసర్ దీనిని అటవీ భూములనుండి తొలగించుటకు సిఫార్సు చేయలేదు. ప్రస్తుతం గుంటూరు డివిజన్‌లోని వర్కింగ్ ప్లానుప్రకారం ఇందు జీడి మామిడి తోటలు పెంచుటకు నిర్ణయించబడింది. ఇంతకుపూర్వం జీడిమామిడినారు పెంచి ఉంచిరి.

10-8-1970 నాడు ఎస్. ఎస్. పి. కి చెందిన శ్రీ పి. సాంబయ్యగారి బ్లాక్‌లో నాయకత్వాన కొంతమంది వ్యక్తులు ఈ బ్లాక్‌లో ప్రవేశించి అక్కడ తాటిచెట్టపైన జండాలు కట్టి ఎగురవేశారు. ఈ వ్యక్తులను చీరాల పోలీస్ సబ్ స్టేషన్‌కు ప్రాసిక్యూట్‌చేసి చీరాల జుడిషియల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్‌వారి ఎదుట హాజరుపరచి వారిపై రెండునెలలు కఠిన శిక్ష విధింపబడినది.

శ్రీ బద్రివిశాల్‌పిత్తి (మహారాజ్‌గంజ్) :— ఫారెస్ట్ ఆఫీసర్ తరఫున ఏమి సిఫార్సు రాలేదని మంత్రిగారు చెప్పినారు. కలెక్టరుయొక్క ఉత్తరం ఆర్. సి. నం. 9210 इस में उन्होंने साफ तौर पर सिफारिश की है ।

మిష్టర్ ఛైర్మన్ :— కలెక్టరుగారు క్లియర్‌గా ఈ భూమిని డిఫారెస్ట్‌చేసి రెవెన్యూకు హాండ్‌ఓవర్ చేయమని 28-10-70 నాడు సిఫార్సు చేసినారు.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— మా లెక్కలలో రాలేదు. ఇదివరకు గవర్న మెంటుకూడ నిర్ణయం చేసినది. ఇది మాత్రం అందులో లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :— ఒంగోలుజిల్లాలో 275 ఎకరాలు డిఫారెస్ట్ చేసినాము అన్నారు. అది వీరి హయాములోకాదు. తిమ్మారెడ్డిగారు ఉన్నప్పుడు 63 లో వచ్చినది. ఒక్క సెంట్ కూడా ఈ సారి ఒంగోలులో డిరిజర్వు కాలేదు. పుల్లరిపాలెం, పెద్దవారి పాలెం అని తమరికి తెలియనిదికాదు. ఆ రెండుకూడ అక్కడ ఉండేవారు ఆక్రమించు కొనిన తరువాత గవర్నమెంటుకు తెలియజేసుకుంటే కలెక్టరు వాటిని రిజర్వుచేసి యివ్వ వచ్చునని చెప్పారు. ఇది మీకు వచ్చినప్పటికికూడ మీరు దానికి సమాధానం యివ్వలేక పోతున్నారు. మీవి అయితేనే యిస్తారా? ఎస్. ఎస్. పి. గాని, ఎవరుగాని ఆక్రమిస్తే యివ్వరన్నమాట.

(Mr. Speaker: In the Chair.)

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— ఏ పార్టీవారు ఆక్రమించుకున్నా యివ్వరు. వారి లెక్కలలో యున్నదిగాని మా లెక్కలలో లేదు.

Mr. R. K. Doraiswamy, I. A. S., Collector and District Magistrate :— This letter has been sent to the Secretary to Government, Food and Agriculture Department on 24-10-70. It is about assignment of forest land, Ongole District, Cheerala Taluk – de-reservement of forest land. అని కలెక్టరుగారు ఆతనికి వ్రాశారు. ఫారెస్ట్ కమిటీ అని ఒకటి యున్నది, in which the Forest Officer is there, the Collector is there and some other officer is there వాళ్ళందరు కలిపిచేశారు. కలెక్టరు గారి సిఫారసుపై అది డిఫారెస్ట్‌చేసి భూములు లేనటువంటివారికి అసైన్‌మెంట్ చేయడానికి తీర్మానం చేస్తారా? 108 ఎకరాలుమాత్రమే.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— తమరు చెప్పినప్రకారం అక్టోబరునెలలో చేసినట్లు కనిపిస్తున్నది. జూలై ఆగస్టులలోనే ఈ కేసు జరిగింది.

శ్రీ బి. రత్నసభాపతి :— 24-10-70 న కలెక్టరు పంపించారు.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— మా దృష్టికి యింకా రాలేదు. వచ్చిన తరువాత పునరాలోచిస్తాను.

శ్రీ బి. రత్నసభాపతి :— సెక్రటరి అంటే అందులో ఒక భాగమే. మీ సెక్రటరి దగ్గరనుంచి తెప్పించుకోవచ్చు.

Mr. Speaker :— He has not yet received that communication, he says. He is prepared to reconsider the whole thing.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— నేను ఒక్కడినేకాదు చేసేది. కాబినెట్ నిర్ణయం అవాలి. కాబినెట్‌లో పునరాలోచించి మనవి చేస్తాను. ఇది ఆగస్టులో వారు

అక్రమణ జరిగిన దాని విషయమై వారు అడిగితే నేను జవాబుచెప్పాను. ఇప్పుడు కలెక్టరు గారు యిచ్చిన నోటీసు మా కాబినెట్‌లో పెట్టి పునరాలోచిస్తామని మనవి చేస్తున్నాను.

## PRESENTATION OF THE REPORTS OF THE REGIONAL COMMITTEE.

re :- The Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment and Validation) Bill, 1970.

re :- The Andhra Pradesh Agricultural Pests and Diseases (Amendment) Bill, 1969.

re :- The Andhra Pradesh Intermediate Education Bill, 1971.

Sri J. Chokka Rao (Chairman, Andhra Pradesh Regional Committee :— Sir

I beg to present under Rule 164-K of the Andhra Predesh Legislative Assembly Rules, the report of the Andhra Pradesh Regional Committee on the following Bills :—

1. The Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment and Validation) Bill, 1970.

2. The Andhra Pradesh Agricultural Pests and Diseases (Amendment) Bill, 1969.

3. The Andhra Pradesh Intermediate Education Bill, 1970.

Mr. Speaker :— Reports presented.

## GOVERNMENT BILLS

### The Andhra Pradesh Minor Forests Produce (Regulation of Trade) Bill, 1970.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :— ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ పెస్టిసైడ్స్ బిల్లు అగ్రికల్చర్ మినిష్టర్‌గారిది ఫస్ట్ రీడింగ్‌లో డిఫీట్ అయింది. అదేనా? యింకొకటా?

Mr. Speaker :— This is entirely a different Bill.

Sri S. Suryanarayana Raju :— I beg to move :

"That the Andhra Pradesh Minor Forests Produce (Regulation of Trade) Bill, 1970 be read a first time".

Mr. Speaker :— Motion moved.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, ఆర్డినెన్స్ తీసుకువచ్చారు. హైకోర్టునుంచి స్టే వచ్చినది. దానిని అనుసరించి ఈ బిల్లు తీసుకువచ్చాము అన్నారు. మైనర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్ అంటే దానిలో ఏవేవి చేర్చబడినాయనే విషయం మాత్రం యిందులో లేదు. ఇప్పుడు బీడీ లీవ్స్‌వరకే దీనిని ఆలోచన చేస్తాము, మిగతా మైనర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్ ఏవైతే ఉంటాయో వాటి సమాచారం తరువాత చూసుకుంటాము అంటే అది వాక్యం కాదు. డెఫినిషన్‌లో ముఖ్యంగా చేర్చబడాలి. మైనర్ ఫారెస్టు ప్రొడ్యూస్ అంటే ఏమిటి, ఏ ఏ వస్తువులు దీనిలో చేర్చబడతాయి అనేది దానిలో స్పష్టంగా ఉండవలసిన అవసరం

ఉంటుంది. మధ్యప్రదేశ్‌లోగాని మిగతా రాష్ట్రాలలోగాని కొంత నేషనలైజ్ చేసినారు. మంత్రిగారు ఓపనింగ్‌స్పీచ్‌లో మిగతా రాష్ట్రాలలో నేషనలైజేషన్ చేసినారు. ఈ లాభాలు ఉన్నాయి. ఈ మేలు జరుగుతున్నది, ప్రభుత్వానికి హెచ్చుగా వస్తున్నదనే విషయం స్పష్టం చేసినట్లయితే ఒక కంపేరిటివ్ స్టేట్‌మెంట్ యిచ్చినట్లయితే బాగా ఉండేది. ఇది వరకు బీడీ లీవ్స్‌వరకు ఆక్షన్ పద్ధతి అమలులో యున్నది. ఆక్షన్‌లో ఎవరు హెచ్చుగా బిడ్ చేసినట్లయితే వారు ఆ బీడీ లీవ్స్ కంట్రాక్టు తీసుకొని అడవులలోనుంచి తీసుకువచ్చి గోడౌన్‌లలో పెట్టించి, కళ్లాలలో వాటిని ఎండబెట్టి తరువాత అమ్మడం, ఎక్స్‌పోర్టు చేయడం, లోకల్ కన్‌సంప్షన్‌కు యివ్వడం జరుగుతోంది. కాని దానికి రెగ్యులేషన్ మాత్రం ఏమి లేదు. ప్రభుత్వం ఆదాయం హెచ్చుగా రావలెననేదే ఒక క్రైటీరియా పెట్టుకొన్నారు. మిగతా విషయాలన్నీ వారికి వదలివేసినారు. కంట్రాక్టర్స్‌ను అడిగితే-తుఫానులు వచ్చినప్పుడు రాళ్ల వర్షాలు వచ్చినప్పుడు రెమిషన్ సక్రమంగా యివ్వలేదు, చాల కేసెస్ పెండింగ్ వాటిని చూచిన పాపాన పోలేదు అంటున్నారు. ఇది చాల డెలికేట్ ఆపరేషన్. ఆ ఆకు ఎక్కువ ముదరకుండా ఉండాలి. పూర్తిగా చిన్న స్థాయిలో, యిగురు పెట్టగానే తీసే పరిస్థితికూడ ఉండదు. ఏ స్థాయిలో తీయాలనో, ఎప్పుడు తీయాలనో అప్పుడు తీస్తేనే అక్కరకు వస్తుంది గాని కొద్దిగా ఆలస్యం అయినా, కొద్దిగా మొదలు తీసినా ఎందుకు ఉపయోగం కాని పరిస్థితి ఉంటుంది. ఆ డెలికేట్ ఆపరేషన్ ఆ లిమిటెడ్ పీరియడ్‌లో జరగవలసి యున్నది. కనుక ఎన్ని ప్రికాషన్స్ తీసుకోవాలో అన్ని ప్రికాషన్స్ తీసుకోవలసిన అవసరం ఉంటుంది. పట్టేదారులు ఉన్నారు. కేవలం గవర్నమెంటు ఫారెస్టు అయితే ఒక యూనిట్ ఏర్పాటుచేసి ఆక్షన్ పెట్టినట్లయితే ఆ విధంగా జరుగుతూ వచ్చేది. కాని యిందులో పట్టాలు ఉన్నాయి. పట్టాదారుల హక్కులు ఉన్నాయి. తాడిచెట్టు గీసే వారికి ట్రీ టాక్స్ అని ఆ పట్టేదారుకు హక్కుమాలికానా అని తెలంగాణ ప్రాంతంలో యిస్తూనే ఉన్నారు. అయితే యీ బీడీలీవ్స్ ఆక్షన్‌కు పెట్టడం గురించి, ఎటువంటి పద్ధతి అవలంభించబడుతున్నదో, ఆ వివరాలేమి ప్రభుత్వం యివ్వలేదు. ఆ విషయాన్ని స్పష్టం చేయలేదు. దానికి, ప్రపోర్షనేట్ రాయల్టీ అన్నారు. ప్రపోర్షనేట్ రాయల్టీ అంటే ఎంత యిస్తున్నారనేది స్పష్టం చేయాలి. ఇప్పుడు యిస్తున్నది ఎంత? ఇప్పుడు పట్టేదారుకు ఎంత యిస్తున్నారు? ఎకరానికి ఎంత యిస్తున్నారు? ఇంత క్వాంటిటీ బీడీలీవ్స్ వెళ్లినప్పుడు యింత యిస్తామని అంటున్నారా? ఎందుకంటే—బీడీలీవ్స్‌కు సంబంధించి, ఒక ఎకరంలో అన్నిచోట్లా యింత క్వాంటిటీ బీడీలీవ్స్ వస్తాయని చెప్పడానికి వీలులేదు. ఒక్కొక్క చోట, ఆకు బాగా రావచ్చు. ఒక్కొక్కచోట చెట్టునుండి తక్కువ రావచ్చు. అటువంటప్పుడు ప్రపోర్షనేట్ రాయల్టీ అంటే ఏ విధంగా యిస్తున్నారు? ఏకరేజ్‌ను దృష్టిలోపెట్టుకుని యింత యివ్వాలనా, లేక క్వాంటిటీనిబట్టి నిర్ణయించడం జరుగుతుందా? అలాగే క్వాంటిటీ ఎవరు ఎసెస్ చేస్తారు? క్వాంటిటీ ఎసెస్ చేయడంలో వుండే లోపాలను కూడా ఆ సందర్భంలో చూడవలసివుంటుంది. అట్లాగే, మధ్యప్రదేశ్‌లోను, యితర చోట్ల, ఎక్కడయితే నేషనలైజ్ చేశారో, అక్కడ వారు అవలంభిస్తున్న పద్ధతి ఏమిటి? ఆ వివరాలను కూడా మంత్రిగారు మాకు చెప్పవలసివుంటుంది. మిగతా రాష్ట్రాలలో ఎక్కడెక్కడ ఏమి అమలులోవుంది? మన రాష్ట్రంనుండి యీ ఆకు ఆయా ప్రాంతాలకు ఎక్స్‌పోర్టు చేస్తున్నాం అందువలన, ఆయా రాష్ట్రాలలో వారు అమలు జరుపుతున్న పద్ధతులు ఏమిటో చెప్పవలసి వుంది. ఈ ఆక్షన్‌లో ధరలు పెరుగుతున్నవిగదా; కాంట్రాక్టర్సు వున్నారు; బీడీ ఫ్యాక్టరీస్

వున్నాయి. కొంతమంది ఆక్షన్‌లో, యీ ఫాక్టరీలవారు, ఆకును తీసుకుంటున్నారు. ఫాక్టరీలు వున్నచోట ఇండస్ట్రియల్ ప్రెమిసెస్ ఆక్టు అమలు జరుగుతున్నదా? అయితే, ఏ విధంగా అమలు జరుగుతున్నది? ఇందులో వస్తున్న లేబర్ ప్రాబ్లెమ్స్ ఎటువంటివి, వాటిని ఏ విధంగా పరిష్కరిస్తున్నారు? ఎందుకంటే—యిందులో రెండు మూడు రకాలైన లేబర్ వున్నది. ఒకటి ఆకు ఏరేవారు, వారి రేట్స్ ప్రభుత్వం నిర్ణయించలేదు. వారికి కూలి సక్రమంగా గిట్టుబాటు అవుతుందా? ఒక్కొక్క కట్టకు ఎన్ని పైసలు యిస్తున్నారు? అప్పుడప్పుడు యాజిటేషన్స్ జరుగుతూవున్నాయి. ఈ లేబర్ అంతా అన్-ఆర్గనైజ్డ్‌గా వున్నది. అందువలన, వారి రక్షణ కొరకు ఏమైనా యాక్టు తీసుకువస్తున్నారా? ఆకు వచ్చిన తరువాత, ఫాక్టరీ ఓనర్స్‌కు అమ్ముతారు, ఫాక్టరీ ఓనర్స్ బీడీ తయారుచేసేటప్పుడు, ఇండస్ట్రియల్ ప్రెమిసెస్ ఆక్టు, యీ బీడీ వర్కర్సుకు సంబంధించి అప్లయ్ చేస్తున్నారా? మద్రాసులో వారు ఏమి చేస్తున్నారు మద్రాసులో ఇండస్ట్రియల్ ప్రెమిసెస్ ఆక్టు ఎప్పుడయితే అప్లయ్ చేశారో అప్పుడు బీడీ ఫ్యాక్టరీస్ చిత్తూరు జిల్లాకు వచ్చాయి, దానినుండి తప్పించుకోవడానికి, అయితే, ఇండస్ట్రియల్ ప్రెమిసెస్ ఆక్టు అమలు విషయం వచ్చినప్పుడు, మంత్రిగారు ఒక విషయం చెప్పవచ్చు—బీడీలు కేవలం ఫాక్టరీలోనే తయారుకావు, ఆకు యిస్తే దానిని తీసికెళ్ళి, ఇళ్లదగ్గరకూడా వ్యవధి వున్నప్పుడు చుడుతూ వుంటారు; కాబట్టి, ఇండస్ట్రియల్ ప్రెమిసెస్ ఆక్టు ఎట్లా అప్లయ్ చేయాలి; దానిలో కొన్ని యిబ్బందులు వుంటాయి అని మంత్రిగారు చెప్పవచ్చు. యూనిఫార్మిటీ లేకపోవడంవలన ఆచరణలో యిబ్బందులు వస్తాయి అని మంత్రిగారు చెప్పవచ్చు. ఒక విధంగా చూస్తే లాభాలు వున్నాయి. ఒక విధంగా చూస్తే నష్టాలు వున్నాయి. దీనివలన మద్రాసు నుండి చిత్తూరు రావడంవలన, మన లేబర్‌కు పని దొరుకుతున్నది గదా అని కూడా వారు చెప్పవచ్చు. ఏదిఏమైనప్పటికి, రెగ్యులేషన్ మాత్రం వుండాలి. లేబరును దృష్టిలో పెట్టుకుని, అది అమలు జరుపవలసివుంటుంది. లేబర్ ఎన్ని గంటలు పని చేయాలి? అనేది నిర్ణయించాలి. దీంట్లో యింకా కొంత చరిత్రకూడా వున్నది. కొన్నిచోట్ల యూనియన్స్ వున్నాయి. నిజామాబాదులో బీడీ ఫ్యాక్టరీ వర్కర్సు రిజిస్టర్డు యూనియన్స్ వున్నాయి.

(Sri G. Venkata Reddy in the chair)

మినిమమ్ వేజెస్‌కు సంబంధించి ప్రభుత్వం ఆరుసార్లు తీసుకురావడం, ఆరుసార్లు హైకోర్టు కొట్టివేయడం జరిగింది. కాని, లేబర్‌కు మాత్రం యింత వరకూ రిలీఫ్ దొరకలేదు. రిలీఫ్ మేము యిస్తున్నామని ప్రభుత్వం యిక్కడనుండి ఆర్డర్ వేయడం, దానిపై ఫ్యాక్టరీ ఓనర్స్ కోర్టుకు వెళ్లడం, కోర్టు దానిని కొట్టివేయడం జరుగుతూవస్తున్నది. అంటే, ప్రభుత్వం డిఫెక్టివ్‌గా తయారుచేసి పంపడం, యిది డిఫెక్టివ్ అని కోర్టు కొట్టివేయడం జరుగుతూవస్తున్నది. పది సంవత్సరాలనుంచి కోర్టు యీ విధంగా కొట్టివేస్తున్నది. అందులో వున్న డిఫెక్ట్స్ అన్నీ ఒక్కసారే సరిదిద్ది ఎందుకని తీసుకురారు? ప్రభుత్వం తప్పులులేకుండా చేసిన బిల్లు ఒక్కటి లేదు. అంటే, యీ ప్రభుత్వానికి లేబర్‌కు దొరకవలసిన రిలీఫ్ దొరకడం యిష్టంలేదా? దానికి యీ మంత్రిగారు-యిది నాకు సంబంధించింది కాదు, లేబర్ మినిస్టర్‌గారిని అడగండి అని చెప్పవచ్చు. కాని, ఇదంతా ఇంటర్‌రిలేటెడ్ మేటర్. ఒకదానినుండి మరొకదానిని వేరుచేసి చూడడానికి వీలులేని విషయం. అడ్మినిస్ట్రేషన్‌లో కోఆర్డినేషన్ అతి ముఖ్యం. కోఆర్డినేషన్ వుంటేనే ఏ రిలీఫ్ అయినా వారికి దొరకడానికి అవకాశం వుంటుందితప్ప, పూర్తిగా వాటర్‌టైట్ కంపార్ట్‌మెంట్ అనడానికి

వీలులేదు. అందువలన, దీనికి సంబంధించికూడా మంత్రిగారు సమాధానం చెప్పాలి. ఇండస్ట్రియల్ ప్రెమిసెస్ ఆక్టు ఏ విధంగా అమలు చేయదలచుకున్నారో, ఇప్పుడు ఏ పద్ధతులను అవలంభిస్తున్నారో చెప్పాలి. ఇక్కడ, సిటీలో బీడీలు చుట్టే లేబర్ ఆర్గనైజ్డ్‌గా వున్నారు; కాని అడవులలో లేబర్ అంతా అన్-ఆర్గనైజ్డ్‌గా వున్నారు. ముఖ్యంగా ట్రైబల్స్ లంబాడీలు, కోయలు, యీ బీడీ ఆకు ఏరుతూ వుంటారు; అందువలన, వారికి ఏ విధంగా ప్రొటెక్షన్ యివ్వదలచుకున్నారో చెప్పాలి. ప్రభుత్వం కేవలం తమకు ఆదాయం రావాలనే దృక్పధంతోనే వీటిని తీసుకువస్తున్నదితప్ప, యీ ఎలైడ్ ఇండస్ట్రీస్‌లో వుండేవారి రక్షణలకు సంబంధించిమాత్రం ఏమీ ఆలోచించడంలేదు. హైకోర్టునుండి స్టే ఆర్డర్ వచ్చిందికాబట్టి, యిప్పుడు తీసుకువస్తున్నా మంటున్నారు; హైకోర్టు స్టే ఆర్డర్ రాకపూర్వమే యీ విషయాలన్నీ ఆలోచించిచేస్తే బాగుండేదిగదా. హైకోర్టు స్టే ఆర్డర్ వచ్చేవరకూ నిద్రపోతున్నారా? ఆర్డినెన్స్ రీప్లేస్ చేయడానికి యిప్పుడీబిల్లు తీసుకువస్తున్నామంటున్నారు; హైకోర్టు స్టే ఆర్డర్ రాకపూర్వమే దీనిపై పూర్తిగా ఆలోచించి తీసుకురావడానికి ఎందుకు యోచించ లేదు?

హైకోర్టు స్టే ఆర్డర్ రాకపూర్వమే యివన్నీ ఆలోచించి చేసినట్లయితే వారికి ప్రొటెక్షన్ వుండేది; అదేవిధంగా, మిగతా రాష్ట్రాలలోకూడా ఏ విధంగా జరుగుతున్నదో మంత్రిగారు మాకు చెప్పవలసివున్నది. తరువాత, ఏజెంటును ఎప్పాయింట్ చేస్తామన్నారు. బిల్లులో చూస్తే 'యాజ్‌మెబి ప్రిస్క్రైబ్డ్' అంటున్నారు. ప్రతిదానికీ యిదేవిధంగా అంటున్నారు. ఏజెంట్‌ను ఎప్పాయింట్ చేయడానికిగల పాలసీ ఏమిటి? అడ్వైజరీ కమిటీ అన్నారు; రేట్స్ ఏ విధంగా ఫిక్స్‌చేస్తారు? ఏజెంట్‌ను ఏ విధానం ప్రకారం ఏర్పాటుచేస్తారు? అలాగే, యూనిట్స్ అన్నారు. ఈ యూనిట్స్‌ను ఏ విధంగా పెట్ట బోతున్నారు? ఒక్కొక్కరికి నాలుగు, ఐదు, పది యూనిట్స్ యివ్వవచ్చు అన్నారు; యూనిట్స్ ఏ విధంగా ఏర్పాటుచేస్తారు? ఏ విధంగా వాల్యుయేట్ చేస్తారు? బీడీఆకు పెరిగే స్థలాలలో, యిదివరకు మీకువున్న అనుభవం ఏమిటి? ఎంత ఏరియాలో ఈ ఆకు పెరుగు తున్నది? ఇంతవరకు దానికి సంబంధించి ఏమైనా సర్వేచేశారా? దాని క్వాంటిటీ ఎంత? ఆక్షన్‌లో ఎంతవరకూ పోతున్నది? వారికి ఎంత లాభం వస్తున్నది? ఫ్యాక్టరీ ఓనర్స్‌కు ఎంత వస్తున్నది? ఆక్షన్‌లో పాడేవారికి ఎంతవస్తున్నది? ఇదంతా సర్వే చేశారా? మిగతా రాష్ట్రాలలో పరిస్థితి ఏ విధంగా వున్నది? మనం బీడీ లీవ్స్ యితరరాష్ట్రాలకుకూడా చాలా వరకు ఎక్స్‌పోర్టు చేస్తున్నాం. ఈ విషయాలన్ని టికీ సంబంధించి వివరంగా మంత్రిగారు మాకు చెబితే, తరువాత వేరేవుండే క్వొశ్చెన్స్ వేయడానికి మాకు అవకాశముంటుంది. లేకపోతే, ప్రతి విషయాన్నీ మరల మరల అడగవలసివస్తుంది. వారు ముందుగా ఆ ఎక్స్‌ప్లనేషనే యిస్తే ఆ అవసరం వుండదు. ఆ విధంగా, వివరాలను చెప్పవలసినదిగా కోరుతున్నాను.

డాక్టర్ టి. యస్. మూర్తి:— అధ్యక్షా, ఇప్పుడు రామచంద్రారెడ్డిగారు చాలా విషయాలు చెప్పారు. మా వరంగల్లులో యీ బీడీలివ్స్‌కు సంబంధించి, చాలా వ్యాపారం నడుస్తూవుంటుంది. ఆకు దగ్గరనుంచి, బీడీ తయారై, అమ్మకం జరిగేటంతవరకూ ఒక పెద్ద మొనాపలీ అయిపోయింది. బీడీలు చేసేవారు ఆకుకొని తయారుచేయడం వుంది. ఆక్షన్‌లో తీసుకువస్తూవుంటారు. ఆక్షన్‌లో గవర్నమెంటుకు ఎంత ఆదాయం వస్తుందో నాకు తెలియదు. ఇప్పుడు, రామచంద్రారెడ్డిగారు చాలా విషయాలు చెప్పారు. వారు చెప్పినవి

గాక, నేను చెప్పదలచుకున్న విషయాలు ఒకటి రెండు వున్నాయి. ఒకటి ఏజెంటును ఏర్పాటు చేసినతరువాత, ప్రైస్ ఫిక్సేషన్ ఏ విధంగా చేస్తారు? రేప్రొద్దున్న పట్టేదారుకు నష్టం రాకుండావుండాలి. దీనిని ఏర్పాటుచేయడానికి, ఏ ఆఫీసర్సుకు వదలిపెడుతున్నారు? ఇప్పుడు దీనిని మూవ్‌చేస్తున్నారు, ప్రతిదానికీ రూల్సులో ఏర్పాటుచేస్తాం అని చెబుతూ వుంటారు. దీనిని ఏ ఆఫీసర్సుకు వదలిపెట్టబోతున్నారు? ఆ విషయాన్ని ఇక్కడ చెప్పండి. ఇప్పుడు అక్కడ ఎంతో ఎక్స్‌ప్లాయిటేషన్ జరుగుతున్నది. ఇదంతా పెద్ద మొనాపలీ అయిపోయింది. ఆకు కోసే జనానికీ, నాలుగుపైసలు, మూడుపైసలు, పైసా ఇస్తున్నారు. విపరీతంగా సంపాదిస్తున్నారు. పూర్తిగా అక్కడవారు ఎక్స్‌ప్లాయిట్‌చేస్తున్నారు.

మినిమం వేజి ఫిక్సు చేయకపోతే రేపు పంచాయతీలు వచ్చిన తరువాత ఫిక్సు చేస్తామంటే యీ లోపున లేబరును ఎక్స్‌ప్లాయిట్ చేసే పరిస్థితులున్నాయి. వారికి 3-4 పైసల వ్యవహారంనుంచి కొంచెం సబ్‌స్టాన్షియల్‌గా వచ్చే పరిస్థితి కల్పించవలసిన అవసరమున్నది. డిస్ప్యూట్ వచ్చినట్లయితే డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు వరకూవెళ్ళి అక్కడ ఆగిపోవడమేతప్ప కోర్ట్ ఆఫ్ లా కు వెళ్ళడానికి అధికారం లేకుండా చేశారు. ఇన్నాళ్ళనుంచి వస్తున్న డిస్ప్యూట్స్ కెండెన్సీ చూచినట్లయితే క్రింది ఆఫీసరు చెప్పినదానినే పై ఆఫీసర్లందరూ ఛీఫ్ కన్సర్వేటర్‌వరకూ సపోర్టు చేస్తూపోవడమే తప్ప న్యాయాన్యాయాలు చూచే పరిస్థితి లేదు. చాలా న్యాయమని మంత్రిగారూ, సెక్రటరీగారూ ఒప్పుకున్న విషయంలో కూడా ఫారెస్టు ఆఫీసర్సు క్రిందవున్న ఆఫీసర్సును సపోర్టుచేస్తే-అతని తిరుక్షవరం చేసే పరిస్థితి వచ్చింది. అటువంటి పరిస్థితులే యిందులోకూడా లేవని నేనెట్లా నమ్మాలి? డిస్ప్యూట్స్ విషయంలో ఫారెస్టు రేంజర్ ఎంతచెబితే అంతేననే పద్ధతిలో కోర్టుకు వెళ్ళడానికి అధికారం లేదంటే యిక దిక్కూ-మొక్కూ-వుండదు. అందువల్ల వారికి కోర్టులకు వెళ్ళడానికికూడా అవకాశం కల్పించాలి. క్రింది లెవెలులో కరప్టు ప్రాక్టీసెస్ జరుగుతున్నప్పుడు పై ఆఫీసర్సు వారినే డిఫెండుచేసే పరిస్థితులలో — కొన్ని పరిస్థితులలో కోర్టుకు వెళ్ళడానికి అధికారం యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. రామనాథం :— అధ్యక్షా, ఈ బిల్లు చూస్తుంటే ప్రభుత్వంవారు వారి సొత్తు వారు కాపాడుకోలేరు కనుక రైతుల సొత్తుకూడా తామే ఎక్స్‌ప్రోప్రియేట్ చేస్తేనే గాని ఉపయోగపడదనే ధోరణిలో తెస్తున్నట్లు కనిపిస్తున్నది. ఫారెస్టును అనుకొనివున్న పట్టా లాండ్సుమీద బీడీ ఆకు వున్నట్లయితే దానిని సాకుగా తీసుకొని ఎవరైనా దొంగిలించుతారనే ఉద్దేశంతో దానిని అరికట్టడానికి గాను ఆ భూమిమీద బీడీఆకు వ్యాపారంమీద కూడా ప్రభుత్వానికే మోనాపలీ వుండాలని చెప్పినట్లున్నది. కంట్రాక్టర్లు ఎట్లాగు తక్కువ ధరకు కొనేదే కనుక, ఆ తక్కువధరకు వారి దగ్గరనుంచి ప్రభుత్వమే కొని ప్రభుత్వానికి ఒకటిన్నరకోట్ల రూపాయలు లాభం చేకూరుద్దామనే దృష్టితో చేస్తున్నట్లు కనిపిస్తున్నది. రైతుల దగ్గరనుంచి వచ్చేవాటిలో 2 లక్షల 8 వేల స్టాండర్డు బాగ్స్ బీడీ ఆకులు వుంటాయనీ, దానికేగాను 1 కోటి 37 లక్షల 28 వేల రూపాయలు యివ్వవలసి వుంటుందనీ, ప్రభుత్వానికి 4 లక్షల 17 వేల స్టాండర్డుబాగ్స్ ఆఫ్ బీడీ లీవ్స్ కలెక్టు చేయడానికి ఆరు కోట్ల 54 లక్షల 37 రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు. కోటి 37 లక్షల రూపాయలు రైతులనుంచి కొనే 2 లక్షల పదివేల బస్తాలకూ యిస్తామని చెబుతున్నారు. ప్రభుత్వానికి వచ్చేలాభం కలెక్టు చేయడానికైనా ఆ మొత్తం, రైతుకు యిచ్చే మొత్తమూపోను దాదాపు 1 కోటి 53 లక్షల రూపాయలు ప్రభుత్వానికి వస్తుందని చెబు

తున్నారు? గవర్నమెంటుది రెండువంతులూ, రైతులదగ్గరనుంచి తీసుకునేది 1 వంతు. అంటే దాదాపు 50 లక్షల రూపాయలు రైతు దగ్గరనుంచి తీసుకున్న ఆకువల్ల ప్రభుత్వం లాభం పొందాలని చూస్తున్నది. ఫారెస్ట్ ప్రొడ్యూస్ గురించివున్న అవకతవకలు, కుంబ కోణము అంతా ఎరుగున్నదే. ఇప్పుడుకూడా సరైనధర ప్రభుత్వానికి రావడంలేదు. కొందరు కాంట్రాక్టర్సు గూడుపుఠానీ అయి విలువరాకుండా చేయడం జరుగుతున్నది. ప్రభుత్వంపొందే నష్టమే కాకుండా ఆ ప్రక్కనవున్న రైతు భూమిలోని బీడీ ఆకునుకూడా తీసుకొని ఆ గుత్త కాంట్రాక్టర్సుకు యివ్వడంవల్ల రైతులకుకూడా నష్టం వస్తున్నది. రైతు సరాసరి బీడీ ఆకులు అమ్ముకుంటే ఎక్కువవచ్చే అవకాశమున్నది. ప్రభుత్వం తాను చేయలేనిపని, తాను తన సొత్తును కాపాడుకోలేని పరిస్థితిలో ప్రక్కనవున్న రైతు నుంచికూడా తాను తీసుకొని, రైతును నష్టపెట్టి, తాను లాభం పొందడానికి ప్రయత్నం చేయడంకూడా ధర్మంకాదు. ప్రక్కనవున్న రైతు బీడీ ఆకును వారుగా అమ్ముకుంటే వచ్చే ఎక్కువ ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని, ఆ దామాషాను ప్రభుత్వంకూడా ఇంకా ఎక్కువ ఆదాయం సంపాదించి వారికికూడా ఎక్కువ ఆదాయం వచ్చేటట్లు చేయడానికి అవకాశమున్నది. ప్రభుత్వం డెలిగేటెడ్ లెజిస్లేషనుక్రింద అసెంబ్లీకి వుండవలసిన అధికారాలను తగ్గించి, ఆ అధికారాలను వారే పొందేవిషయం కనిపిస్తున్నది, ప్రభుత్వం చట్ట రూపేణా చేయవలసిన అనేక విషయాలను డెలిగేటెడ్ లెజిస్లేషనుద్వారా పొందాలని ప్రయత్నంచేయడం సబబైన విషయంకాదు. ఆ రూపేణాకూడా నేను యీ బిల్లును వ్యతిరేకిస్తున్నాను. ఈ అవకాశమిచ్చినందుకు తమకు ధన్యవాదాలర్పిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు :— అధ్యక్షా, ఫారెస్ట్ మైనరు ప్రొడ్యూస్‌ను డీల్ చేయడానికి, డిస్పోజ్ చేయడానికి యీ మెజర్‌ను—యీ బిల్లును అసాధారణ పరిస్థితులలో ప్రవేశ పెట్టుతున్నట్లుగా కనిపిస్తోంది. ఆబ్జక్ట్స్ అండ్ రీజన్సులోచూస్తే హైకోర్టు యిచ్చిన స్టే ఆర్డరు దృష్ట్యా దీనిని తెచ్చినట్లుంది. స్టే ఆర్డరును వెకేట్ చేయించవచ్చు. ఒక్కొక్కసారి ప్రభుత్వం గెలవనుకూడ గెలవవచ్చు. అసలు స్టే ఆర్డరుమీద ఆర్డినెన్సు యిష్యూ చేయడంకూడా యిదే ప్రథమం అనుకొంటాను. గవర్నమెంటు వైపున బలమైన కేసులేదని అభిప్రాయపడి ఆర్డినెన్సు పెట్టుకోమని ఎడ్వకేటు-జనరలు చెబితే ప్రభుత్వం ఎక్స్‌పార్టీగావున్నా పోయేదికదా. ఆర్డినెన్సు తేవడం అసాధారణ పరిస్థితులలో జరుగుతుంది. మంత్రిగారు ఎందుకు యిట్లాచేశారో చెప్పలేదు. జవాబులో అయినా చెప్పించాలని కోరుతున్నాను.

ఇది 24 క్లాజుల బిల్లు, చిన్న బిల్లు. ఇందులో ప్రిస్‌క్రయిబ్డ్ అనేవి ఆరేడువరకూ కనిపించాయి, ఇవన్నీ ప్రిస్‌క్రియిబ్డ్ అంటే ఎప్పటికి అవుతుంది? సబార్డినేట్ లెజిస్లేషను ఎప్పటికి అవుతుంది? సంవత్సరాలకు సంవత్సరాలయిపోతే యీ పీరియడుతో ఈ శాసనం డెడ్ లెటరుక్రింద వుండిపోవలసినదేకదా. రిజిష్టర్డు ఏజెంటునూ చేయక, ఎడ్వయిజరీ కమిటీలనూ వేయకపోయినట్లయితే — యీ రెండూ లేనిది మైనరు ప్రొడ్యూస్ ఎవరికి అమ్ముతారు? ఇలాంటి చిన్న విషయాలలో యాక్ట్ మె బి ప్రిస్ క్రయిబ్డ్ అనేవి తగ్గించుకొని, ప్రభుత్వ పాలసీ ఏమిటో స్పష్టంగా చెబితే శాసనసభలో అర్థం చేసుకోడానికికూడా వీలవుతుంది. మంచిదైతే యీ సభవారు ఆమోదించడానికికూడా అవకాశముంటుంది. దీనిని మధ్యపెట్టడంవల్ల మంత్రిగారు వారి పోర్టుఫోలియోలో వారి పార్టీ బలపడే

ఎంపైర్‌గా దీనిని సృష్టించుకొనే బిల్లుగా కనిపిస్తోంది. డిఫారెస్టేషను చేయవద్దు. ఈ ఫారెస్టులో వచ్చే మైనరు ప్రొడ్యూస్ అయినా పేదవారికి సహాయపడేటట్లు చేస్తే బాగుంటుంది. బ్రహ్మాండమైన సామ్యవాద సమాజం సృష్టిస్తాము. అదే మా ధ్యేయమని పదే పదే చెప్పేవారు చక్కగా ఫారెస్టు ప్రొడ్యూస్ వృత్తిలో పేదవారున్నప్పుడు వారికి సహాయపడాలికదా. ఈ వృత్తితో చెంచువారు, యితర కులాలవారూ వున్నారు. పేదవారి పేరు చెప్పి పెద్దవారు పట్టాలు కాజేస్తున్నారనుకోండి. ఈ ఫారెస్టు ప్రొడ్యూస్‌లో వృత్తి చేసుకునేవారికి సహకార సంఘాలు ఏర్పాటుచేసి, లైసెన్సులిచ్చి వారికి వృత్తి కలుగజేస్తే సూర్యనారాయణరాజుగారిని అభినందించి, పెద్ద చర్చ లేకుండానే బిల్లు ఆమోదించడానికి అవకాశముండేది. మేము ఏది చేయగలుగుతామో అదే చెబుతాము? చెప్పినదే చేస్తాము అని యిందాక ముఖ్యమంత్రిగారన్నారు. ఈ చిన్న బిల్లునుపయోగించుకొని వారి పార్టీని బలపరచుకోడానికి, వారిని బలపరిచేవారిని ఏజెంట్సుగా నామినేట్ చేసుకొని, అలాంటివారిచే అడ్వైయిజరీ కమిటీలలో వేసుకొని, వాటిద్వారా ధరలు నిర్ణయించి. యీ బీడీ వ్యాపారమంతా తమ కంట్రోలులోకి తీసుకొని ఎన్నికలలో తాము గెలవడానికి చేస్తున్న ప్రయత్నమిది. హైకోర్టులో స్టే వున్నది. దానిని ఫైట్ అవుట్ చేయవచ్చుగదా. గవర్నమెంటు పూర్తిగా ఓడిపోయిన తరువాత ఆర్డినెన్సుగానీ, బిల్లుగానీ పెట్టితే బాగుండేది, ఏ పేదల కోసం యీ ప్రభుత్వం కృషి చేస్తున్నామని చెబుతున్నదో, ఆ పేదలను నష్టపరచి, సొంత పార్టీవర్కర్సును బిల్డప్ చేసుకునే బిల్లు తేవడం ఎందుకు? సోషలిస్టు సమాజస్థాపనే మా ధ్యేయమని పదేపదే చెబుతారు. కానీ చేసే పనులు యీ విధంగా వుంటున్నాయి. కనుక, మేము యీ బిల్లును వ్యతిరేకిస్తున్నాము, ఇటువంటి చిన్న బిల్లులలోకూడా యాజ్ మె బి ప్రిస్క్రైబ్డ్ అని పెట్టి యీ శాసనసభను అవమానించడం జరుగుచున్నది. ఇటీవలనే మునిసిపాలిటీలు పన్ను వేయడానికి సంబంధించి ఎక్సెసివ్ డెలిగేషన్ అని సుప్రీంకోర్టు కొట్టివేసిన సంగతి తమకు తెలుసు. ఈ విధంగా చిన్నవాటిలో ఎక్సెసివ్ డెలిగేషన్ పెట్టడం శాసనసభను పంపించడం అనుకుంటాను. మంత్రిగారు ఈ బిల్లును ఉపసంహరించుకొని హైకోర్టులో కేసును ఫైటౌట్ చేయండి. తరువాత చూడవచ్చును. అక్కడ గెలవరు అనుకుంటారా అక్కడ ఎక్స్‌పార్టీ అయి ఇక్కడకు వచ్చి అవసరమైన బిల్లును తీసుకుని, ఇప్పుడు ఈ పద్ధతిలో తీసుకువచ్చిన బిల్లును వ్యతిరేకించవలసి ఉంటుందని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మాలె వెంకటనారాయణ :— అధ్యక్షా, ఇతరరాష్ట్రాలతో పోల్చి చూసుకుంటే మన రాష్ట్రానికి అటవీ సంపదపై ఆదాయం చాలా తక్కువని నా అభిప్రాయం. ఇందుకు తగిన శ్రద్ధ చూపడంలేదని నా అభిప్రాయం. ఇప్పటికైనా ఒకటిన్నరకోట్లు అదనంగా ఈ బిల్లుద్వారా రాబడి తీసుకురావడానికి బీడీ ఆకుపై కంట్రోలు తీసుకొనివచ్చి ప్రయత్నం చేయడం కొంతవరకు సంతోషకరం. దీనినికూడా ఏదో పార్టీదృష్టితో వేస్తున్నారనడం మంచి పనికాదు. రైతులకోసం ఈ బిల్లును తెస్తున్నప్పటికి ఇది ప్రభుత్వం శ్రేయస్సుకోసం పార్టీ శ్రేయస్సుకోసం తెస్తున్నారని విమర్శచేయడం న్యాయమైనదికాదు. దీనిని సక్రమంగా పనిచేయిస్తే రైతులకు ఉపయోగకరంగా ఉండడమే కాకుండా ప్రజాస్వామిక సోషలిజం అని మనం ఏదైతే అనుకుంటున్నామో దానికి అనుగుణంగానే ఉంది తప్ప వ్యతిరేకంగా లేదని మనవి చేస్తున్నాను. దీనికి సంబంధించి ఒక కమిటీ ఉంటుంది. అందులో రైతుల తరఫున నలుగురు సభ్యులుంటారు. ముగ్గురు ఆఫీసర్లుంటారు. ఇంకా

ఇద్దరు ఇతరులుంటారు. వారు డిసెంబరు 31 నాటికి ఒక రేటు కంట్రోలుచేసి తద్వారా ఇప్పుడు వచ్చే ఆదాయాన్ని పెరిగేట్లు చేసే వీలు కల్పించారు. ఇప్పుడు 137 లక్షల ఆదాయం వస్తుంటే రేపు రెండున్నరకోట్లు పై చిలుకు ఆదాయం వస్తుంది. దీనిని ఏ మాత్రం అలక్ష్యం చేసినా ఆదాయం వచ్చే వనరులను మనం పోగొట్టుకోవడమే కాకుండా ఆదాయం పడిపోవడంవల్ల అనేక చిక్కులు వస్తాయి. అటవీ సంరక్షణసంఘం అని పెట్టి అటవీ శాఖామాత్యులు మమ్మల్ని మొత్తం అడవులన్నీ త్రిప్పారు. తూర్పు గోదావరి జిల్లా లోను, విశాఖపట్నం జిల్లాలోను అడవులనుచూస్తే అటవీ శాఖవారి కృషి ప్రశంసనీయ మని చెప్పడానికి సందేహంలేదు. కాఫీతోటలు, రబ్బరుతోటలుచేసి పెంచుతున్నారు. పూర్వంకంటే ఇప్పుడువచ్చే ఆదాయం 7 కోట్లు రూపాయలు మాత్రమే, అందులో మూడు కోట్లు ఖర్చుపోతే మిగిలిన ఆదాయం జనరల్‌ఫండ్స్‌కు పోతుంది. ఫారెస్టు ఉద్యోగులను మేము ప్రత్యక్షంగాచూసాం. 60 మైళ్ళ 100 మైళ్ళావరకు లోపలకువెళ్ళి అక్కడ ఫారెస్టు గార్డ్సు లగాయతు రేంజరు వరకు సరియైన జీతాలులేక, వైద్య సదుపాయంలేక, కనీస అవసరాలుకూడా లేకుండా బాధపడుతున్నారు. బిల్లును పూర్తిగా అమలుచేసి ఆదాయం పెంచుకుంటే పేదప్రజల అభివృద్ధి కార్యక్రమాలకు సహాయం చేసినవారం అవుతాము, ఇది చిన్న బిల్లు. బీడీ ఆకులకు సంబంధించినది, దీనిని ఉపసంహరించుకోవాలని అనడం, పార్టీ ప్రయోజనాలకోసం తీసుకువచ్చారని అనడం అన్యాయం అని మనవిచేస్తూ దీనిని అందరం కలిసి ఆమోదించాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎన్. రాములు :— అధ్యక్షా, ఇది రిజర్వు ఫారెస్టులకు సంబంధించిన బిల్లు. గిరిజనులకు ఎక్కువగా ఉపయోగపడే బిల్లు. ఇటువంటి ఈ బిల్లు గిరిజన పట్టావారుల ఇంట రెస్టులకు భంగకరంగా ఉందని చెప్పవలసి ఉంది. ఇది కంట్రాక్టుదారులకు రక్షణ కల్పించే బిల్లు కాని పట్టావారుకు కాని రైతుకు కాని సౌకర్యం కలిగించేది కాదు. పట్టాదారు తన భూమిలో పండిన ఆకును స్వేచ్ఛగా అమ్ముకోడానికి లేకుండా చేస్తున్నది ప్రభుత్వం విధానం. కంట్రాక్టరుకు లైసెన్సుఇచ్చి రాయల్టీచెల్లించే పద్ధతి ఉంది.ఇది ప్రాథమికహక్కు లకు భంగం అని హైకోర్టులో పిటిషను దాఖలు చేస్తే హైకోర్టువారు స్టే ఇస్తే దానిని అమలు చేయకుండా ఉండడానికి ఈ బిల్లును తీసుకురావడం శోచనీయం. దీనిని ఉపసంహ రించుకోడం అవసరం. నక్సలైట్లు వల్ల గిరిజనులు ఎంత బాధపడుతున్నారో తెలిసి కూడా ప్రభుత్వం ఇటువంటి బిల్లు తేవడం వల్ల గిరిజనులకు అపకారం చేయడానికి తలపెట్టారని తేలిపోతున్నది. పండించే ఫలసాయం స్వేచ్ఛగా అమ్ముకోడానికి అవకాశం ఉండాలని హైకోర్టు స్టే ఇచ్చారు. ప్రభుత్వం ఏమి చెబుతున్నారు: ప్రైవేటు భూముల ప్రక్కనే ప్రభుత్వం భూములున్నాయి. కనుక అక్కడ ఉండే ఆకులు అమ్ముకోడానికి అవకాశం కలుగుతుంది కాబట్టి మేము మొత్తంమీద ఈ మైనరు ప్రొడ్యూస్‌పై గుత్తాధిపత్యం తీసు కుని మేము మా భూములలో పండే పంటకు రక్షణ చేసుకోడం అవసరం అని అంటు న్నారు. ప్రభుత్వం తాలూకు భూమి ఉంటే ఆ భూములకు పరిమితం చేసి కంట్రాక్టర్లకు లైసెన్సులు ఇచ్చి ఆపంటను కొనుక్కోడానికి అవకాశం కలుగచేయవచ్చును.అలాంటప్పుడు గిరిజనులు మిగిలిన పట్టాదారులు వారి భూములలో పండింది అమ్ముకోడానికి అవకాశం ఉంటుంది. మొత్తం మేమే కొనాలి, మేము నియమించిన కంట్రాక్టర్లే కొనాలి అనడం హాస్యాస్పదంగా ఉందని ఇది రైతులకు కాని గిరిజనులకు కాని లాభసాటి కాదని చెబు తున్నాను. మైనరు ప్రొడ్యూస్ అనేది ఎఫ్. సి. ఐ. వారు, ప్రభుత్వం కొంటున్నారు.

రూపాయికి ఎఫ్. సి. ఏ. వారు అదనంగా 0-52 పైసలు వేస్తున్నారు. ఈ 0-52 పైసలు ఎవరికి పోతోంది? 27 pies goes to forest department as surcharge. There are transport charges, special charges, interest on working class, commercial tax and shortage and shrinkage, etc. రూపాయికి 0-52 పైసలు అదనంగా వేసుకుని అమ్ముతున్నారంటే గిరిజనులకు కాని పట్టాదారులకు కాని ఎటువంటి లాభం కలుగుతుంది? ప్రభుత్వం ఈ బిల్లు తెస్తున్నారంటే కంట్రాక్టర్ల లాభానికే కాని మరొకటి కాదు. గిరిజనులు పండించేవి స్టాండర్డు సరిగా లేదని ఆ ఏజెంటు అంటే అప్పులు చేసుకోవాలట. ఏప్రెలులో కొనడానికి అవకాశం ఉంటే చూస్తామని అంటారు. కాని ఏ పంటనైనా పనికి రాదని ఏజెంటు చెప్పవచ్చును. ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ రజాక్ అలి:— అధ్యక్షా, ఈ బిల్లు మొట్టమొదలు ఆర్డినెన్సు వచ్చిందనుకోండి. ఆర్డినెన్సులో ప్రకటించిన భావాలు చూస్తే కొంతవరకు తెలంగాణాలో ముఖ్యంగా గిరిజనులు ఉన్నటువంటి భద్రాచలం తాలూకాలో ములుగులో ఎక్కువగా ఫారెస్టు ఉన్నటువంటి ఖమ్మంలో బూర్గంపాడులో కోయ ప్రజలు తమను దోచుకుంటున్న మధ్య దళారీ పద్ధతి పోతు దని అభిప్రాయపడ్డారు. కాని దానితోపాటు ఒక డౌట్ ఉంది. ఈ బిల్లుయొక్క ఉద్దేశ్యం ఏమిటంటే మధ్య దళారీలను తొలగించి జాతీయంచేసి ఫారెస్టు డిపార్టుమెంటు ద్వారా ఏదో ఒకరకంగా యిట్లా దోచకుండా చేయడానికి ఉద్దేశించినటువంటి ఆక్టు అని క్రిందినుంచి మీదిదాకా చదివితే అర్థం అవుతుంది. కాని దీనిలో వాస్తవంగా 23 సంవత్సరాల కాంగ్రెసు పరిపాలనలో అటవీ సంపదను అంతా కొల్లగొట్టి లక్షలు కోట్లు గడించినటువంటి గుత్తేదారులు కంట్రాక్టర్సును బాగు చేయడానికి యిన్నాళ్లబట్టి కళ్లు తెరవ లేదు. వారు కొల్లకొట్టుకుని పోతున్నారు అని ప్రభుత్వానికి తెలియదా? డిపార్టుమెంటు ద్వారా అనేకమైన బలహీనతలతో కోట్ల రూపాయల అటవీ సంపదను కొల్లకొట్టుకుపోతు న్నారు అని అందరికి తెలుసును. 23 సంవత్సరాలనుంచి పట్టించుకోకుండా ఈ అటవీ సంపదను స్థానికంగా బ్రతుకుతున్న గిరిజనులకు దక్కకుండా చేస్తున్న దళారులను రూపు మాపి జాతీయం చేసి ఏదో రకంగా కొద్దిపాటి లాభాలను స్థానికంగా పొందుతున్నటువంటి అందులో వెనుకబడిన కులాల వారికి ఎక్కువ లాభసాటిగా ఉండే పద్ధతులను కనిపెట్టలేదు. ఈ నాడేనా అట్లాంటి బిల్లును తీసుకొని రావడానికి ప్రయత్నంచేస్తే అది వేరు. కాని చేసి నది కూడా పెద్ద కుంభకోణంగా ఉంది. అధ్యక్షా, ఫారెస్టు డిపార్టుమెంటు వారికి పెట్టారు. ఆ డిపార్టుమెంటు పెట్టిన దగ్గరనుంచి .అడవిలో నివశిస్తున్నటువంటి కోయి ప్రజలు, గిరిజనులు లంబాడీ వగైరా ప్రజానీకానిచేత వెట్టి చేయించుకొవడానికి అలవాటుపడిపోయి కోయి ప్రజలను పీల్చిపిప్పి చేసిన విధానం మూర్తీభవించి ఉంటే అలాంటివారి పరంగా చేయడానికి ఈ బిల్లు ఉద్దేశింపబడుతున్నది. గతంలో ఈ డిపార్టుమెంటువారు ఒక స్టెప్ తీసుకున్నారు. ఫారెస్టు డిపార్టుమెంటువారు టింబరు, వెదురు వ్యాపారం డిపార్టుమెంటు ద్వారా చేయించడానికి కొన్ని కార్యక్రమాలు ఒక ప్రయోగం చేశారు. ఆ ప్రయోగంలో జరిగింది ఏమిటి? అడవులలో చెట్లనుకొట్టి వాటిని మొదళ్ల దగ్గరనుంచి చెట్లను అభివృద్ధి చేసే దగ్గరనుంచి కూలీలను విపరీతంగా అన్యాయం చేసివారు. అటువంటి అన్యాయం చేసిన డిపార్టుమెంటు అధికారులచేతిలో గిరిజనుల భవిష్యత్తు పెట్టడం ఈ బిల్లు ఉద్దేశ్యం. బీడీ ఆకు కోసే కోయలకు ఉపయోగకరంగా లేదు. మధ్యదళారులను తొలగించి డిపార్టు

మెంటు రంగం మీదకు రాబోతుంటే దీనిలో ఒక పెద్ద గందరగోళం ఉంది. ఎందుకంటే పిన్నియర్ ఆఫీసర్ను నియామకం చేయడం ఈ బిల్లు ఉద్దేశ్యం. కాని అటువంటి పిన్నియర్ ఆఫీసర్ను అని వారి నుదుట వ్రాసి ఉండదు. టింబరు వెదురు వ్యాపారంలో కూలీలను కొల్లకొట్టిన విధానం ఈనాడు ఆచరణలో కనిపిస్తున్నది. తిరిగి అదే కనిపిస్తున్నది. ఇది చిన్న విషయంకాదు. వ్యాపారస్తులు కంట్రాక్టర్ను కొల్లగొడుతున్నది డిపార్టుమెంటుకు అప్పచెబుతున్నారు. ములుగులో వరంగల్లు జిల్లాలో ఖమ్మంలో భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ప్రతి సంవత్సరం కంట్రాక్టర్నుకు వ్యతిరేకంగా సమ్మె సాగుతున్నది. జాతీయం చేసిన తరువాత కూడా ప్రభుత్వం యిదే వైఖరి తీసుకుంటే కూలీలను కొల్లకొట్టే విధానమే కొనసాగుతుంది. ఆకులయొక్క ధర, వ్యాపారం క్రొత్తది కాదు. అటవీ సంపద మంచిచెడ్డలు తెలుసును. వంద ఆకులకు 12 పైసలు కార్మికులకు యిస్తామంటే హర్షించ తగినదిగా ఉండేది. అలా డిక్లేరు చేయకుండా నియామకం చేయడంలో కుంభకోణం ఉంది అని డౌటు ఫీలు అవుతున్నారు.

శ్రీ ఎం. అర్. అప్పారావు :— కుంభకోణం అనేది అన్‌పార్లమెంటరీ కదా?

శ్రీ బి. రత్నసభాపతి :— అది అన్ పార్లమెంటరీ కాదని ఈ అసెంబ్లీలోనే డిసైడ్ అయింది.

శ్రీ మహమ్మన్ రజాఖ్ అలి :— జాతీయం చేయడం అనేదానికి కళంకం రాకుండా నిజాయతీపరులు అధికారులు దుర్లభ్యులు కాబట్టి వంద ఆకులకు కోయడానికి 12 పైసలు అని యిక్కడే నిర్ణయించండి. ఆ రేటు కోసం గిరిజనులు పోరాడుతున్నారు. దానిగురించే మెమోరాండములు యిచ్చారు. అది ఈ బిల్లులో లేనందువల్లనే పాజిటివ్‌గా లేనందువల్లనే గందరగోళానికి తావు యిచ్చే విధముగా ఉంది. దీనిని సెలెక్టు కమిటీకి రిఫరుచేసి సూచనలు పొందుపరచడానికి అవకాశం యివ్వాలనికోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి (పిఠాపురం) :— అధ్యక్షా, ఈ బిల్లు న్యాయ సమ్మతం కాదని చెప్పడం ప్రతిపక్షంవారికి పరిపాటి. కాని ఈ బిల్లు చాలా న్యాయం అయినది. ప్రభుత్వంచేసే చిన్నచిన్న లోపాలున్నాయంటే న్యాయంగా మన సంసారాలలోనే చిన్న చిన్న లోపాలు జరుగుతూ ఉంటాయి. ఒక పెద్ద సంస్థలో లోపాలను గోరంతలు కొండంతలుగాచేసి చెబుతున్నారు. ప్రభుత్వం చేసినటువంటి మంచి ఉండేటప్పుడు ఒక మంచి మాట చెప్పడానికి సాహసించాలి. అది ఎంతవరకు న్యాయసమ్మతమో అర్థంకాదు. అటవీ శాఖలో అటవీశాఖోద్యోగులు అటవీ మంత్రివర్యులు చాలా కృషిచేసి ప్రభుత్వానికి ఎన్నోకోట్లరూపాయలు ఆదాయం వచ్చేటటువంటి అనేక కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యంగా రబ్బరు, టేకు. కాఫీ. గుగ్గిలం, నీలగిరి అభివృద్ధిచేసి ఈ ప్రభుత్వానికి ఎన్నో కోట్లు కలిసివచ్చే బ్రహ్మాండమైన కార్యక్రమాలు ప్రారంభించారు. తద్వారా ఎంతో అభివృద్ధి చూస్తున్నాం. ఆ అభివృద్ధికి సంతోషాన్ని తెలియచేస్తున్నాం. అవి గుర్తిస్తూ, యింకా కొన్ని అభివృద్ధికి రావాలని చెప్పడం న్యాయం అవుతుంది. మంచి పనులలోకూడా ఆఫీషియల్సు ద్వారా నాన్ ఆఫీషియల్స్ ద్వారా కొన్ని అవాంతరాలు వస్తున్నాయి. వాటిని సరిదిద్దడానికి కొన్ని విషయాలు మాత్రం మంత్రివర్యులు దృష్టిలో పెట్టుకుంటే చిన్న చిన్న మైనరు పాయింట్సు ఉన్నాయి. వాటిని చెబుతాను. వాటిని మార్పుచేస్తే చాలా సంతో

షంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాను. పశువులు, గొర్రెలు మొదలైనవి ఫారెస్టుకు పోయినపుడు పుల్లరి తీసుకొనే విధానము అక్కడక్కడ వున్నట్లు వుంది. దాన్నిగురించి ఆలోచనచేయాలి. ఒక నెత్తిమోపు వంటచెరుకుకుకూడా అభ్యంతరము చెపుతున్నారు. రైతుకు కావలసిన కాడి, మేడి, చేనుకువేసుకొనే ముళ్ళకంచెమీద నిషేధమును తొలగించడము మంచిది. పచ్చిరొట్ట మెన్యూర్‌గా ఉపయోగపడేదానిపైన కూడా నిషేధము తొలగించడము అవసరము. ఎస్టేట్లను స్వాధీనము చేసుకొన్నతరువాత ఎస్టేటు తాలూకు అటవీ భూములను ఫారెస్టుగా చూపినపుడు గ్రామములోని ఇంటి ప్రక్కవరకు సర్వేచేసి ఫారెస్టుగా చేశారు. ఇండ్లస్థలాలకు సావకాశము కలుగ చేసేదానికి కొంత స్థలాన్ని వదలడము అవసరము అని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా. అటవీ ఉత్పత్తనీ, బీడీఆకు వ్యాపారమును రెగ్యులేట్ చేయడానికి ఈ బిల్లును తీసుకురావడము జరిగింది. హైకోర్టులో కేసు వుండడమువల్ల, దానినుంచి బయటపడడానికి తొందరపడి ఆర్డినెన్సు జారీ చేయవలసి వచ్చినప్పటికి ప్రత్యేకమైన పరిస్థితులలో, అనివార్యముగా బీడీఆకు వ్యాపారమును నేషనలైజు చేయడానికి తీసుకొన్నచర్య ఈ బిల్లు కాబట్టి, ఈ బిల్లులో వున్న బ్రాడ్ ఔట్ లైన్స్ సక్రమముగా, సరియైనవిగాను వున్నవి కాబట్టి దీనిని నేను సమర్థిస్తున్నాను. అయితే ఈ అవకాశమును పురస్కరించుకొని ప్రత్యేకమైన పరిస్థితి వచ్చినపుడు ఉత్పత్తిదారులు ఎవరు, బీడీ ఆకును కోసుకొని వచ్చేవారు ఎవరు? సాంఘిక న్యాయము ఎక్కడ చేయవలసి వుంది. దీనిని పురస్కరించుకొని అందరికి న్యాయము తీసుకువచ్చే విధంగా బిల్లులో ప్రయత్నము చేశారా అని చూస్తే అలాంటిది కన్పించలేదు. యూనిట్స్‌ని ఏర్పాటు చేస్తున్నారు. ఏజంట్సుని అప్పాయింటు చేస్తున్నారు. ఇంతవరకు ఈ బీడీ ఆకును తీసుకువచ్చేటపుడు తెలంగాణాప్రాంతములోని ఆదిలాబాదు, నిజామాబాదు, కరీంనగర్ జిల్లాలలో లక్షల రూపాయలు సంపాదించినవారు వున్నారు. మోనోపలీ వారి చేతులలోనే పెట్టుకొని వారు తప్ప ఇంకొకరు ఆక్షనులో పాడే అవకాశములేకుండా వారే డబ్బు సంపాదించుకొనడము జరుగుతున్నది. దీనివల్ల అలాంటి మోనోపలీ విధానము చేధించడానికి అవకాశము కలుగుతున్నది. యూనిట్స్‌ని ఏర్పాటు చేసేటపుడు తాలూకా అని కాకుండా సాధ్యమైనంతవరకు లక్షల రూపాయలు సంపాదించుకొనే అవకాశములేకుండా సామాన్య వ్యాపారస్థులు, ఉత్పత్తిదారులు, మధ్యతరగతి వారు నిలబడగలిగే విధంగా ఏ 10 గ్రామాలనో యూనిట్‌గాచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

(Mr. Speaker in the Chair)

పెద్ద యూనిట్స్‌గా ఏర్పాటు చేయకూడదు. 2, 3 యూనిట్స్‌కి ఏజంటుగా వుండవచ్చునని చెప్పారు. దానివల్ల ఒకే మనిషి 5, 10 యూనిట్లకు ఏజంటుఅయి వెనుకమాదిరే పెద్ద కంట్రాక్టరుగా తయారయి ఎక్కువ ప్రాంతాలపైన గుత్తాధికారమును చలాయించడానికి అవకాశము కలుగుతుంది. అనేక యూనిట్సుకి ఒకరే మోనోపలీ అధికారమును తీసుకొనడము ఉద్దేశ్యానికి భిన్నముకాబట్టి 1, 2 యూనిట్స్‌కంటె ఎక్కువ ప్రాంతములో ఒకే ఏజంటు వుండడానికి వీలులేదు అనే రకముగా మారిస్తే తప్ప లేకపోతే పాతపద్ధతి ప్రవేశపెట్టడానికి అవకాశము వస్తుందని మనవిచేస్తున్నాను. ఈ బీడీ ఆకును ఏరుకువచ్చే వారు ఎక్కువగా స్త్రీలే వుంటారు. అది సీజనల్ లేబరు, 1, 2 మాసాలలో ఈ పని పూర్తి

కావలసివుంటుంది. వారికి ముఖ్య ఆధారము ఇదే. ఆ ప్రాంతములోవున్న వ్యాపారమును బట్టి, లాభనష్టములనుబట్టి 1000 కట్టల ఆకును యిన్ని పైసలు అనేదికూడా దీనిలో పొందు పరిస్తే బాగుంటుంది. గ్రోయరుకు ధర నిర్ణయించాము అన్నారు. ఆ ప్రాంత పరిస్థితులనుబట్టి అన్‌స్కిల్డ్ లేబరుకుకూడ ఎంతకూలి యివ్వాలి అనేది నిర్ధారణచేసే అవకాశము అడ్వైజరీ కమిటీకి యిచ్చివుంటే బాగుండేది. అందువల్ల ఆ ప్రాంత పరిస్థితులనుబట్టి 1000 కట్టల బీడీ ఆకుకు యింతకూలి అని నిర్ధారణచేసే అవకాశము అడ్వైజరీ కమిటీకి వుండాలని మనవిచేస్తున్నాను. అప్పుడే తప్పక వారికి రక్షణవస్తుంది. ఇటువంటి మార్పు చేయకపోతే బీడీఆకు కోసుకొని వచ్చేవారికి న్యాయము జరుగదు. కనుక ఆ సవరణను అంగీకరిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి :— అధ్యక్షా! దేశములో ప్రతి వ్యాపారాన్ని జాతీయం చేయాలనేది ఒక వెర్రి Sloganలాగా తయారు ఆయిపోయింది. జాతీయం చేసిన ప్రతి విషయం ఏ విధంగా వుందో మనకు అనుభవములో తెలుసు. R.T.C. Busesను జాతీయం చేసిన తరువాత Private Buses కంటే R.T.C. Busesలో Rates ఎక్కువ వుండడమే గాకుండా, చలికాలములో ఆ బస్సులలో ప్రయాణం చేయాలంటే భరించలేనంత కష్టముగా వుంది. వాటికి అద్దాలులేవు, పరదాలులేవు, ప్రయాణికుల అవస్థ పడవలసివస్తుంది. పోతే, High Court decision ననుసరించి, యీ వ్యాపారాన్ని మొత్తము మీ చేతుల్లోకి తీసుకోవాలనే ఉద్దేశముతో యిది చేస్తున్నారు. మీరు ఒక కోటి 33 లక్షల రూపాయలను అదనంగా లాభము చూపెడుతున్నారు. ఈ వ్యాపారములో అనుభవమున్న వారెవరైన యీ చట్టాన్ని తయారు చేశారా అని అడుగుతున్నాను- ఈ వ్యాపారములో, పచ్చి ఆకులను ఖరీదు చేస్తారా? ఎండిన ఆకులను ఖరీదు చేస్తారా, ఎప్పుడు ఆకులను కొమ్మకొట్టాలి? ఎప్పుడు తరాజు చేయాలి? ఎప్పుడు కట్టవలసి వుంటుంది; ఎప్పుడు కొంటారు, ఎక్కడ డిపోలు పెడుతారు, యివన్నీ చూశారా! అసలు Contractors మూడు మాసాల పడే బాధలను చూచినట్లయితే-అసలు Leaseకు తీసుకునే బదులు, పెళ్లాం. పిల్లలను వదిలి ఎక్కడికైనా వెళ్లి తపస్సు చేసుకుంటే బాగుంటుందనిపిస్తుంది యీ వ్యాపారాన్ని చేసే వారిని చూస్తే- దీనిమీద ప్రభుత్వం ఎంతవరకు ఆలోచన చేసింది? ఒకసారి ఆకు కల్లం పైకి వచ్చిన తరువాత గాలి దుమారం వస్తే మొత్తం ఆకు కొట్టుకునిపోయే ప్రమాదం వుంది. కట్టలను కల్లంపైన రెండు మూడు సార్లు మర్ల వేయవలసి వుంటుంది. వారం రోజులు ఎండపెట్టవలసి వుంటుంది. సమయానికి ఎండకపోతే ఆకు చెడిపోయే ప్రమాదం వుంది. లేతఆకు కోస్తారు. దానిమీద వుండ్లు, మరకలు వస్తాయి. ప్రభుత్వములో ఉన్న వారు, యివన్నీ ఆలోచించి, యిది నా సొంత వ్యాపారము అనే దృష్టిలో చేస్తే బాగుండవచ్చు. కాని ఎన్ని వ్యాపారాలైతే ప్రభుత్వపరము అయినాయో, వాటి అన్నిటిలో నష్టము కనబడుతున్నది. కాకపోతే ప్రభుత్వంవారు ఏమంటారంటె, మేము లాభము కొరకు చేయడంలేదు, కేవలం అక్కడవున్న కూలివారికి సౌకర్యం కల్గించడానికి చేస్తున్నామంటారు. ఆకుల కోసేవారు ఉంటారు. కూలిచేసేవారు ఉంటారు. సాయంత్రం ఆకులను తీసుకువచ్చి, అయిదారు పైసలకు కట్టచొప్పున అమ్ముతారు. వీళ్లకు ప్రభుత్వపరంగా Wages ఇస్తారా? ఈ 'grower' అనే పదానికి రెండుమూడు అర్థాలుచెప్తారు. రెండుమూడు ఎకరాలు ఉన్న రైతు, ఆకులను కోసుకువచ్చిఅమ్ముడు. Generalగా జరిగే విషయమేమంటే, Contract కు తీసుకున్నవారు, పట్టేదారులకు ఎకరానికి, రు. 20 -లు, రు. 30/-లు, రు. 100/-లు, రు. 500-/లు

యిస్తూ వుంటారు- ఏదైతే Unit areaగా declare అవుతుందో, ఆ unit లో ఉన్నటు వంటి పట్టేదారులకు డబ్బు యిస్తారు- ఇప్పుడు మీరు ఏమి అంటున్నారు? నాకు రెండు ఎకరాల పొలంవుంది. అక్కడక్కడ తునికి ఆకు వుంటుంది. ఆ ఆకును తీసుకవచ్చి నేను అమ్ముకోడానికి వీలులేదు. ఇంటికి తీసుకవచ్చి బీడీలు చేసుకోడానికి అవకాశం లేకుండా చేస్తున్నది యీ చట్టం. ఇంకొక ముఖ్యమైన విషయమేమంటే, ఆ unit లోనే అమ్మాలట- రైతు తన పొలములోవున్న ఆకును తీసుకవెళ్లి వేరే unit లో అమ్మకపోతే అతనికి రేటు ఎక్కడ గిట్టుతుంది? Consultative Committeeలో మీరు Membersగా వున్నారు అనవచ్చు- Membersను ఎన్నిక చేయడానికికూడా ప్రభుత్వము అధికారం తీసుకున్నది. ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్నవారిని ఏజంట్లుగా నియమించి యీ బీడీ వ్యాపారాన్ని చలాయించాలని ప్రయత్నం చేస్తున్నారు- అసలు యీ బీడి త్రాగేది ఎవరు? మీరు ఆలోచించలేదు- బీడిఆకును nationalise చేస్తున్నారు- ఇక్కడ కూర్చున్న ఆఫీసర్లు ఎం. ఎల్. ఏ.లు బీడీలు త్రాగరు- ప్రొద్దున 5 గంటలకు లేచి సాయంత్రం 9 గంటల వరకు పనిచేసే బీదవాడు బీడి త్రాగుతాడు. ఈ బీడిపైన రేటు పెరిగితే వాడిపైన పడుతుంది. ఏ Industrialist నష్టపడే పద్ధతులో పని చేయడు. మీరు ఏజంట్లను పెట్టి అధికారం చలాయించాలని ప్రయత్నం చేస్తున్నారు ఇందులో రిజిస్ట్రేషన్ కావాలన్నారు- ఎవరు రిజిస్ట్రేషన్ చేయాలి? ఈ బిల్లును—చూడడానికి చిన్నగా ఉన్నప్పటికి— Select Committee కి పంపించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. లక్ష్మారెడ్డి (ఘనపూర్) :— అధ్యక్షా! ఈ బిల్లు, State monopoly create చేస్తుందని చెప్పుకుంటున్నారు. కాని వాస్తవంగా, యీ బిల్లు ఏ పద్ధతిలో ప్రవేశ పెట్టబడిందో ఆ పద్ధతి, యీ ప్రభుత్వముయొక్క Autocratic ధోరణిని వ్యక్త పరుస్తున్నది. ఈ బిల్లు, ఒక ordinance స్వరూపములో తొందరపాటు తనముతో ప్రవేశపెట్టబడింది. ఈ బిల్లు State monopolyని సృష్టించినంత మాత్రాన, యిది Socialistic Pattern of Societyకి సంబంధించినటువంటిదని భావించడానికి వీలులేదు. ఎందుకంటే యీ బిల్లు ద్వారా సమాజములో అట్టడుగున ఉన్నటువంటి వారికి ఆవంతకూడా లాభము చేకూరడంలేదు- ఈ బిల్లు ఉద్దేశం నెరవేరాలనుకున్నప్పుడు, సెక్షన్ '6' ద్వారా Advisory Committeeని సృష్టించాలనుకున్నప్పుడు, కూలిపైన ఆధారపడినటుటంటి కూలి జనానికి యీ Committeeలో స్థానం కల్పించాలనే విషయాన్ని యీ ప్రభుత్వం ఆలోచించలేదు. ప్రభుత్వం Monopoly తీసుకున్నా, కూలిజనానికి లాభము కలిగేందుకుగాను, ఆ యూనిట్‌లో వుండే కూలీలకు, Advisory Committeeలో 50% ప్రాతినిధ్యం కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాము- ఇంతవరకు తీసుకవచ్చినటువంటి Legislations వలెనే, యిందులోకూడా "Prescribed" అనే పదం విరివిగా వాడబడింది. నామమాత్రంగా కొన్ని సెక్షన్స్‌పెట్టి, సెక్షన్ 19ద్వారా విపరీతమైన Rule-making powerను ప్రభుత్వము తీసుకున్నది- ఆచరణలో చూస్తున్నాము, మొన్న Excise Act చేయబడింది. దాని క్రింద యీ రోజు వరకు ముఖ్యమైన రూల్సును చేయలేదు- పనికిరానటువంటి మైనర్ వాటికి రూల్సు చేశారుగాని ప్రధానమైనటువంటి వాటికి చేయలేదు. కంట్రాక్టరు ఏ పొజిషన్‌లో ఉన్నాడు? వాడి రైట్స్ ఏమిటి? obligations ఏమిటి? అనేవి యీ రోజువరకు Excise చట్టము క్రింద చేయలేదు. ఒక కంట్రాక్టరు, వాడి హక్కుల గురించి కోర్టుకు పోదామన్నా, వాడు కంట్రాక్టరు అని వాడి

దగ్గఱ ఏమి గుర్తింపువుండదు. Lease-deed వుండదు. ఇందులో సెక్షన్ 19 ద్వారా Rule-making Power తీసుకుని "Prescribed" అనే పదం విపరీతంగా వాడారు. ఆ రూల్సు ఎన్నడు వస్తాయో, ఏ విధంగా వుంటాయో అర్ధము చేసుకునే పరిస్థితిలేదు. ఇటువంటి Vague చట్టాన్ని తెచ్చి ప్రభుత్వానికి Blank-cheque యిస్తే లాభంలేదు. శ్రీకాకుళంలాంటి ప్రదేశాలలో ఒక Forest-officer ఉన్నాడంటే, తానే గాకుండా తరతరాలుగా తినేదానికి సంపాదించుకుని, వాడి బంధువులకు, మిత్రులకుకూడా కావలసినంత Forest-Produce సప్లయి చేయగలుగుతున్నాడు. ఇలాంటి ఫారెస్టు ఆఫీసర్ల దౌర్జన్యము ఫలితంగానే, జనము తిరుగుబాటుచేసి, ఆయుధాలు తీసుకుని యుద్ధముచేసే పరిస్థితులకు దారితీస్తున్నది. ఈలాంటి పరిస్థితులను గమనించి, కూలి జనం లాభం అయ్యేదానికి, యీ బిల్లును క్షుణ్ణంగా పరిశీలించడానికి, Select Committeeకి పంపించాలనికోరుతున్నాను.

శ్రీ సూర్యనారాయణ :— అధ్యక్షా! పట్టేదారులు, Rule 3 Rule 4 ను హైకోర్టులో Challenge చేయడంవల్ల దీనిని తీసుకవచ్చినట్లు చెప్పుతున్నారు. ప్రత్యేకంగా ప్రజానీకముపైన ప్రభుత్వం ఆధిపత్యం చలాయించాలనే దృష్టితో యిది తీసుకువచ్చినట్లు అగుపడుతున్నది. 22వ Schedule-Section 17 లో Suit ఎవరిమీద ఉండడానికి వీలులేదని చెప్పారు. సెక్షన్ 19 ద్వారా Rule-Making Power తీసుకున్నారు. ప్రభుత్వము ప్రజలపైన తన ఆధిపత్యం చలాయించాలని యిది తెచ్చినట్లు అగుపడుతున్నది. శెక్షన్ '6' లో ప్రభుత్వం Committees వేయవచ్చును అంటున్నారు. అందులో ఎవరు ఉండాలో చెప్పడంలేదు. దీనిద్వారా పట్టేదారులు Produce ను అమ్మకోకుండాచేసి, వారికి ఎలాంటి అధికారంలేకుండాచేశారు. కూలీలకు మంచిరేటు రావాలనుకున్నప్పుడు, వాళ్ళ ప్రాతినిధ్యంకూడా యీ కమిటీలలో పెట్టవలసివుంది, కాని అట్లా చేయలేదు. దీనిద్వారా, Competitive Market లేకుండా, ప్రభుత్వం ఏకచ్ఛత్రాధిపత్యముగా గుత్తాధిపత్యం చలాయించాలని చూస్తున్నట్లు అగుపడుతున్నది. దీనిద్వారా Party Funds వసూలు చేసుకోవడానికి అవకాశంవుంది. దీనిని elections లో వాడుకోడానికి ఆస్కారంవుంది. మిగతా పార్టీలను దెబ్బకొట్టడానికి వీలువుంది. 22వ Schedule లో ఏ భూమిని అయినా మార్చవచ్చునని చూపిస్తున్నారు. దీనిద్వారా పట్టేదారుల హక్కులను దెబ్బతీస్తున్నారు. Section 17 లో, అధికారులు ఏ చర్యతీసుకున్నా, ఎలాంటి Suit వేయడానికి వీలులేదని, చెబుతున్నారు. కోర్టుకు పోవద్దు అంటున్నారు. ఎవరైన ప్రభుత్వ ఉద్యోగి గ్రుడ్డితనంగాచేస్తే, దానిపైన కోర్టులో Challenge చేయడానికి అధికారం వుండవద్దని మీరు నమ్ముతున్నారా అని నేను ప్రభుత్వాన్ని Challenge చేసి అడుగుతున్నాను. Section 19 ద్వారా Rule-Making Power తీసుకుని, ప్రజాస్వామ్యములో యివ్వబడిన Fundamental Rights ను దెబ్బకొడుతున్నారని చెబుతున్నాను. జాతీయం అనే ముసుగుతో ప్రభుత్వం గుత్తాధిపత్యం చేపట్టాలని చూస్తున్నది. దీనిని ఉపసంహరించుకొని కార్మికులకు, కర్షకులకు, పట్టేదారులకు లాభము చేకూరునట్లు చేయాలని, దీనిని Select Committee కి పంపించాలని కోరుతున్నాను.

శ్రీ టి. సి. రాజన్ :— అధ్యక్షా, అసెంబ్లీ సమావేశమునకు 15 రోజులముందుగానే ప్రభుత్వము ఈ ordinance ఎందుకు జారీచేసినదో అర్ధము కావడములేదు. అది ఈ ప్రభుత్వమునకు చాలా పరిపాటి అయిపోయినది. ఈ బిల్లు సామాన్య అవస్థలలో

జీవించే వారికి సంబంధించినది, దీనిని చాలాజాగ్రత్తగా పరిశీలించవలసిన అవసరము ఉంది. అటవీ శాఖాధికారులు ప్రజలను పీల్చి పిప్పిచేస్తున్నారని చెప్పకతప్పదు. మన ఫారెస్టు డిపార్టుమెంటు ఎలా పరిపాలిస్తున్నది మనకు తెలిసిన విషయమే. My opinion is that this Bill also certainly creates another means of corruption. దానికి చాలా అవకాశములు ఉన్నవి. బీడి ఆకులను తీసుకొనిపోయే బండ్లనుగానీ, లేక ఏ సామానుగానీ జప్తు చేసుకొనుటకు క్రొత్తగా దీనివల్ల అధికారము ప్రభుత్వమునకు వచ్చింది. పశువులను జప్తు చేసుకొనే అధికారము వారికి ఇది వరకు లేదు. ఇప్పుడు కొత్తగా ఆ అధికారమును కల్పించారు. ఆకులను కోసుకొనుటకు ఎవరైనా ప్రేరేపిస్తే, ఆ ప్రేరేపించబడిన వాడిని అరస్టు చేయవచ్చును అన్నారు. ఎవడు ప్రేరేపించాడు అనే దానికి definition సరిగ్గా ఇవ్వలేదు. కాబట్టి ఇలాంటి వాటిని మనము చాలా జాగ్రత్తగా చూచి ఈ బిల్లును అంతా సరిచేయవలసి ఉంటుంది. ఈ బీడి ఆకువల్ల ప్రభుత్వమునకు కంట్రాక్టర్ల దగ్గరనుంచి వచ్చే డబ్బు 33 లక్షల రూపాయలు. దీనిని ప్రభుత్వమే చేపడితే, 33 లక్షల రూపాయలుకూడారావు. కేవలము ఇది సిబ్బంది ఖర్చు క్రిందనే సరిపోతుంది. అందువల్ల ప్రభుత్వమునకు అదనముగా లాభము ఏమి ఉండదు. ప్రజలు అనేక ఇబ్బందులకు గురికావలసి ఉంటుంది. ఇందులో శిక్షకూడా చాలా ఎక్కువగా పెట్టారు. దీనిని మనము తగ్గించాలి. రు. 1,000/- జరిమానా అన్నారు. వీటినన్నిటిని తగ్గించుటకు, ఈ బిల్లును కులంకషముగా చర్చించడానికిగాను సెలెక్ట్ కమిటీకి పంపించాలి. లేకపోతే చాలా అవకతవకలు వస్తాయని నేను మవినచేస్తు శెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఈ బిల్లును ordinance ద్వారా ప్రభుత్వము తెచ్చినది. దీనిని మొట్టమొదట హైకోర్టులో కొట్టివేసినప్పుడు దానికి బిల్లు వస్తుందని ఆసించారు. బీడీఆకు మొక్కలు వచ్చినవిగనుక, కొన్ని వ్యక్తుల స్థలములలో, కొన్ని పబ్లిక్ స్థలములలోనూ ఉంటున్నాయి. ప్రభుత్వ స్థలములలోనికి తీసుకొని పోవుటకు వీలువున్నది. అని అభిప్రాయముతో దీనిని ప్రారంభించారు. అది కొంత నిజమే. ప్రభుత్వ భూములలో ఉన్నచెట్లను Forest Officers కొట్టించిన చోట్లు ఉన్నాయి. దీనిని ప్రభుత్వము జాగ్రత్తగా ఆలోచించవలసి ఉంటుంది. మొత్తముమీద ఇది పెద్దఎత్తున జరుగుతున్నదిగానీ, సరిచేయుటకు ఉద్దేశించామన్నారు. దీనికి వివరములు వ్రాయుటకు Act చాలా సమగ్రముగా లేదు.

కమిటీస్ వేస్తున్నామన్నారు. ఆ కమిటీలు ఎట్లా వేస్తున్నారు? ఒకటి, రెండు ఏరియాలకు కలిపి ఒక పంట అప్పులనే కమిటీని వేయాలన్నారు. అంటే ఎన్నిపంటలువుంటే అన్ని కమిటీలు వేసినట్లే అవుతుందా? ఈ Act చేపేటప్పుడు, ఒక్కపంట అనే ఉద్దేశ్యముతో చేయడము సరికాదు. ఆంధ్రప్రదేశ్ మొత్తమునకు అటువంటి పంటలు అనేకము ఉన్నాయి. ఉదాహరణకు అందులో, పిప్పలి, దాల్చిన చెక్క, లవంగాలు, జీలుగు, విప్ప, సీతాఫలము, యూకిలిప్టస్ఆయిల్, గుగ్గిలము, చింతపండు, తేనే, అడ్డాకులు, తంగేడు చెక్క, చీపుర్లు, విషాముష్టి, కాకరకాయ, కరక్కాయ, రేగిపండ్లు, ఉసిరకపండ్లు, తుమ్మజిగురు, వగైరాలు ఇంకాకొన్ని ఉన్నాయి. వీటన్నింటిని list లో ఎందుకు కలపలేదో నాకు బోధ పడడములేదు. ఒక్కదానికే ఇచ్చినందువల్ల ఈ Act దానికి ఉద్దేశించబడిందని చెప్పవచ్చు.

20 వ Section ప్రకారము ఎప్పుడైనా notification ఇవ్వవచ్చును. 22 వ Section ప్రకారము amendment చేయుటకు అవకాశము ఉన్నదన్నారు. కాని 28వ Section ప్రకారముగా అవకాశము ఉన్నదనిచెప్పినప్పుడు 22వ Section ప్రకారముగా Schedule పెంచుతామంటే amendment లో చాలా irregular అవుతుందని చెప్పుతున్నాను. I-Section Extension అని చెప్పిన తర్వాత, Extension ను Schedule లో పెట్టి Schedule ను ఏమన్నా extension లో పెడితే ఒక Section లో అవకాశాన్ని తీసుకొని ఈ గజిబిజితో చేసినటువంటి Regulation ఎప్పటికైనా చిక్కుకుపోతుంది. అది సరియైన పద్ధతికాదు.

ఇప్పుడు కాంట్రాక్టర్లను నియమించు కొంటున్నారు. Nationalisation చేస్తున్నాము అంటున్నారు. ఆఫీసర్లనువేస్తే లంచగొండులు అవుతున్నారు. వాళ్ళతో పోట్లాడుటకైనా అవకాశము ఉన్నదిగాని, మీరు యేజంట్స్‌కు ఇచ్చినట్లయితే వాళ్ళు సంస్థానాధీసులుగా తమారుఅయి ప్రజలను ఇబ్బంది పెడతారు. ఇటువంటి Political atmosphereలో ఏజంట్లను ఏర్పరచే దానికన్నా గవర్నమెంటుద్వారా అయితే, తప్పులు దిద్దుకొనుటకు Executive Engineers కు అధికారము ఇస్తున్నాము. లెజిస్లేచరులో ఏ పార్టీ ఉన్నదో అపార్టీ executive లో ఉంటుందికాబట్టి అది Political గా ఉంటుంది. ఏజంట్లను ఏర్పాటుచేస్తే వాళ్ళను కంట్రోలు చేసేందుకు మనుష్యులులేకుండా పోతున్నారు.

రాష్ట్రము మొత్తములో వేస్తున్న పంటల ప్రయోజనాన్ని ప్రభుత్వము వినియోగించుకోకుండా వ్యక్తులే వినియోగించు కొంటున్నారు. కాబట్టి దానిని రాష్ట్రప్రభుత్వము స్వాధీనము చేసుకోవాలి.

Act ను మేము వ్యతిరేకించాలనే ఉద్దేశ్యము లేదుగాని దానిని సక్రమముగా ఆలోచించి, Select Committee కి పంపించాలి. అయితే ordinance issue చేసిన తరువాత 6 వారములలో అసంబ్లీ లో Pass కాకపోతే lapse ఆయిపోతుందనే Technical point ఉన్నట్లయితే, మనము 15, 16: తేదీలవరకు ఇక్కడ అసంబ్లీ ఉంటుందికాబట్టి ఒకరోజు, 2 రోజులు, అన్ని తేదాలను మనము సమన్వయము వేసుకొని బిల్లును తిరిగి ప్రవేశపెట్టాలని, Chief Minister గార్ని. అడవిశాఖ మంత్రిగార్ని కోరుతున్నాను.

శ్రీ బి. చిట్టినాయుడు (పాడేరు) :— అధ్యక్షా. ఈ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును నేను బలపరుస్తున్నాను. ఏజన్సీగా గుర్తించిన ప్రాంతమునకు పశువులను, గొర్రెలను, మేకలను మేతకు వెళ్ళనివ్వడము, దానికి "గ్రేజింగ్" లేకుండా ఉండడము చాలా మంచివిషయమే. Tribal area కు సంబంధించినంతవరకూ, Tribals కు అవసరమైనవంటచెరకును ఉచితముగాతీసుకొని వెళ్ళుటకు అవకాశము కల్గినది. మా ఏజన్సీ గిరిజన ప్రాంతమునకు Tribals కు సంబంధించినంతవరకు, గృహనిర్మాణమునకు కలప, ఉచితముగా తీసుకొనుటకు ఏ ఆటంకము లేకుండా కలుగచేయాలని మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ కె. మునిస్వామి (సత్యవేడు) :— అధ్యక్షా, యీ బిల్లును బలపరుస్తున్నాను. ఎందువల్ల బలపరుస్తున్నానంటే ముఖ్యంగా బీడీలకు యితరమైనటువంటి ఫారెస్ట్ ప్రొడ్యూసెస్ రైతుల చేతుల్లో ఉంటే చాలా కష్టంగాఉంది. బోర్డర్ ఏరియాస్‌లో మద్రాసు వాళ్లు

అక్కడ ఉన్నటువంటి యీ రైతులు వగైరా లీజ్ తీసుకొని ఫారెస్టులో ఉన్నటువంటి దానిని నాకౌట్ చేసివేసి ప్రభుత్వానికి నష్టం కలిగించేటటువంటి పరిస్థితి ఉంది. ముఖ్యంగా సత్యవేడు, సూళ్లూరుపేట, నెల్లూరుజిల్లా ప్రాంతంలో యీ బీడీ పరిశ్రమ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌లో చాలా వృథా అవుతున్నది. ఈ బీడి పరిశ్రమ చేసేటటువంటి ఆకు తెచ్చుకోవాలంటే మద్రాసువెళ్లి డబుల్ టు ది ప్రైస్‌కు తీసుకొని ఆ టాక్సు యీ టాక్స్‌వల్ల చాలా నష్టపడుతున్నారు. ఇటువంటి పరిస్థితిలో యీ బిల్లును మోపారి దానిని నేషనలైజ్ చేసినందుకు అభినందిస్తూ యిటువంటి బీడీ ఆకును కాకుండా కరక్కాయలు, చికినేని ఆకు, యితర పై ప్రాడక్ట్సు యితర చిన్న చిన్న ప్రొడ్యూసెస్ ఉన్నాయి. వీటన్నింటిని చేర్చి నేషనలైజ్ చేస్తే చాలా అభినందనీయంగా ఉంటుంది.

శ్రీ బి. రత్నసభాపతి :— అధ్యక్షా, యీ బిల్లుపైన చాలా మంది స్నేహితులు మాట్లాడారు. ఈ బిల్లు మనం చూసినంత సింపుల్ కాదని వారికి నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఎందుకంటే ముఖ్యంగా దీనిలో రెండు విషయాలు ఉన్నాయి. ఒకటి నాకు తెలిసినటువంటి విషయాలకు సంబంధించి మొత్తం రాష్ట్రంపైన అయితే నాకు తెలియదు కాని యీ బీడీ ఆకులు కాంట్రాక్ట్ వ్యవహారంపైన చిన్న చిన్న కాంట్రాక్టర్లపై మా ప్రాంతంలో చాలామంది ఆధారపడి ఉన్నారు. మధ్యతరగతికి సంబంధించిన వారు చాలామంది ఆధారపడి ఉన్నారు. అటువంటప్పుడు యీ బీడి ఆకును నేషనలైజేషన్ చేస్తే మరి ఏ విధంగా వారికి జీవనోపాధి జరుగుతు దని నేను ప్రశ్న వేస్తున్నాను, పెద్ద పెద్ద గుత్త వ్యాపారస్థులుకాని, మోనాపలిస్టులుకాని, ఎస్టేట్స్ వాళ్లు కాని అంటే అది వేరే విషయం అనుకోండి. కాని కర్నూలు కడప జిల్లాలకు సంబంధించి అక్కడ ఉన్న నల్లమల ఫారెస్టుకు సంబంధించి యీ ఆకు వ్యాపారం చేసేటటువంటి వాళ్లు మద్రాసు రాష్ట్రానికి ఎగుమతి చేస్తే చాలామంది లార్జ్ స్కేలుపైన చిన్న చిన్న వ్యాపారస్తులు దాన్ని కంట్రాక్ట్ తీసుకొని దానిపైన జీవనోపాధి చేసుకుంటున్నారు. ఈ అక్ట్‌వల్ల వాళ్ళందరు డిస్‌ప్లేస్ అయిపోతారు. కనుక ప్రధమము అయినటువంటి వ్యవహారం మీ ఆశయాలకు అనుసరించి, సోషలిజం సిద్ధాంతాలకు అనుసరించి there seems to be an element of misunderstanding about socialistic objectives and nationalisation. Nationalisation is not socialism, monopoly of trade is not socialism and it is only State Capitalism.ఏవిధంగా చిన్నచిన్న కాంట్రాక్టుదారులు వాటిపైన ఆధారపడి ఉన్న వాళ్లందరినీ యే విధంగా వాళ్లకు ఉపాది కల్పిస్తారో నాకు తెలియదు కాని ఆ ఆశయాలు దానికి విరుద్ధంగా ఉంటాయేమో ఆలోచన చేయిస్తారా. అందువల్ల ముఖ్యమంత్రిగారిని ఆలోచన చేయమని చెబుతున్నాను. మరొక విషయం యిట్లాంటి ప్రొడ్యూసస్ యే ఫారెస్ట్ ప్రొడ్యూస్-it may not be minor—

ఇట్లాంటిదే కడపజిల్లాలో గవర్నమెంటువారు ఒక ప్రాజెక్టుకు సంబంధించి గవర్నమెంటువారే మోనాపలి తీసుకొనివున్నారు. అదే రెడ్ శాండిల్స్. ఈ ఎర్రచందనం అన్నది మన దేశంలో ఇక కడపజిల్లాలో మాత్రమే ఎక్కువవున్నది. కొద్దోగొప్పో చిత్తూర్ జిల్లాలోవుంది. అది యితర రాష్ట్రంలోలేదు. యీ కొయ్యను జపానుకు ఎగుమతి చేస్తున్నారు. ఒక్కొక్క టన్ను మంచి క్వాలిటికనుక అయితే దాదాపు 20 వేల రూపాయిలు టన్ను ఖరీదు అవుతుంది. అది మంత్రిగారికికూడా తెలుసు. ఆ ప్రాంతాలకువచ్చి అన్ని విషయాలు గమనించినారు. అంతా యీ రేటు కేవలం స్టేట్‌వైడ్ కార్పొరేషన్‌ద్వారా వాళ్లు

ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి ప్రయత్నంచేస్తే దాని ఫలితాలుకూడా వారికి తెలుసు. దీనిపైన ఏమో గవర్నమెంటువారు ఎగుమతిచేయాలా? యింకొకరికి కాంట్రాక్ట్ యివ్వ కూడదు. యింకొక జాయింట్ ఉండకూడదు. ప్రైవేటు రంగంలో యిచ్చినట్లు చేయ కూడదన్న అనుమానాలు యీ రోజు బిల్లును చేసినందువల్ల, యెంత స్మగ్లింగ్ జరుగు తోందో, మంత్రిగారికి తెలుసు. డిపార్టుమెంటువారికి తెలుసు. ఇదివరకు యీ కాంట్రా క్టులు చేసి, వ్యాపారంచేసి హానెస్ట్‌గా వ్యాపారంచేస్తున్న వాళ్ళనందరిని దొంగలుగాచేశారు. స్మగ్లర్స్‌గా చేశారు. ఆ స్మగ్లింగ్‌వల్ల మంచో, చెడో, న్యాయమో, ధర్మమో ఈ రోజు కేసులుపెట్టి లేనిపోని ప్రాసిక్యూషన్స్‌కూడా జరుగుతున్నాయి. నానా డిప్రేవ్డ్ యాక్టివి టీస్‌కు బిహేవియర్‌కు కొంతమంది దాంట్లో డిమాన్‌స్ట్రేషన్స్‌కు వాళ్ళు అవకాశంయిస్తున్న పద్ధతి మనకు తెలుసు. అవి చాలా ఘోరమైనటువంటి వ్యవహారాలని నేను చెప్ప దలచుకోలేదు, మంత్రిగారికి, ఆఫీసర్లకు తెలుసు. కనుక యిటువంటి ట్రేడ్‌లను చేయ మని వాళ్ళు ఉపాదికి ఆధారపడినటువంటి ట్రేడ్‌ను నేషనలైజ్ చేయడంవల్ల ఏ ఆశయాలు నెరవేరకపోకుండా ఉండడమేకాకుండా వానివల్ల జరిగేటటువంటి అత్యాచారాలు ఎఫెక్ట్స్ యిటువంటి వాటిపైన చాలా ప్రభావంఉంటుంది. అదికూడా ఆలోచించమని చెబుతున్నాను. ఈ రోజు దానిపైన ఆధారపడి ఉన్నటువంటి కాంట్రాక్టరులందరినికూడామీరు స్మగ్లర్స్‌గా చేయబోతున్నారు, దొంగలను చేయబోతున్నారు. మరి వచ్చే ఆదాయం రాకపోవడంవల్ల అది స్మగ్లింగ్‌కు అవకాశం యిస్తుంది. మరి వచ్చినటువంటి ఆదాయంలో రెండింతలు కోర్టుల కోసం, కేసులకోసం ఖర్చుపెట్టి అది అంతా కలుషితం చేసేటటువంటి ప్రభావం భయం ఒకటి కలుగుతోంది కనుక మరల పునరాలోచన చేయవలసిందని అడుగుచున్నాను. మేము ఒక అమెండ్‌మెంట్ యిచ్చాము. పబ్లిక్ ఒపీనియన్‌లో యీ చిన్న చిన్న కాంట్రాక్టర్లు, దానిమీద ఆధారపడి ఉన్నటువంటివారిని తెలుసుకోవలసిన అభిప్రాయం ఉందని నేను మనవిచేస్తున్నాను. సాధ్యం కాకపోతే సెలెక్ట్ కమిటీకి అయినా పంపించి సభ్యులయొక్క అభిప్రాయాలు దీర్ఘంగా ఆలోచించవలసిన అవసరంవుందని మనవి చేస్తున్నాను.

Sri A. Madanmohan (Siddipet) :— Mr. Speaker, Sir, at the very outset I oppose this Bill. Though it looks progressive, in the guise of nationalisation my fears are that the Government or the party in power is trying to take full political advantage out of this bill as it has been doing for the past quite sometime. Now, however, since the party in power has the crude majority to rush through the bills in this House and get them passed, I also make it conventional and wish to point some legal inconsistencies in the bill.

Clause 17 of the Bill says —

"No court shall take congnisance of any offence punishable under this Act except on a report in writing of the facts constituting such offence made by any forest officer, not below the rank of a Divisional Forest Officer, or such other officer as may be authorised by the Government in this behalf."

Here, in Clause 17 you empower the Divisional Forest Officer to place the report before the Court while in clause 14 (3) you empower the Forest Ranger. Even here it is full of inconsistencies in as much as sub-clause (3) of Clause 14 says :—

"Any Forest Officer not bellow the rank of a Ranger who, or whose subordinate, has seized any property, other than the minor forest produce..."

May I point out to this House that once you confine the powers to be exercised under this Clause to an Officer not below the rank of a Forest Ranger, mentioning some other officer for the same purpose defeats the purpose of delegation. If you mention the words "or whose subordinate" any subordinate officer may act and this will result in misuse or abuse of power creating hardship to the people.

Clause 14 says —

"Any forest officer or police officer not below the rank of a Sub-Inspector, or any other person authorisied by the Government in this behalf may, with a view to securing compliance with the provisions of this Act or the rules made thereunder or to satisfying himself that the said provisions have been complied with—

(i) stop and search any person, boat, vehicle or receptable used or intended to be used for the transport of a minor forest produce ;

(ii) enter and search any place; and

(iii) where there is reason to believe that an offence punishable under this Act, or any rule made thereunder has been committed in respect of any minor forest produce, seize such minor forest produce together with the receptables, if any, in which it is contained and all tools..."

On the one hand through this Bill the Government intends to give powers to a police officer not below the rank of a Sub-Inspector and again under sub-clause (3) it gives power to seize to a Forest Ranger and again to a subordinate officer. The person authorised to investigate and the person authorised to actually make the report are different categories of persons. If we analyse the practical aspects, any forest officer or police officer not below the rank of a Sub-Inspector, if he really wants to give trouble to the people, with the powers vested in him, he can do so. There are three Officers concerned, the Police Officer not below the Rank of Sub-Inspector, the Forest Ranger and again the Divisional Forest Officer.

So one has to process through all these stages and you can understand the complications that would be created. Actually it would be more misused or abused than it is used.

When we go through the other provisions of the Bill we see that enormous complicated procedure is there and also delegation of powers to so many officers. It is more abuse and misuse than proper use. That is one more defect in this. The word: 'Magistrate' has been said here. But of what rank is not mentioned. Is it First Class Magistrate or Second Class Magistrate or District Magistrate-nothing has been mentioned. Unless it is clarified it will be very difficult to say when it becomes an Act. The procedure that is actually completed under this Bill will not be there. It has to be defined.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— అధ్యక్షా, ఈ బిల్లుమీద 18 మంది గౌ॥ సభ్యులు పాల్గొని కొందరు సలహాలిచ్చారు? కొందరు వ్యతిరేకించారు? మొట్టమొదట అపోజిషన్ లీడర్ కొన్ని విషయాలు సెలవిచ్చారు. అయితే యీ మైనర్ ప్రాడక్ట్సు గురించి సరిగాలేదని సెలవిచ్చారు? కలప, బొగ్గు, చెట్టుకాక అని మేము మెన్షన్ చేయడం జరిగింది; అయితేవారు సెలవిచ్చింది- హైకోర్టు స్టే వల్ల యీ బిల్లువచ్చిందన్నారు. నిజమే ప్రధానంగా మనకు వచ్చేరాబడి తగ్గుంతోదనీ యివి పెట్టారని వారు చెప్పారు. మరి రాబడి రప్పించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదనే విషయంవారికి తెలియజాలని మనవి చేస్తున్నాను. Advocate Gereral సలహా అడిగారా అన్నారు. వారి సలహామీదనే యీ బిల్లు అర్జెంటుగాచేసి ఆర్డినెన్సుగా తెచ్చాము. కంటెస్టుచేస్తున్నాం. వదుల కొన్నారు అన్నారు, వీక్‌గా ఉండబట్టే యీ ఆర్డినెన్సు?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ;— ఫైనల్ డెసిషన్‌కు వచ్చాక కాస్త బాగుంటుంది.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— సీజన్ దగ్గరకు వచ్చింది. సీజన్ అయిన తరువాత తెస్తే టైముదాటి పోతుంది; నష్టంవస్తుంది. అందువల్ల వెంటనే ఆర్డినెన్సు తెచ్చారు. తరువాత 6 వారాలలో బిల్లు పెట్టవలసిన అవసరం ఉందికాబట్టి యీ బిల్లు తెచ్చాము. ఇది ప్రజాభిప్రాయానికిగాని సెలెక్టు కమిటీకిగాని పంపవలసిన అవసరంలేదు. బీడీఆకు ఒక్క దానికేనా యిదిఅన్నారు. కడకు ఎక్కడ అవసరం వచ్చినప్పుడు యిందులో అమెండ్ మెంట్‌ద్వారా చేర్చడానికి పెట్టారు. ఇది వెంటనే అమలులోకి తేకపోతే, కోటి రూపాయల నష్టం సంభవిస్తుందట. ఇది అమలుజరిపి రాబడి రాబట్టుకోవలసిన అవసరం ఉన్నది. ఏజంట్సును గురించి చెప్పారు, ఏజంట్సు అవసరం ఉన్నది. ప్రత్యేకముగా ఉద్యోగస్థులే అయితే ప్రభుత్వానికే చాలాఖర్చు. కావలసినప్పుడు ఉద్యోగస్థులను వేయవచ్చు. ఇందులో అనుభవం వచ్చేవరకు ఏజంట్సుద్వారా చేయాలి.

శ్రీ సి. జంగారెడ్డి :— ఏజంట్సు డ్యూటీ ఏమిటి?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:— యూనిట్సులో ఉంటారు. మనం నిర్ణయించిన ధర ప్రకారం డబ్బు యిచ్చి సరుకు పుచ్చుకొంటారు. రామనాథంగారు పట్టేదార్ల సంగతి చెప్పారు. ఇందులో పట్టేదార్లకు నష్టంలేదు. కమిటీలో 4గురు పట్టేదార్లు మెంబర్లు ఇద్దరు ఏజంట్సు, ఉద్యోగస్థులు ముగ్గురికి ఎక్కువ కాకుండా—మొత్తం తొమ్మిదిమంది సభ్యులకు ఎక్కువ కాకుండ కమిటీ ఉంటుంది. వారి నిర్ణయం ప్రకారం పట్టేదార్లకు ఎవరికీ నష్టం రాకుండ ఉండేట్లు ప్రభుత్వం చేస్తుంది తప్ప పట్టేదార్లకు అన్యాయం చేయడం పద్ధతికాదు.

శ్రీ కె. రామనాథం:— కమిటీలో పట్టేదార్లకు రిప్రెజెంటేషన్ లేదనికాదు. పట్టేదార్ల హక్కు యీ రూపేణ లాక్కొంటున్నారు. అతని ఆకు నామినల్ రేటుకు అమ్మాలి.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— ఉన్నధరకన్నా వారికి ధరకూడ హెచ్చు యివ్వడానికి నిర్ణయించారు.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :— ఏజంట్సును ఏ బేసిస్‌మీద ఏర్పాటు చేస్తున్నారు?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— ఏజంట్సుకు కమిషన్ యిస్తాము. కమిటీ వారు నిర్ణయం చేసిన ప్రకారం చేస్తారు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఏజంట్లు నియామకం అన్న దానిలో prescribed rules క్రింద అన్నారు.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— రూల్సు తయారయినవి. రెండు మూడు రోజులలో వస్తాయి.

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :— ఏజంట్సును ఏ బేసిస్‌మీద అప్పాయింట్ చేస్తారు? Ad-hoc or what is the basis?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— కమిటీవారు నిర్ణయించిన ప్రకారం గవర్నమెంటువారు ఆ నిర్ణయం సబబా, అసబబా ఆలోచించి చేస్తారు.

శ్రీ జి. శివయ్య :— ఇదేవిధంగా మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ఒరిస్సాలలో చట్టం తెచ్చారు. అక్కడ పరిస్థితులు తెలుసుకొన్నారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— ఆ పరిస్థితులు ఆలోచించి యివి చేస్తున్నాము.

శ్రీ జి. శివయ్య :— ఈ రోజు ధరకన్న ఎక్కువ వస్తుందా, ఆకు ధర తగ్గుతుందా? తగ్గకుండ గ్యారంటీ యిస్తారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— తక్కువ ఉండదు. యూనిట్సు గురించి సెలవిచ్చారు. 400 చిల్లర ఏర్పాటు చేశారు.

Sri A. Madan Mohan .— I am offering a constructive suggestion, Sir. I want the hon. Chief Minister to come to the aid and assistance of this hon. Minister as he has done in the case of hon. Sri Sanjeeva Reddy because he is not in a position to understand the various queries of the hon. members of the House. It is better, Sir.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— అధ్యక్షా, వారు కొత్తగా యం. ఎల్. ఏ. అయ్యారు వారికి తెలియదు. 1952 నుంచి నేను యం. ఎల్. ఏ.గా ఉన్నాను. వారేమి భయపడనక్కరలేదు. దీనిలో లోపాలేమీలేవు. పట్టేదార్లకు రైతులు కూలీలకు గవర్నమెంటుకు నష్టం లేకుండచేయడంకోసము యీ బిల్లు తెచ్చాము యిది వరకు రాబడి తగ్గింది గనుక యీ పద్ధతి అవలంబిస్తేగాని గవర్నమెంటుకు నష్టం, పట్టేదార్లకు నష్టం కోర్టుకు వెళ్ళడం తొలగదు. అందువల్ల యీ బిల్లు తెచ్చాము. దీనిని యునానిమస్‌గా పాస్ చేస్తే చాలా సంతోషమని మనవి చేస్తున్నాను.

డా॥ టి. వి. ఎస్. చలపతిరావు :— మళ్ళీ ఇది కోర్టుకు పోయేదే; తప్పదు-అనేది దాని ముఖాన కనుపిస్తున్నది.

డా॥ టి. ఎస్. మూర్తి :— ఇపుడు కోర్టుకు వెళ్ళే అధికారం పూర్తిగా తీసివేశారు. డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ దాకానే అపీల్‌కు పెట్టారు. దీనివల్ల చాలా అన్యాయాలు జరగవచ్చును కనుక దీనిని మీరు ఎందుకు తీసుకువచ్చారని అడిగితే దానికి మంత్రిగారు జవాబు చెప్పలేదు. అక్కడ ఉన్నటువంటి కూలీలకు ప్రస్తుతం 8 పై. 4 పై. ఇస్తున్నారు. దానికి మినిమమ్ వేజెస్ పెట్టాలని నేను చెప్పాను. దానిని గురించి కూడ వారు చెప్పలేదు.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— మినిమమ్ వేజెస్ విషయం వేరు. 8 గంటలు పనిచేస్తే ఒకరు మూడు కట్టలు కోయవచ్చును. ఒకరు 20 కట్టలు కోయవచ్చును.

డా॥ టి. ఎస్. మూర్తి :— దానికే ఒక రేటు ఏర్పాటు చేయండి.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— ఆ రేట్లు వేయడానికే ఒక కమిటీ వేశారు.

డా॥ టి. ఎస్. మూర్తి :— కమిటీ పరిధిలో అది వస్తుందా? ఆ కమిటీ ఆకు ధర నిర్ణయించటం తప్ప— కూలి ధర నిర్ణయించేది అందులో లేదు.

శ్రీ రజబలి:— 100 ఆకులు కలిగినటువంటిదానికి కట్ట- 12 పైసలు. దానికోసము పోరాటము జరుగుతున్నది. కనీసం దీంట్లో అది లేకపోతే చాలా ఇబ్బందితో కూడుకొన్న సమస్య అవుతుంది. ఆ విషయం గురించి మంత్రిగారు చెప్పాలి.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— అది రూల్సులో వస్తుంది.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— ఇండిస్ట్రియల్ ప్రిమెసిస్ యాక్టు ఏదైతే మద్రాసులో ఉన్నదో, దానిని ఇక్కడ ఎక్స్టెండ్ చేస్తారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— తర్వాత ఆలోచించి మనకు అవసరం వచ్చినపుడు చేసుకొందాము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— సెక్షన్ 7-డి లో కార్మికులకు కూలీలకు ఇవ్వవలసిన ధర దృష్టిలో పెట్టుకొని గ్రోయర్స్‌కు యీ ఆకు కట్ట ధర నిర్ణయించాలని ఉంది. అంతేకాని యీ ఆకును పెంపుకొనివచ్చే, ఏరుకొనివచ్చే కార్మికులకు 100 ఆకుల కట్టకు- 1000 ఆకుల కట్టకు ఇన్ని పైసలు అని- ఆ సంవత్సరంలో, ఆ ప్రాంతంలోఅయినా నిర్ణయించేసే అధికారం ఆ కమిటీకి ఇస్తారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— ఆ కమిటీ అన్ని విషయాలు ఆలోచించి చేయటానికి ఉంది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— అది యీ బిల్లులో లేదు.

Sri K. Brahmananda Reddy :—Under clause 6 (2) "it shall be the duty of the Committee to advise the Government of such other means as maybe referred to it by the Government for carrying out the charges."

Dr. T. V. S. Chalapathi Rao :— It is very vague, Sir.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— ఇంత అమ్బిగ్యుస్‌గా పెట్టుకొంటే ఎట్లా? ఇది చాలా అన్యాయంగా ఉంది.

Mr. Speaker:— I am asking the Government to make it clear. దానినిగురించి క్లియర్‌గా, స్పెసిఫైచేస్తే పోతుందికదా అని అంటున్నారు.

Sri Ch. Rajeswara Rao:— Let the Committee be authorised to discuss and recommend about wages.

Mr. Speaker :— When that clause is taken up we will remind them.

Sri K. Brahmananda Reddy :— Instead of asking for any amendment, now, on the Floor of the House we are saying in Clause 6 (2) the Government will refer this matter to the Committee. We are making an assurance here. On behalf of the Government this matter will be specifically referred to the Committee for their advice and recommendation.

Dr. T. V. S. Chalapathi Rao :— There are many issues like this. Why you are rushing it through?

Mr. Speaker :— They want representation on behalf of the coolies also.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— అందులో ప్రత్యేకించి — ఏ క్లాజులో పెడతారో వారు చెప్పాలి.

Sri K. Brahmananda Reddy :— The assurance is that this matter relating to the wages to be paid to the coolies who pick up leaves will be referred to that Committee for their recommendation, and the Government will take a very legitimate and symathetic view. Secondly, Sir, under the Minimum Wages Act itself, if we want we can exclude this item there. That is a different matter altogether.

Sri Ch. Rajeswara Rao :— Again he is trying to evade.

Sri K. Brahmananda Reddy :— The recommendation about the minimum wages of the actual workers who pick up these leaves will be published and implemented. The recommendation will come to the Government, the Government will examine it and then fix, as is being done in the case of other Minimum wages. In one stroke they say this is the Committee going to be appointed consisting of so and so. They do not agree for the labour. At the same time you want that this Committee's recommendations should be final. The point is that this matter will be referred to the Committee for their recommendation. On receipt of their recommendation, legitimate action will be taken by the Government.

డా. టి. వి. ఎస్. చలపతిరావు :— అధ్యక్షా, దీనిని సెలక్టుకమిటీకి వేసి - షార్టు పీరియడ్‌లో ఒక వారంలో రిపోర్టు ఇవ్వమనండి.

Mr. Speaker :— That may be considered by the Government.

శ్రీ జి. శివయ్య :— ముఖ్యమంత్రిగారు "ఆ కమిటీకి అధికారం ఇస్తారు" అంటున్నారు. కాని ఆ కమిటీలో గవర్నమెంట్ ఆఫీసర్స్, పట్టేదార్లు ఉన్నారుగాని, కూలీలకు సంబంధించినవారు అందులో లేరు. No justic will be done to the working class who are actually suffering in the forests.

Sri K. Brahmananda Reddy :— The Government is there to protect the legitimate interests of the working classes in a much better fashion than some other hon. Members.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీనిబట్టి ఆ ఆకును తెంపుకొనివచ్చే కార్మికులకు కట్టకు ఇన్ని పైసలు ఇవ్వాలని నిర్దుష్టంగా ఆ కమిటీ నిర్ణయించేసే అధికారం ఉండేటట్లుగా ప్రభుత్వం ఆదేశిస్తుందని అనుకోవచ్చునా?

Mr. Speaker :— What the Chief Minister is now saying is that the Government itself represent the workers.

శ్రీ పి. సుబ్బయ్య :— ఇందులో వర్కర్స్ రిప్రజెంటిటివ్స్‌ను ఎందుకు పెట్టటం లేదు? ఇందులో మేనిఫాక్చరర్స్ రిప్రజెంటిటివ్స్ ఉన్నారు. గ్రోయర్స్ రిప్రజెంటిటివ్స్ ఉన్నారు. ఇందులో వర్కర్స్ రిప్రజెంటిటివ్స్ లేరుకదా?

Mr. Speaker :— What the Chief Minister is now saying is that the Government itself represents the workers.

Sri K. Brahmananda Reddy :— May I also add Sir, The Government alone represents.

Sri Poola Subbaiah :— The Government means omnibus.

శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు :— గవర్నమెంట్ ప్రొటెక్ట్ చేస్తుందన్నారు. ఏ పద్ధతిలో?

శ్రీ పి. సుబ్బయ్య :— ఇందులో మేనిఫాక్చరర్స్ తరఫున ఉన్నారు; గ్రోయర్స్ తరఫున ఉన్నారు. కాని వర్కర్స్ తరఫున ఏరి? వారు ఉంటే వారి విషయాలు చెప్పు కొంటారు కదా. బీడి వర్కర్స్‌కు ఇంతవరకు మినిమమ్ వేజెస్ నోటిపై కాలేదు. వారి రిప్రజెంటిటివ్స్ ఒకరు కూడ లేకుండా ఉంటే ఎట్లా ప్రాపర్‌గా ఉంటుంది,

Sri K. Brahmananda Reddy :— In that Committee, I am told, there are two official members and then presided over by a Joint Secretary or Board Member—what ever it be–a senior officer.

శ్రీ రజబలి :— ఇంత విశాల భావంతో ఉన్నటువంటి యీ చట్టంలో యీ చిన్న రేటు ఫిక్సేషన్ విషయంలో ప్రభుత్వం ఇంత గట్టిగా ఉండవలసిన పనిలేదు, ఇది మంచి ప్రోగ్రెసివ్‌గా ఉన్నది, ఆ గిరిజన ప్రాంతంలోని గిరిజన ప్రజలు అహర్నిశం దీని కొరకు పోట్లాడుతున్నారు. 100 ఆకులు 12 పైసలు అని పెట్టటానికి మీకు అభ్యంతరం ఏమిటి? మీకు లాభం గడించాలనే ఉద్దేశ్యం లేదని చెప్పారు. ఉత్తరోత్తరా చాలా తగ్గింపు రేట్స్‌కు ఇస్తామని చెప్పారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— 12 పైసలు అని ఎక్కడ ఉన్నది?

శ్రీ రజబలి :— ఆకుల లెక్కలబట్టి ఇస్తున్నారు. ఇపుడు 9 పైసలు సాధించు కొంటున్నారు. 10 పైసలు సాధించుకొంటున్నారు.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— ఒక్కొక్క ప్రదేశంలో ఒక్కొక్క ధర ఇవ్వవలసి వస్తుంది. అన్నిచోట్ల ఒకటే రకంగా నిర్ణయించటానికి వీలులేదు. అన్ని యూనిట్స్ ఒకే మోస్తరుగా పనిచేయవు.

Mr. Speaker :—

The question is : "That the Andhra Pradesh Minor Forestg Froduce (Regulation of Trade) Bill, 1970 be read a first time".

(Pause)

The motion was adopted.

Sri Sagi Suryanarayana Raju :— Sir, I beg to move.

"That the Andhra Pradesh Minor-Forests Produce (Regulation of Trade) Bill, 1970 be read a second time."

Mr. Speaker :— Motion moved.

Sri Vavilala Gopalakrishnayya :— Sir, I beg to move "That the Bill be referred to a Select Committee".

Mr. Speaker :— Amendment moved.

The question is; "That the Bill be referred to a Select Committee."

The amendment was nagatived.

Sri B.Ratnasabhapathi pressed for a division and the House then divided

Ayes : 28, Noes-90, Neutrals-Nil.

The amendment was negatived.

Sri B. Ratnasabhapathi :— Sir, I beg to move: "That the Bill be circulated for eliciting public opinion."

Mr. Speaker :— Amendment moved.

The question is : "That the Bill be circulated for eliciting public opinion."

The amendment was negatived.

Mr. Speaker :—

The question is : "That the Andhra Pradesh Minor Forests Produce Regulation of Trade) Bill, 1970 be read a second time "

(Pause)

The motion was adopted.

Clauses 2 to 18

Mr. Speaker :—

The question is : "That clauses 2 to 18 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 2 to 18 were added to the Bill.

Clause 19.

Sri Sagi Suryanarayana Raju :— Sir, I beg to move : Add the following words at the end of item (c) of sub-clause (2) of clause 19.

"or, the transport within the State of the minor forest produce to be brought from outside the State may be regulated."

Mr. Speaker :— Amendment moved.

The question is: "Add the following words at the end of item (c) of sub-clause (2) of clause 19——"or, the transport within the State of the minor forest produce to be brought from outside the State may be regulated."

(Pause)

The amendment was adopted.

Mr. Speaker :— The question is: "That clause 19, as amended, do stand part of the Bill".

The motion was adopted and clause 19, as amended, was added to the Bill.

Clauses 20 to 24.

Mr. Speaker :— The question is : "That clauses 20 to 24 do stand part of the Bill"

The motion was adopted and clauses 20 to 24 were added to the Bill.

SCHEDULE.

Sri Vavilala Gopalakrishnayya : Sir, I beg to move :" Add the following o the Schedule:-

"2. Honey, 3. Tangedu Chekka, 4. Peppali, 5. Dachem, 6. Cloves, 7. Tamarind, 8. Jeelugu, 9. Ippa flower, 10. Seetaphal. 11. Addaku, 12. Broom stick, 13. Noxvomica, 14. Myroblagy, 15. Regulu, 16. Usirika(Nalli), 17. Jiguru gummu, 18. Guggilam, 19. Seethaphalam, 20. Yukripitan etc., 21. Red Sandal, 22. Sandal.

Provided that the hill tribes inherent rights of picking, caryying and selling, as head loads come under this Act.'

Mr. Speaker :— Amendment moved.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— మొట్టమొదట ప్రశ్న ఎప్పుడు ప్రారంభించినామని కూడ బిల్లులో ఉన్నాయి. ఏవి అవసరం వస్తే అవి ఆలోచిస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— లెజిస్లేషన్‌లో పొరపాటు యున్నది. 20 వ సెక్షన్‌లో షెడ్యూల్‌ను ఎక్స్టెండ్ చేయడానికి గాని అమెండ్ చేయడానికి గాని అధికారం పెట్టుకొన్నారు. షెడ్యూల్ అనేది ఫస్ట్‌క్లాజ్‌లోనే పెట్టారు. ఇదివరకు ఎప్పుడూ లెజిస్లేషన్‌లో జరగలేదు. ఈ లెజిస్లేషన్ పద్ధతే తప్పు. ఫస్ట్‌క్లాజ్ ఎక్స్టెన్షన్ చెపుతారుగాని ఎక్స్టెన్షన్‌లో అయిటమ్స్ కూడ చెపుతారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— దానివల్ల నష్టం ఏమిలేదు. ఫలానా ఫలానా వస్తువులు లేవు అని ఉన్నదికాని, ఫలానా ఫలానా వస్తువులు తప్పు అని లేదు.

Sri Vavilala Gopalakrishnayya :— How it is a valid and regular Bill, I do not know.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— బిల్లు వ్రాసేటప్పుడు తమకు తెలుసు. ఫస్ట్ ప్రియాంబుల్, టైటిల్, ఎక్స్టెన్షన్ ఉంటుంది. వచ్చేటటువంటివాటికి అప్లయి చేస్తారు. షెడ్యూల్‌లో ఎప్పుడు పెడతారు ?

Sri Vavilala Gopalakrishnayya :— No, Sir.

Sri K. Brahmananda Reddy :— What is wrong, Sir?

Sri Vavilala Gopalakrishnayya :— It is absolutely wrong Sir.

Sri K. Brahmananda Reddy :— No, no. It extends to the whole of the State of Andhra Pradesh. It shall come into force in such area and on such date as the Government may, by notification specify etc. It shall apply to every minor forest produce specified in the Schedule. What is the harm?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— యాక్ట్ ఎందుకు అయితే ఉద్దేశించారో అవి ఫస్ట్ సెక్షన్‌లో వచ్చేటట్లయితే మిగతా సెక్షన్స్ అన్నీ అనవసరం గదా?

Mr. Speaker :— Anyway, they do not seem to accept your view. I am putting the amendment to vote.

The question is : Add the following to the Schedule :—

"2. Honey, 3. Tangedu Chekka, 4. Peppali, 5. Dachem- 6. Cloves, 7. Tamarind, 8. Jeelugu, 9. Ippa flower, 10. Seetaphal. 11. Addeku, 12. Broom stick, 13. Nox vomica, 14. My, roblamy, 15. Regulu, 16. Usirika (Nelli), 17. Jiguru gummu, 18. Guggilam, 19. Seethaphalam, 20. Yukripitan, etc. 21. Red Sandal, 22. Sandal.

Provided that the hill tribes inherent right of picking, carrying and selling, as head loads come under this Act."

The amendment was negatived.

Mr. Speaker :—The question is : "That the Schedule do stand part of the Bill".

The motion was adopted and the Schedule was added to the Bill.

Clausel, Enacting formula and long title :

Mr. Speaker: The question is :

"That clause 1, enacting formula and long title do stand part of the Bill."

The motion was adopted and Clause 1, enacting formula and long title Bill were added to the Bill.

Sri Sagi Suryanarayana Raju : Sir, I beg to move : "That the Andhra Pradesh Minor Forests Prcduce (Regulation of Trade) Bill, 1970 be read a third time."

Mr. Speaker :— Motion moved.

(Pause)

The question is :

"That the Andhra Pradesh Minor Forests Produce (Regulation of Trade) Bill, 1970 be read a third time."

The Motion was adopted.

## THE ANDHRA PRADESH (ANDHRA AREA) ESTATES (ABOLITION AND CONVERSION INTO RYOTWARI) AMENDMENT BILL, 1970.

Sri P. Thimma Reddy :— Sir, I beg to move.

"That the Andhra Predesh (Andhra Area) Estates (Abolition and Conversion into Ryotwari) Amendment Bill, 1970 be read a first time".

Mr. Speaker :— Motion moved.

Sri T. V. S. Chalapathi Rao :— It is 1-40 p.m. Sir. Let us take it up tomorrow, Sir.

Mr. Speaker:— When you are not here, the House has agreed to sit upto 2-00 and finish the Bill.

Sri P. Thimma Reddy :— It is a small Bill and this can be finished within 20 minutes, Sir. I may be permitted to read a statement. This Bill seeks to amend certain provisions of Andhra Pradesh (Andhra Area) Estates (Abolition and Conversion into Ryotwari) Act, 1947.—

Mr. Speaker :— You can read the statement later. Now, Sri R. Mahananda to speak.

శ్రీ ఆర్. మహానంద :— అధ్యక్షా, ఇది రైతులకు సంబంధించి తీసుకువస్తున్న దేమీకాదు : ప్రభుత్వానికీ, జమీందారులకు, యీనాందారులకు వచ్చిన తగాదాను సర్దుబాటు చేసుకోవడానికి తీసుకువస్తున్నటువంటిది. దీనివలన రైతులకేమీ లాభంలేదు. దీనివలన రైతులకు ఒరిగేదేమీలేదు, ఈ ఎస్టేట్స్ ఎబాలిషన్ అక్టు 1948 లో తీసుకురావడం జరిగింది? అప్పటినుండి చాలాసార్లు—అప్పుడప్పుడు కొన్ని పెక్షన్సుకు మార్పులు తీసుకువస్తూ వచ్చారు. రైతులకు సంబంధించి, యీ చట్టంలో యింకా ఎన్నో మార్పులు తీసుకు రావలసివున్నది. ప్రస్తుతం రైతులు పడుతున్న కష్టాలు చాలా వున్నాయి. ఇది ఒక రావణా సురుని కాష్టంలాగా వున్నదితప్ప. దీనికొక తుదిరూపం అంటూ యివ్వలేదు. ప్రతిసారి అమెండుమెంట్సు తీసుకురావడం, వారిలోవారు, సర్దుబాట్లుచేసుకోవడం మాత్రమే జరుగు చున్నదితప్ప ప్రభుత్వం రైతుల సమస్యలనుమాత్రం పట్టించుకోవడంలేదు. వేలకొలది, లక్షలకొలది జమీందారీ, యినాందారీ భూములలోవున్న రైతాంగం పడుతున్న కష్టాలను, యిబ్బందులను పోగొట్టడానికి సమగ్రమైన బిల్లు తీసుకువస్తామని ఎంతమంది రెవిన్యూ శాఖామంత్రులు వచ్చినప్పటికి, ప్రతివారూ అదేమాట చెప్పడంతప్ప, వారి సమస్యలు

మాత్రం అపరిష్కృతంగానే వుండిపోతున్నాయి, తమకు కూడా తెలుసు. సెక్షన్ 11 (ఎ) ప్రకారంగా సెటిల్మెంటులో జరిగే యిబ్బందులు ఎన్నో వున్నాయి. ఎన్నోసార్లు తమద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. అదేవిధంగా సెక్షన్ 15లో టైమ్ లిమిట్, ఎంక్వయిర్డ్ బై ది సెటిల్మెంట్ ఆఫీసర్స్ అనివున్నదానినిగూర్చి కూడా ప్రభుత్వ దృష్టికి పెక్కు పర్యాయాలు తీసుకురావడం జరిగింది. రెవిన్యూ మంత్రిగారు ఏడెనిమిది మాసాలక్రిందట యీ విషయాలనుగూర్చి ఆలోచించడానికి ఒక సభను పిలిచారు, ఉద్యోగులను పిలిచారు. మమ్ములను పిలిచారు; రైతాంగం తమ సమస్యలను చెప్పుకోవడం జరిగింది. ఎన్నో విన్నపాలు చేయడం జరిగింది. ఇప్పటికి ఏడెనిమిది మాసాలైనప్పటికి, దానిపై ఒక పద్ధతికి రాలేదు. ఇంక, యీనాములకు సంబంధించి యింకా అనేకమైన బాధలువున్నాయి. అలాగే, సెక్షన్ 3-2 (డి) క్రింద ఎన్నిబాధలున్నాయో చెప్పడానికి వీల్లేదు. ఇది ఎట్లావున్నదంటే —కంబళిలో అన్నంతింటూ కుంబడంతా బొచ్చు—అన్నట్లుగా వుంది. హైకోర్టులో కొట్టేస్తే, సుప్రీంకోర్టుకువెడితే, వారు రైతులకు అనుకూలంగా తీర్పుయిస్తే, కోర్టులు చెప్పిన విషయాలను అమలుజరపడానికి, యింకొక రూపేణా వానిని తీసుకువస్తున్నారు. తమకు తెలుసు—నెల్లూరు దగ్గరవున్న చల్లాయిపాలెం యీనాం గ్రామానికి సంబంధించి, హైకోర్టులో వ్యతిరేకంగా తీర్పువస్తే, సుప్రీంకోర్టుకు వెడితే, వారు అనుకూలంగా తీర్పుయిస్తే, కోర్టు అబ్జర్వేషన్స్‌ను అమలు జరుపడానికి ఇంకొక రూపేణా వస్తున్నారు. ఒకసారి నోట్‌పై చేసినతరువాత, దరిమిలా మరల మరొకసారి నోటిపై చేయడంవలన, రెండుసార్లు నోటిఫికేషన్ జరిగిందికాబట్టి, రెండుసార్లు కాంపెన్‌జేషన్ కావాలని జమిందార్లు హైకోర్టుకు పోయినప్పుడు, వారు స్ట్రైక్‌డౌన్ చేశారు. రైతులు తమకువున్న బాధలను ప్రభుత్వానికి ఎన్నోసార్లు విన్నవించుకోవడం జరిగింది. మేము మీద్వారా ప్రభుత్వదృష్టికి యీ విషయాలను తీసుకురావడం జరిగింది. సెటిల్మెంటుకు సంబంధించివున్న యిబ్బందులను తీర్చడానికిగాను ఒక చిన్న సభ ఏర్పాటుచేస్తే, నాలుగు వందల ఇరవై అర్జీలు వచ్చాయి రైతులనుండి. వీరంతా చిన్న చిన్న రైతులు. ప్రభుత్వం పెద్దవారికి మద్దతు యివ్వడానికి ప్రయత్నం చేస్తుందితప్ప, యీ వేలకొలది, లక్షలకొలది వున్న చిన్న రైతాంగంగూర్చి మాత్రం పట్టించుకోరు. ఈ చట్టంలోని సెక్షన్-11 (ఎ), 3-2 (డి), సెక్షన్-15, 63 లకు సంబంధించి మార్పులు తీసుకువస్తే, మేము చాలా సంతోషపడేవారము. మేము ఓపెన్‌గా దీనిని బలపరచి వుండేవారము. ఇప్పుడు, దీనికి మా మద్దతు కావాలని కోరుచున్నారు; సరే, యిస్తాము. అసలు యీ జమీందారులకు నష్ట పరిహారం డబ్బురూపంలో ఎందుకు యివ్వాలి; ఇంత ఎందుకు యివ్వాలి? వారికి వందల కొలది, వేలకొలది ఎకరాలు స్వంత కమతంవుంది. వారికి బాండ్స్ రూపంలో ఎందుకు యివ్వకూడదు? వారికి డబ్బురూపంలో యివ్వవలసిన అవసరంలేదని మనవి చేస్తున్నాము. అందువలన, యీ రైతుల సమస్యల నన్నింటినీ దృష్టిలోకి తీసుకుని, యీ చట్టంలోని యీ సెక్షన్సుకు మార్పులు తీసుకువచ్చివుంటే మేము చాలా సంతోషించేవారమని తమ ద్వారా మనవిజేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :— అధ్యక్షా, గవర్నమెంటుకు, యీ యింటర్ మీడియరీస్‌కు సంబంధించి, యీ యింటర్‌మీడియరీస్‌కు యిచ్చే నష్టపరిహారం గురించి ప్రభుత్వం అతి శ్రద్ధగా ఆలోచించి ఒక లెజిస్లేషన్ తీసుకువచ్చింది. ఇదే సందర్భంలో యీనాం రైతులకు వున్న యిబ్బందులను తీర్చే క్లాజులతో దీనిని తీసుకువచ్చివుంటే మేము చాలా సంతోషంగా

దీనిని బలపరచేవారము. ఇప్పుడు సెక్షన్ 3-2 (డి) చూడండి, ఇప్పుడు నేను డిటెయిల్స్ లోకి వెళ్లడం లేదు. బ్రాడ్‌గా చెబుతాను. మనం అనేక యీనాములను తీసుకోవడం జరిగింది. హిస్సా శ్రోత్రియం- కొన్నివందలు వున్నాయి; వాటిని తీసుకున్నాం. ఈ హిస్సా శ్రోత్రియం భూములలో వుండే రైతాంగం యిబ్బందులు ప్రభుత్వం దృష్టికి వచ్చినప్పటికీ కూడా వారు తీసుకోవడంలేదు. హిస్సా శ్రోత్రియం అంటే క్విట్ రెంట్ వసూలు చేసినందుకు ఆ భూకామందుకు క్విట్ రెంటులో ఒక పర్సంటు యివ్వాలని ఉన్నది. ఈ బిల్లు ఆ రైతాంగానికి సంబంధించిన యిబ్బందులను తీర్చదని నా ఉద్దేశం. 1915 లో మదరాసు హైకోర్టు యిచ్చిన జడ్జిమెంటు ప్రకారం— It is for the Government. It is very intricate.

Sri K. Brahmananda Reddy :— This has no relevancy. If he wants a certain amendment to clause 3 (2) (d) that is a different issue altogether.

Sri P. Subbaiah:— The Government should have done in some other way.

Mr. Speaker :— Have you given any as an alternative?

Sri P. Subbaiah :— No.

Mr. Speaker :— Because the Government failed you comforwar dwith some amendment. Unless the Government agrees for the amendment...

Sri P. Subbaiah :— If that is the case I am very happy.

Mr. Speaker :— You have not given any amendments to relevant sections.

Sri P. Subbaiah:—How can I give amendment? It is irrelevant

శ్రీ పి. సుబ్బయ్య :— రెండవది, యినాం ఎబాలిషన్ యాక్టు 1956 ప్రకారం వున్న రైతుకు 2/3, యినాందారుకు 1/3 అన్నారు. ఆ రైతులు కొంతమందికి అమ్ముకున్నారు. ఒక ఎకరం వుంటే అందులో 1/3 ఏ భాగమనే చిక్కులు కూడా వున్నాయి. ఈ రైతులకు వుండే యిబ్బందులు ప్రభుత్వ దృష్టికి రావడంలేదు. నష్టపరిహారం యివ్వాలని వచ్చింది— రైతుల యిబ్బందులు కూడా తీర్చితేగాని యీ బిల్లు ఉద్దేశం నెరవేరదు.

శ్రీ కె. రామనాధం :— అధ్యక్షా, ఈ బిల్లుకు ప్రధానంగా ఏవిధమైన అభ్యంతరమూ వుండవలసిన అవసరంలేదు కానీ ప్రత్యేకించి హైకోర్టు డెసిషను దృష్టిలో పెట్టుకొని ఒక బిల్లు తేవడం కంటే రైతులకు సంబంధించి, ఎస్టేట్సు, యీనామ్‌కు సంబంధించి వున్న సమస్యలన్నిటికీ కలిపి ఒక సమగ్రమైన బిల్లు తెచ్చినట్లయితే బాగుండేది. పూర్వం వున్న యాక్టు ప్రకారం ఫైనలు డెసిషను అయ్యేవరకూ యింటెరింపేమెంటు చేయాలనే క్లాజు హైకోర్టు యింటర్‌ప్రెట్ చేసి, రెవిన్యూబోర్డుదే ఫైనలు డెసిషనుగా తీసుకొని అప్పటి వరకూ యింటెరింపేమెంటు యివ్వవలసివుంటుందనే నిర్ణయం చేసినందువల్ల, ఇంటెరింపేమెంటు అప్పటి లెజిస్లేషను ఉద్దేశం కాదనే ధోరణిలో యీనాడు మార్పు చేద్దామని ప్రయత్నం చేసినప్పటికీ కూడా అది ఒక డిక్రీగా వచ్చిన తరువాత యీవిధంగా రద్దుచేసే అవకాశం వుంటుందా అన్న అనుమానం కూడా నాకు వున్నది. ఈనాములను, ఎస్టేటు ఎలా

లిషను క్రింద జరిగిన రెవిన్యూ సెటిల్మెంటులో — సర్వే అండ్ సెటిల్మెంట్సులో చాలా లోపాలు జరిగాయి. ఎక్స్పీరియన్సు లేనివారిని సెటిల్మెంటు స్టాపుగా ఎన్నుకోవడంవల్ల గ్రామాలలో రైత్వారీ బాకీ పట్టీలు లేనందువల్ల, ఎవరి పొసెషనులో ఏ భూమివున్నదో తెలియనందువల్ల, రైతుల దగ్గర పాస్ బుక్స్ లేనందువల్ల అనేక తప్పులు యిందులో దూరాయి. వాటిని సవరించడానికి యీ యాక్టు ప్రకారం అవకాశంలేదు. గ్రామాలలో రైతులు వారి భూములు వారికే తెలియని పరిస్థితులలోవున్నారు. ఆ విషయం పదేపదే రెవిన్యూమంత్రిగారి దృష్టికీ, ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చాము. ఇప్పుడు నేను వారిద్దరినీ కోరేదేమంటే — ఒక సమగ్రమైన బిల్లు తీసుకువచ్చి, యీ లోపాలన్నిటిని సవరించి, మొత్తం సర్వే సెటిల్మెంటు సక్రమమైన పద్ధతిలో పెట్టి, రైతులకు నష్టం కలుగకుండా చేయాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఎస్టేట్సు ఎబాలిష్ అయినప్పుడు కాంపెన్సేషను ఎట్లా యివ్వాలనేది గవర్నమెంటు ఆలోచించింది. ఏయే గ్రామాలను తీసుకున్నారో ఆయా గ్రామాలకు యిచ్చారు. రోజూ మార్పులు వచ్చి అనుమానాలు రావడంవల్ల కాంపెన్సేషను పే చేయడంలో చిక్కులువచ్చాయి. ఒక జమీందారు వుంటే ఆయన హిస్సాలో తగాదావస్తే 10 - 20 - 30 గ్రామాలున్నవాటిని విడివిడిగా తీయడంవల్ల ఆయన మళ్ళా కాంపెన్సేషను అడగడం జరిగింది. 20 గ్రామాలకూ కలిపి ఒక జమీందారీగా ఎస్టేటు ప్రకారం నిర్ణయించారు ఒకసారి. ఎస్టేటు అన్నప్పుడు 3-2 (డి) క్రింద యిచ్చేటప్పటికి మొత్తం డబ్బు యిచ్చినా, మళ్ళా అడిగే అవకాశం —డబుల్ పేమెంటుకు అవకాశం వచ్చింది. గవర్నమెంటు నోటిఫికేషన్సు రెండుగా పెట్టింది. హైకోర్టు యీ రెండింటికి కూడా—ఒక గ్రామానికి ఒకసారివ్వడమే కానీ, రెండు మూడు నోటిఫికేషన్సు వచ్చినంతమాత్రాన రెండు మూడుసార్లు యివ్వడానికి వీలులేదన్నది. మంత్రిగారు యీ బిల్లు తెచ్చినందుకు బాధలేదు. ఒప్పుకుంటాము కానీ తక్కినవికూడా త్వరగా తేవలసిన అవసరమున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— అధ్యక్షా, ఈ ఎస్టేటు యీ నాం ఏబాలిషను యాక్టు ఎంత కాంప్లికేటెడ్ యిష్యూస్‌కు సంబంధించిందో తమకు తెలుసు. వారు కోర్టులకు వెళ్ళడం జరుగుతున్నది. కోర్టువారిచ్చిన సలహాలు, నిర్ణయాలు ప్రభుత్వం పరిశీలనచేసి తీసుకోవలసి వస్తున్నది. మిత్రులు చెప్పిన సలహాలు కొన్నివున్నాయి. సర్వే సెటిల్మెంట్సులో జరిగిన పొరపాట్లు — అవన్నీకూడా మళ్ళా రెవిన్యూ కన్సల్టేటివు కౌన్సిలులో పెట్టి రైతులకు ఎట్లా సహాయపడాలి, ఎట్లా రక్షణ కలుగజేయాలనేది చూసామని మనవి చేస్తున్నాము.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :— రైతాంగం సమస్యలు దాదాపు 20 సంవత్సరాలనుంచీ పెండింగుగా వున్నాయి. సెటిల్మెంటు స్టాపును పెంచి వారు జిల్లాలకువెళ్ళి వెంటనే పరిష్కారంచేస్తే సాల్వు కావడానికి అవకాశముంటుంది.

Mr. Speaker :— The question is : "That the Andhra Pradesh (Andhra Area) Estates (Abolition and Conversion into Ryotwari) Amendment Bill, 1970 be read a first time.

The motion was adopted.

Shri P. Thimma Reddy :— I beg to move : That the Andhra Pradesh (Andhra Area) (Estates Abolition and Conversion into Ryotwari) Amendment Bill, 1970 be read a second time.

Mr. Speaker :— Motion moved.

The question is :

"That the Andhra Pradesh (Andhra Area) Estates (Abolition and Conversion into Ryotwari) Amendment Bill, 1970 be read a second time".

The motion was adopted.

Clauses 1 to 10, Preamble and Long Title.

Mr. Speaker :— The question is : That Clauses 2 to 10, Preamble, Clause 1, Long Title do stand part of the Bill.

The motion was adopted.

Shri P. Thimma Reddy :— I beg to move: "That the Andhra Pradesh (Andhra Area) Estates (Abolition and Conversion into Ryotwari) Amendment Bill, 1970, be read a third time".

Mr. Speaker : Motion Moved.

The question is : That the Andhra Pradesh (Andhra Area) Estates (Abolition and Conversion in to Ryotwari) Amendment Bill, 1970 be read a third time.

The Motion was adopted.

---

Mr. Speaker :— I am to announce to the House that the latest hour for the receipt of amendments to the following four Bills is 11 A.M. to-morrow (10-12-70).

1) The Andhra Pradesh (Agricultural Produce and Live-stock) Markets (Amendment and Validation) Bill, 1970 as reported by the Regional Committee.

2) The Andhra Pradesh Chit Fund Bill, 1970.

3) The Andhra Pradesh Intermediate Education Bill, 1970, as reported by the Regional Committee.

4) The Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 1970 as reported by the Regional Committee.

The House now stands adjourned till 8-30 A. M. on 10-12-1970.